


THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Saturday, the 29th September 1956.

The House met in the Assembly Hall, Kurnool, at Nine of the Clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

Salaries of the Aided Elementary School teachers of Markapuram taluk

338.
* 107 Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware of the fact that the Aided Elementary School teachers of Markapuram taluk of Kurnool district were not paid their salaries in time for the months January to April; and

(b) if so, the reasons for the delay in payment?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) No information ia available. A report is called for from the Director of Public Instruction.

(b) Does not arise.

SRI S. VEMAYYA :—ఈ ప్రశ్న వచ్చిన తర్వాతనైనా దీనిని గురించి దర్యాప్తుచేసి ఆ ఆలస్యానికి కారణాలేవో తెలుసుకోవడానికి ఇంత దీర్ఘకాలం ప్రభుత్వానికి ఎందుకు పట్టింది ?

THE HON. Dr. B. GOPALA REDDI :—నేను ఇంతకుముందు ఒక సారికూడా సమాధానం చెప్పినాను. January నుంచి మార్చి ఆఖరుదాకా కొంత ఆలస్యం అవుతుంది. తర్వాత March ఆఖరు అయిపోగానే అవన్నీకూడా విడుదల అయిపోతవి. April లో మేము grants ను చెల్లించుటకుగాను Director గారికి Telegraphic orders పంపినాము. అందువల్ల ఇప్పటికి pay చేసి ఉంటారు.

SRI Y. YELLAMANDA REDDI :—అధ్యక్షా! ఇప్పుడు ప్రభుత్వం వశపరచుకున్నటువంటి Schools లో ఉపాధ్యాయులకు salaries అందటం లేదు. దానికేమైనా ఏర్పాటు చేశారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—Salaries అందటంలేదా? నాకు మొదటి complaint ఇదే వస్తున్నది. ఇంతవరకూ నాకు salaries రాలేదని ఎవరూ చెప్పలేదు. అయినప్పటికీ దర్యాప్తు చేస్తాం.

SRI V. VISWESWARA RAO :— అధ్యక్షా ! ఈ Aided Schools Teachers విషయంలో ఇది ఒకే పర్యాయంకాదు. చాలా పర్యాయములు ఇటువంటి ప్రశ్నలు రావటం జరుగుతోంది. ఇప్పుడుకూడా వారికి సకాలంలో జీతాలు అందటంలేదని complaints వస్తున్నాయి. కృష్ణా జిల్లాలోను, మార్కాపురంలోను complaints వస్తున్నాయి కాబట్టి, వీటిమీద ప్రత్యేకించి ప్రభుత్వంవారు చర్యతీసుకొని వెంటనే అందేటట్లు చూస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈ difficulties అన్నీ కొంతవరకు January నుంచి April వరకు ఉంటాయి. January to April సంగతి తర్వాత ఆలోచిస్తాం.

SRI S. VEMAYYA :—ఇప్పుడు కొన్ని financial లెక్కలు అవి చూచుకొనేదానికి గాను ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తున్నది. కాని పూర్తి జీతాలంతా ఆపివేయడానికంటే కొంత interim payment అయినా, final గా చూచుకొనే లోపల, కొంత ½, లేక అర్ధమో జీతం ఇచ్చేదానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—పాతిక ఒకసారి ఇవ్వటానికి, మళ్లీ ఇంకోసారి ఇవ్వటానికి ఎంత clerical staff కావాలెనో మీరు ఆలోచించండి. ప్రతి నెలా ఈ Aided School Teachers కు ఇవ్వడానికి Composite Madras లో staff కు 3 లక్షలు అయింది. అందువల్ల interim payment, final payment అంటే మళ్లీ చాలా clerical business అవుతుంది. ఇవన్నీకూడా expedite చేయడానికి ప్రయత్నం చేస్తాం.

Compensation to ryots of Keelapoodi, Kavanoor, etc.

339.

*687 Q: SRI P. GOPALA REDDI—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether Government are in receipt of confirmation of the nature and rates of compensation to ryots of Keelapoodi, Kavanoor, etc., villages under pichatoor scheme from Madras Government; and

(b) if so, what action the Government propose to take to pay compensation to the ryots?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) & (b) Proposals have been sent to the Government of Madras in regard to the land acquisition and Rehabilitation measures and their reply is awaited.

SRI P. GOPALU REDDI :—రైతులు చాలా ఆందోళన పడుతున్నారండీ చెఱువు చాలా శీఘ్రంగా పూర్తి అయిపోతుందని. కాబట్టి వారు వేరేచోటు చూచుకోవడం కోసరం కొంచెం శీఘ్రంగా ఈ కార్యాన్ని మన ప్రభుత్వంవారు తలపెడుతారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—మన ప్రొపోజల్సు మద్రాసు ప్రభుత్వం ఒప్పుకొంటేతప్ప ఆ చెఱువును పూర్తి చేయడానికి వీల్లేదు. ఆ భూములను ముంచడానికి వీల్లేదు. మన proposals పంపించాము. అది కొంచెం హెచ్చుగా అనుగుచున్నట్లు వారి అభిప్రాయమైనట్లున్నది. ఏమైనా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. మనం కోరింది న్యాయంగానే ఉన్నదని మనం చెప్పుతున్నాం. ఎక్కువగా అడిగినారు అని వారు అంటున్నారు. ఈ పరిస్థితిలో ఉంది. Official Conference జరుగబోతున్నది.

SRI S. VEMAYYA :—ఈ విషయంలో మద్రాసు రాష్ట్రానికి మన ప్రభుత్వం ఎప్పుడు ఉత్తరం వ్రాసింది? ఎంతకాలంగా ఇది pending లో ఉంది?

THE HON. SRI. N. SANJEEVA REDDI :—వ్రాసిన ఉత్తరాల తేదీ అన్నిటిని మాత్రం నేను చెప్పలేనుగానీ కడపటి ఉత్తరంమాత్రం 16-8-56 వ్రాసినాము అంటే ఒక నెల దాదాపు అయింది, Official level ల్లో జరపండి. ministerial level ల్లో లాభంలేదు. Official level ల్లో ఏదైనా doubts వస్తే తరువాత ministers meet కావచ్చునని వ్రాశాం.

THE SPEAKER :—Questions 340 and 341 may be put together.

[29th September 1956

Memorandum of the Andhra State Village Officers' Association

340.

* 578 Q: SRI M. NAGI REDDI:
SRI A. VENKATARAMA RAJU:
SRI S. NARAYANAPPA:
SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether the Andhra State Village Officers' Association has submitted a memorandum in July last to the Government;

(b) if so, what are the representattons made in that Memorandum; and

(c) the action taken by the Government thereon?

THE HON. SRI K. CHANDRAMOULI:—Printed answer* is placed on the table of the House.

Resignation of the Village Officers in Nagayalanka Firka

341.

* 162 Q: SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the village officers in Nagayalanka firka of Divi taluk, Krishna district have resigned their posts;

(b) if so, the reasons for their resignation;

(c) whether the village officers repesented to the Hon. Minister for grant of remuneration to prepare accounts of Land Revenue Surcharge; and

(d) if so, the action taken by the Government to meet their demands?

THE HON. SRI K. CHANDRA MOULI:—Printed answer* is placed on the table of the House.

SRI M. NAGI REDDI:—ఈ మునసబు కరణాలకి, వెట్టిమోతాదులకు T. A. లిస్తాం ప్రభుత్వం పనిమీద అని అంగీకరించినట్లు ప్రభుత్వంవారు ఇందులో చెప్పారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంపనిమీద అనేదానిలో వారానికి రెండుసారులు ఈ వెట్టిమోతాదులు centre కు కాగితాలు తీసుకొని వెళ్లుతుంటారు. అదే విధంగా ఏమన్నా కేసులూ అవీ జరిగితే report లు Magistrate Court కు

* Vide appendix I at page 491 infra.

† Vide appendix II at page 494 infra.

Police Station కు చేయటం వెట్టిమోతాదులు వెళ్ళటం జరుగుతుంది అవికూడా ప్రభుత్వపనిగా పరిగణించి T. A. లిస్తారా లేదా అనేదే ప్రశ్న :

THE HON. SRI K. CHANDRAMOULI :— ఏదైనా ప్రభుత్వం ఇప్పుడు తాలూకా office కు తాసీల్దారులుగానీ ఇంకా ఇతర officers ఎవరైనా ఏ పనిమీద అయినా పిలుస్తే ఆ పనిమీద వెళ్ళినప్పుడు వాళ్ళకు T. A. లు ఇస్తారు.

SRI P. VENKATASUBBAYYA :— భూమిశిస్తు ఋణాలు demand పెరిగినట్లుగా సిబ్బంది పెరుగలేదనే విషయం వారు demand చేసినట్లున్నది. Minister జవాబులో అది లేదు. సిబ్బందినికూడా పెంచుతారా ?

THE HON SRI K. CHANDRAMOULI :— దానికి పని ఎక్కువ ఉన్నప్పుడు, ఏదైనా ప్రత్యేకమైన తాత్కాలిక పనులు ఇస్తున్నప్పుడు వారికి ప్రత్యేకంగా కొంత allowance అదీ ఇస్తున్నామండీ. ఎప్పుడైనా పని ఎక్కువగా పెరుగుతూ ఉంది. పని పెరుగుదల permanent గా ఉంటే దానిని గురించి ఆలోచించటానికి అభ్యంతరం లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇప్పుడు తాత్కాలికంగా పని ఎక్కువగా పెరిగిందిగనుక మనం తాత్కాలికంగా staff ను వేసుకునేందుకు అవుసరమైనప్పుడు, అదేవిధంగా మరి ఎక్కువ work చెయ్యాలని ప్రభుత్వం అనుకొంటే వారికి additional గా కొంచెం help ఇవ్వటానికిగానీ, ఇంకొకళ్లను ఎవరినైనా appoint చేయటానికి గానీ, తాత్కాలికంగానే, ఏమైనా ఆలోచిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— తాత్కాలికంగా ఎక్కువ పని ఉన్నప్పుడు వాళ్ళకు కొంచెం ఎక్కువడబ్బు ఇచ్చి పని చేయిస్తున్నామండీ.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా ? ఎక్కువ డబ్బు ఇస్తున్నారా అనిగాదు. Staff ఇస్తే ఇంకా తొందరగా ఎక్కువ efficient గా అవుతుందని.

THE HON. SRI K. CHANDRAMOULI :—Staff అవసరం ఉన్నప్పుడు ఇస్తాం. అంతేగానీ ప్రతిదఫా ఇవ్వటానికి వీల్లేదు.

SRI D. KONDAIAH CHOWDARY:—రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం వారు "వాళ్ళ జీతాలకు బదులు ఎక్కడైనా అనాధీన భూములు గనుక ఉంటే అవి ఇస్తే మేము తృప్తి పడుతాం. మాకు జీతాలు అవసరం లేదు. దీనివల్ల ప్రభుత్వానికి ఖర్చులు కూడ తక్కువ అవుతాయి. అనాధీన భూములు బాగు పడతవి" అని Demand చేసింది తమకు తెలుసునా. తెలిస్తే దానిమీద ఏమైన చర్య తీసుకొంటారా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—వారు భూములను ఇచ్చే విషయం కూడా ఆలోచించ వలసిందని చెప్పారు. వారిలో Landless poor గనుక ఉన్నట్లయితే తప్పకుండా ఇస్తాం అని చెప్పాం.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా ? ఈ వేళ ఈ ప్రశ్నలకు తెలుగులో జవాబులు పెట్టినందులకు ముందు మన ప్రభుత్వాన్ని అభినిందించాల్సి ఉంది. రెండవది ఏమిటంటే తమకు అదనపు పనులను అప్పగించినప్పుడెల్లా అందుకు తగిన ప్రతిఫలాన్ని అందజేయాలని వారి memorandum లో ఉంది. ఆ సందర్భంలో తమరు ఏమి order ఇచ్చారో చెపుతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—అదనపు పనిని గురించి నే నిదివరకే answer చేశాను ఈ Assembly లోనే. ఇప్పుడు surcharge ఉన్నదనుకోండి. అది అదనపుపని అని అనుకొన్నాం. 3 రూపాయలు ఎక్కువ కరణాలకు ఇస్తామనుకొన్నాం. అట్లా అదనపు పని వచ్చినప్పుడు ఇస్తున్నాం.

SRI N. NAGI REDDI:— అధ్యక్షా, నేను అడిగినటువంటి ఉపప్రశ్నకు మంత్రిగారు direct సమాధానం ఇవ్వలేదు. త్రిప్పి చెప్పారు. ఏమిటంటే T. A. ల విషయంలో 'ప్రభుత్వపు పనులమీద తాసీల్దారుగారు పిలిస్తే వెళ్లితే' అంటున్నారు. పిలువకుండా routine గా ఒక administration లో జరిగేటటువంటిది వారానికి రెండుసారులు వెళ్లాలి అని చెప్పేసి, రిపోర్టులు జరిగితే రిపోర్టులు తీసుకెళ్లాలని, epidemics వస్తే daily reports పోవాలని, ఇవన్నీ routine గా ఉన్నవి administration లో. అందువల్ల అట్లా వెళ్లినప్పుడు ఇస్తారా ? అట్లా ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించని పక్షంలో కనీసం వాళ్ళకు Service Stamps ను అయినా ఇచ్చి Post లో పంపడానికి అవకాశం కలుగచేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—ఇదివరకూ ఏ రూల్సు ఉండినవో ఆ రూల్సే అన్వయిస్తాయండీ. ఇప్పుడు కొత్తగా యిచ్చినటువంటి facilities లేవు. మెమొరాండంమీద అడిగిన విషయాల మీదనే ఈ సమస్య

వచ్చింది. వారికి ఇది చెప్పాము. తర్వాత వారు అవసరంలేకుండా post లో వేసే వ్యవహారం గనుక ఉంటే అటువంటి పని చేయటానికి ఏమీ అభ్యంతరం లేదు.

SRI B. SANKARAIAH :— అధ్యక్షా, ప్రభుత్వంవారు ఇచ్చిన జవాబులో తమ గ్రామానికి 5 మైళ్ళు మించిన ప్రదేశానికి ప్రభుత్వపనుల మీద పిలువబడి నప్పుడు కరణం మునసబులకు ఒక రూపాయ చొప్పున గ్రామ నౌకరులకు ముప్పావలా చెప్పున అని వ్రాశారు. ఒకరోజుకు రూపాయి సరిపోతుందనా? అదికూడా ఎక్కువ అని చెప్పి మళ్లీ నౌకరులు వచ్చేటప్పటికి ముప్పావలా చేశారు. ఈ భత్యం చాలదని ప్రభుత్వానికి తెలుసు గదా? ఇది పెంచేదానికి ఆలోచిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :— సరిపోవటానికి మితం అనేది ఉండడం చాలా కష్టమనుకోండి. ఇప్పుడు వారి కోర్కెలన్నీ తీర్చారా? వారికి కావాల్సిందంతా చేశారా అంటే అది వేరేప్రశ్న. కొంతవరకు ఉదారంగా చూశాం అని చెప్పుతున్నాను.

SRI A. KALESWARA RAO:— కరణాలకూ, మునసబులకు భూముల నిచ్చే విషయంలో వారిని landless poor గా treat చేస్తామన్నారు. Landless poor అంటే 2½ ఎకరముల పల్లము, 5 ఎకరాల మెట్టభూమి అనేకదా! అది uneconomic holding అందువల్ల ఎద్దులను, వాటిని అమ్ముకోనేస్థితి వస్తున్నది. కాబట్టి economic holding గా 5 ఎకరాల పల్లము, 10 ఎకరాల మెట్టయిస్తే బాగుంటుందేమో; ఇది general policy గా ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

THE HON. SRI K. GHANDRA MOULI:— General policy గా ఆలోచించరు. ఇప్పటికే applicants చాలమంది వున్నారు. భూమి తక్కువగా వుంది. ఇదివరకు ఈసౌకర్యం లేదుకాబట్టి వారు గౌరవోద్యోగస్థులుగా వున్నారనే భావంతోటి వారికి special గా యిస్తామన్నారు. అంతేకాని G. O మాత్రం వారికి apply అవదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— గ్రామ కరణాలకు stamps యిడ్వడానికి ఆలోచిస్తామని మంత్రిగారన్నారు. ఇదివరకు ఈ facility లేదు. ఇప్పుడు పోస్టుద్వారా పంపినట్లయితే Head Quartersకు ఎక్కువ తడవలు వెళ్ళనక్కరలేదు. అందువల్ల service stamps వెంటనే supply చేయడానికి orders జారీ చేయుటకు ప్రయత్నం చేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఇదివరకు ఆ సౌకర్యం లేదు కనుకనే ఇప్పుడివ్వడానికి ఆలోచిస్తున్నాము. ఇదివరకు వుంటే ఇప్పుడాలోచించడం ఎందుకు?

SRI G. NARASIMHA MURTY:— గ్రామోద్యోగులు చేస్తున్న అదనపు పనికి 3 రూ॥లు అదనంగా యిస్తామని మంత్రిగారు శలవిచ్చారు. 500 రూ॥లు శిస్తువచ్చే గ్రామాలూ, 50,000 రూ॥లు శిస్తువచ్చే గ్రామాలూ ఉన్నాయి. 500 రూ॥ల శిస్తువచ్చే గ్రామాలకు 3రూ॥ యిస్తే proportionate గా 50,000 రూ॥లు శిస్తువచ్చే గ్రామాలకు ఎక్కువవని వుంటుంది కాబట్టి వారికి ఎక్కువ యిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఈ విషయం ఆలోచించము. ఇప్పుడేమీ చేయుటకు వీలులేదు.

SRI D. KONDAYYA CHOWDARY :—ఇప్పుడు గ్రామోద్యోగులకు stamps యిచ్చినట్లయితే కాగితాలను post ద్వారా పంపవచ్చును. Agricultural Department వారు యిచ్చిన ఋణాలనుకూడా కరణములనే వమాలు చేయమంటున్నారు. శిస్తువసూలు time లో ప్రతి 15 రోజులకు ఒకసారి డబ్బు తీసుకొని Head Quarters కు వెళ్లవలసి వస్తుంది. ఆ డబ్బును M. O ద్వారా పంపడానికి వీలులేదు. ఇట్టి పరిస్థితులనుబట్టి కనీసం ఖజానాలో డబ్బు జమకట్టడానికి వెళ్లినప్పుడైనా T. A. యివ్వడానికి ప్రయత్నిస్తారా ?

ఇందాక నేనడిగినప్రశ్న మంత్రిగార్కి సరిగా అర్థంకానట్లుగా వున్నది జీతాలుయిస్తూ 5 ఎకరముల భూమి యివ్వమని నేను అడగలేదు. జీతాలకు బదులుగా భూమి యివ్వాలని అడిగాను. అంతేకాని వారికి భూదానం, గోదానం చేయమని నేను అడుగుట లేదు.

ఆ గ్రామాలలో భూమివుంటే దానిని గ్రామోద్యోగులు సాగుచేసుకోడానికి హక్కు కలుగజేయాలి. వారు ఆ ఉద్యోగంనుండి విరమించగానే ఆ భూమి మరల ప్రభుత్వానికే చెందేటట్లు వుండాలి.

ఇదికాక డబ్బు జమకట్టడానికి head quarters కు పోయినప్పుడైనా T. A. యిచ్చుటకు ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— "మాలో చాలామంది బీదవాళ్ళం వున్నాము; మాకు జీతాలు ఎక్కువచేయడం లేదు. కాబట్టి మమ్ములను landless poor గా భావించి భూములైనా యిప్పించండి" అని Village Officers

29th September 1956]

Association వారు చెప్పారు. దానికి మేము ఒప్పుకొన్నాము. పిటిషన్లకి ఇప్పుడు కొత్తగా Facilities కల్గజేయలేము.

SRI M. NAGI REDDI :—సర్చార్జి లెక్కలు తయారు చేసినందుకు అదనపుడబ్బు కరణములకు మాత్రమే యిస్తామన్నారు. ఆ పన్నులు వసూలుచేసే బాధ్యత మున్సబులమీద వున్నది. కాబట్టి మున్సబులకుకూడా అదనపుజీతం యిచ్చుటకు ఆలోచిస్తారా ?

గ్రామోద్యోగులు ప్రభుత్వానికి ఒక Memorandum సమర్పించడం, strike చేయడం, నిరసన తెలియపరచడం మున్నగునవన్నీ చేశారు. వారిని suspension చేయడం, వారిమీద penalty వేయడం జరిగింది. వాటిని ఉపసంహరించుకున్నామని క్రింది ఉద్యోగస్థులకు ఉత్తరువులు జారీచేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—లెఖ్ఖలు తయారు చేయడం కష్టమైనపని. ఆపని కరణాలు చేస్తారు. కాబట్టి వారికి అదనపుసొమ్ము యిస్తాము. వసూళ్ళు మామూలుగా జరుగుతూనే వుంటాయి.

సర్చార్జి లెక్కలు తయారుచేయక పోయినందువల్ల వారిమీద ఏమైనా చర్యలు తీసుకొంటే అవన్నీ ఉపసంహరించుకో వలసిందిగా క్రింది ఉద్యోగులకు, Revenue Board వారికి instructions యిచ్చాము.

SRI N. K. LINGAM :—ఇప్పుడు పల్లెటూళ్లలో వుండే మున్సబులు, కరణాలు వారిపలుకుబడి నుపయోగించుకొని ఖాళీగా వున్న భూములన్నింటినీ స్వాధీన పర్చుకున్నారు. అట్టి భూములనుండి వారిని తొలగించి హరిజనులకు, బీద వ్యవసాయ కూలీలకు పంచుటకు ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఆక్రమణలుంటే తొలగించడానికి వీలులేదు. భూములు లేనివారికి భూములివ్వడం మాత్రమే.

Mr. SPEAKER :—A Village Officer can not occupy bunjar lands.

SRI V. VISWESWARA RAO :—గ్రామోద్యోగులు సమర్పించిన మెమోరాండంలో కొత్తగా వచ్చిన భూమిశిస్తు రశీదు నం. 18 ని రద్దుచేసి, పాతదానిని పునరుద్ధరించాలని కూడా వుంది. దానిని ప్రభుత్వంవారు అంగీకరిస్తున్నారా ? దానిని అంగీకరించకుంటే సవరించుటకు ప్రయత్నిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— విశ్వేశ్వరరావు గారు గ్రామోద్యోగులకు నచ్చచెప్పి ఆ గ్రామాలలో ఎంత భూమి వున్నదీ ఎంత శిస్తు

న్నదీ, మొదలయిన లెక్కలు correct గా చేయించినట్లయితే ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. కాని దీంట్లో కొన్ని చిక్కులున్నాయి. ఆ Form ను సరిచేసి రైతులకు కొంత వరకు తెలిసేటట్లు చేయాలని ఉద్దేశ్యం. దానిని సక్రమమైన మార్గంలో సవరించుటకు అవకాశం ఉన్నట్లయితే అమలు జరుపుతాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Land Revenue, surcharge లు వసూలు చేయుటకు యిప్పటికైనా లెక్కలు తయారు చేయిస్తారా? ఎందువల్ల తయారు చేయుట లేదు?

THE HON. SRI K. CHANDRAMOULI :—తయారు చేసినారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఒక ఆఫీసరు తను గ్రామంలోకి వస్తున్నానని notice యిస్తాడు. సరిగా అదేరోజున Court లో వ్యాజ్యం వుంటుంది. కరణం తప్పనిసరిగా హాజరుకావాలి. ఈ ఆఫీసరు వచ్చేసరికి కరణంగారు ఊళ్లో లేకపోతే ఆయనమీద remark వ్రాస్తాడు. కోర్టుకు హాజరు కాకపోతే disiplinary action తీసు కుంటానంటారు. ఇటువంటి యిబ్బంది లేకుండా ఏమి చర్యలు తీసుకొంటున్నారు ? Accounts ను revise చేయుటకు ఆలోచిస్తారా ? అది చాలా combursome గా ఉన్నదని ప్రభుత్వంవారు feel అవుతున్నారు. కాబట్టి accounts అన్నీ తేడా చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఈ విధంగా ఒక్కరిని 3 చోట్ల హాజరు కావాలంటే court కు preference వుంటుంది. ఇటువంటిదేమైనా జరిగితే వారే adjust చేసుకోవచ్చు.

SRI S. VEMAYYA :— ఈ అల్పవేతనములవల్ల గ్రామోద్యోగులు చాలా ఇబ్బందిపడుతున్నారు. కొన్ని గ్రామాలను amalgamate చేసి వారికి L. D. C. pay యిచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THN HON. SRI K. CHANDRAMOULI :— లేదండి.

Implementation of Water-supply and Drainage Schemes

342.

* 496 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether it is a fact that orders were issued by the Government informing the Municipalities that neither grants nor subsidies will

be granted to them for the implementation of the water-supply and Drainage Schemes; and

(b) if so, the reasons thereof?

THE HON. SRI K. VENKATA RAO:— నెంబరు 1178* హెల్త్ డిపార్టుమెంటు, 6వ జూలై 1956 తేదీగల జి. ఒ. బల్లమీద పెట్టబడింది.

SRI R. B. RAMAKRISHNARAJU:— ద్వితీయ శాసనసభ అని అచ్చువేశారు. తృతీయ శాస సభ అని ఉండాలి.

THE HON. SRI K. VENKATA RAO:— తృతీయ శాసనసభ, తృతీయ సమావేశం.

SRI A. YERUKA NAIDU:— కొన్ని water supply schemes కు half grant basis మీద sanction అయ్యి గవర్నమెంటు గ్రాంటు యిచ్చిన తరువాతకూడా తిరిగి మున్సిపాలిటీలకు యివ్వాలంటున్నారు. అట్లా యివ్వకుండా ప్రభుత్వంవారు ఏదైనా ఏర్పాటు చేస్తారా?

THE HON. SRI K. VENKATA RAO:— ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. ఇకనుంచి యిదే కొత్త policy. అందరకూ ఇదొకటేమార్గం.

Implementation of Water-supply and Drainage Scheme in Andhra

343.
* 751 Q: SRI M. NAGI REDDI:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) Whether this Government have requested the Central Government for assistance for implementation of Water-supply and Drainage Schemes in Andhra; and

(b) if so, what is the reply received from Centre?

THE HON. SRI K. VENKATA RAO:—The answer is in the affirmative. A loan assistance for Rs. 113.26 lakhs has been asked for, for meeting expenditure during 1956-57 on spill-over schemes from the First Five Year Plan and on the New Gosthani Scheme at Visakhapatnam under the National Water Supply and Sanitation Programme. An allotment of Rs. 2.50 crores has been asked for from the All India allocation of Rs 30 crores for Urban Water Supply & Drainage Schemes for meeting the expenditure on new schemes that will be taken up during the Second Five Year Plan. The reply of the Government of India is awaited.

* Vide appendix III at page 496 infra.

దీనికి జవాబు అనుకూలము. 113.26 వేల రూపాయలను గోస్తనీ వగైరా spill-over schemes కోసమని అడిగాము. అంతేగాకుండా All India allocation 30 కోట్లనుంచి 2,50,00,000 రూపాయలు మన రాష్ట్రానికి ఇవ్వవలసిందని రెండో పంచవర్ష ప్రణాళికలో కూడా అడిగాము. Government of India వారి జవాబుకొరకు వేచి చూస్తున్నాము.

SRI V. VISWESWARA RAO:—కేంద్రప్రభుత్వం రెండో పంచవర్ష ప్రణాళికలో 30 కోట్ల రూపాయలు పెట్టింది అన్నారు. అందులో మొట్టమొదట ఆంధ్ర రాష్ట్రానికేమి allot చెయ్యలేదా ?

THE HON. SRI K. VENKATA RAO:—ఇంకా ఎవరికి allot చెయ్యలేదు. 2 కోట్ల 50 లక్షల రూపాయలు ఇమ్మని అడిగాము. వారి జవాబు కొరకు వేచి ఉన్నాము. 112 లక్షల 26 వేల రూపాయలు ఇదివరకే అడిగాము. అది ఇచ్చేశారు. దానిలో గోస్తనీస్కీము, ఇంకా కొన్ని స్కీములు పంచాయతీలు మొదలైనవి నడుస్తున్నాయి. రెండో పంచవర్ష ప్రణాళికలో అదనంగా 2 కోట్ల 50 లక్షల రూపాయలు ఇమ్మని అడిగాము. దానికి ఇంకా వారి జవాబురాలేదు.

SRI S. VEMAYYA:— ఈ ప్రణాళిక క్రింద బావులు త్రవ్వుకొనే నిధాకి ¼ వ భాగము ఇస్తామంటున్నారు. దీనిని estimate వేసేందుకు తగినటువంటి సిబ్బందిని వేయాలి. అట్లాకాక వారినే స్వంతంగా వేసుకొచ్చి ఇమ్మనేటట్లయితే చాల ఆలస్యం జరుగుతుంది. కాబట్టి దీనిని గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది?

THE HON. SRI K. VENKATARAO:— Municipality ల లోను, Urban పంచాయతీలలోను drainage schemes కు గాని, water works schemes కు గాని వారినే estimate వేసుకోమనడంలేదు. మాకు department ఉన్నది. తగిన staff ఉన్నది. వారే వేసిఇస్తున్నారు. సెంటేజి charges క్రింద కూడా Government వారు ఈ పరిస్థితులలో కూడా వారికి ఇస్తున్నారు.

SRI P. NARASIMHAPPA RAO:—ఈ grant లు Municipality ల కేనా లేక Major పంచాయతీలకు కూడా ఏమైన allot చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:— ఆయన table మీద పెట్టింది చదువుకోకుండా ప్రశ్న వేస్తున్నారు. దానిలో రెండింటి ప్రశంస ఉన్నది.

29th September 1956]

House sites for Harijans of Leveru village in Srikakulam district

344.

* 50 Q: Sri S. VEMAYYA:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether the Government are aware of the fact that the Harijans of Leveru village of Cheepurupalli taluk in Srikakulam district are put to much inconvenience for want of house sites since a long time;

(b) if so, the action taken thereon;

(c) whether the land Acquisition proceedings if any, are dropped with reference to G. O. Rt. No. 75, Education and Endowments, dated 27th January 1956; and

(d) if the answer to clause (c) is in the affirmative, the reasons therefor?

THE HON. SRI G. LATCHANNA:—

(a) రాదండి.

(b) ఉదయించదండి.

(c) అవునండి.

(d) 249 నెం. లో జరిగిన acquisition proposals కు సంబంధించిన భూములు చాల విలువ కలిగినవి. మాగాణి సాగుబడి ఉన్నది. 9 నూతులు సాగుబడికిగాను ఏర్పాటు చేయబడి ఉన్నాయి. Final గా కలెక్టరుగారు వెళ్ళి స్వయంగా విచారిస్తే రెండు హరిజన కుటుంబాలకు మాత్రమే house sites కావలసి ఉన్నది. అందువల్ల ఈ proposal ను withdraw చేయవలసిందని కలెక్టరు సూచిస్తే withdraw చేయడం జరిగింది.

SRI S. VEMAYYA:—ఇంతకాలంగా ఇది correspondent లో ఉన్నది? మొట్టమొదట ఈ రెండు కుటుంబాలకోసమే acquisition చేయవలసిన అవసరం ఏమి వచ్చినది?

THE HON. SRI G. LATCHANNA:—1954 జూలై లో acquisition గురించి కలెక్టరుగారికి వ్రాయడం, దానిమీద 23 August 1954 లో acquisition notification జరిగినవి. మొట్టమొదట proposal లో 39 హరిజను కుటుంబాలకని కలెక్టరుగారికి వస్తే వారు బోర్డుకు పంపించారు. Notification అయినతరువాత రైతులు objection వచ్చింది. ఆ objection లో 40 కుటుంబాలు ఆ భూమిమీద ఆధారపడి జీవిస్తున్నారని, చిన్న రైతులు అక్కడ 9 బావులు త్రవ్వుకొని జీవిస్తున్నారని వచ్చింది. ఆ objection వచ్చినతరువాత కలెక్టరుగారు

స్వయంగా వెళ్లి విచారణ చేస్తే ఈ 59 హరిజన కుటుంబాల proposal సరి కాదని వారు స్వయంగా తెలుసుకొని withdraw చేశారు.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, ఇళ్ల స్థలాల విషయంలో మొదట District Welfare Officer ఎవరో విచారించడం తరువాత objections వచ్చాయని, కలెక్టరు విచారించారని, అవసరంలేదని చెప్పడం ప్రతి సందర్భంలో జరుగుతోంది. అసలు కలెక్టరుకు notification పంపించేటప్పుడు విచారించారా? అప్పుడు అవసరం ఉన్నటువంటి వాళ్లందరు కలెక్టరుగారు వెళ్లేటప్పటికి అమాంతం మాయమైపోవడం జరుగుతోందా? లేక Government Policy లోనే అది క్రొత్తగా ఏర్పాటుచేసి కలెక్టరును విచారించి reports పంపించమన్నారా?

THE HON. SRI G. LATCHANNA :— భూములు ఇవ్వాలనే దరఖాస్తులు వచ్చినవారివి మొదటవ్రాసిన వారివి, ఇద్దరి నిజానిజాలు తెలియడానికి అవకాశం ఉంటుంది. ఈ సమాధానం ప్రతిమారు ప్రతిదానికి చెప్పడంకాదు. ఎక్కడ సందర్భం ఉన్నదో అక్కడే చెప్పడం జరుగుతున్నదిగాని ప్రతిదానికి చెప్పడం లేదు.

SRI M. SATY NARAYANA RAJU :—Proposal పంపించినపుడు 39 మంది ఉన్నారు. మొట్టమొదట రెవెన్యూ అఫీసరు స్వయంగా కనుక్కొనే కలెక్టరుగారికి proposal పంపించారు కదా? ఆ సందర్భంలో 37 మంది తగ్గిపోవడానికి, ఇద్దరే నిలబడడానికి కారణం ఏమిటి?

THE HON. SRI G. LATCHANNA :— సాధారణంగా Welfare Officer విచారణచేసి రెవిన్యూ ఇనస్పెక్టరు మొదలగు వాళ్లతో consult చేసి reports పంపిస్తూ ఉంటారు objections వచ్చినపుడు. పెద్ద ఆఫీసర్లు వెళ్లి విచారణ చేయడం సహజమయిన పద్ధతి. అందువల్ల మొదట 39 మంది ఉన్నారని report చేయగలిగినటువంటి Welfare Officer ఎవరో, ఏమిటో విచారిస్తున్నాము.

SRI K. PUNNAYYA :—కలెక్టరుగారు వెళ్ళారని వారికి ఏ విధంగా రిపోర్టు వచ్చిందో తెలియకుండా ఉన్నది. ఒకవేళ Harijan Welfare Officer కలెక్టర్ పేరుతో report పంపించి ఉండవచ్చు. కాబట్టి పునర్విచారణ చేయవలసిందని గవర్నమెంటు ఉత్తరువు పంపిస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. అందుకు ప్రభుత్వం ఏమైనా శ్రద్ధ తీసుకోంటుందా?

Mr. SPEAKER :—The Welfare Officer cannot report to the Board. He has no power to do it.

SRI K. PUNNAYYA :—The Welfare Officer might have reported in the name of the Collector. I therefore request that the Collector may be requested to go and report.

THE HON. SRI G. LATCHANNA :—నిజంగా ఇళ్ళు లేనటువంటి హరిజన కుటుంబాలలో ఎవరు ఉన్నారో వారు స్వయంగా దరఖాస్తు పంపిస్తే శ్రద్ధతీసుకొంటాము.

Buses Plying between Srikakulam and Parvathipuram

345.

* 701 Q: SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state whether all the buses plying between Srikakulam and Parvatipuram are coming to Belagam Police Station or not?

THE HON. SRI D. SANJIVAYYA :—The answer is in the negative.

SRI P. GUNNAYYA :—శ్రీకాకుళం నుంచి పార్వతీపురం వరకు వచ్చినవి ఇంకా రెండు ఫర్లాంగుల దూరంలో నున్న పోలీసు స్టేషన్ వరకు వస్తే Bus ప్రొప్రయిటర్ గారు ఏమి చెడిపోరు. గవర్నమెంటు కేమి నష్టం ఉండదు. అక్కడ దిగి మేము బెల్గాం రావడానికి అర్ధ రూపాయి రిక్షాచార్జీగాని, జట్కా చార్జీగాని అవుతుంది. కాబట్టి పోలీసు స్టేషన్ వరకు బస్సులు extend చేయడానికి ప్రభుత్వం ఏమైన ఏర్పాటు చేస్తుందా?

THE HON. SRI D. SANJIVAYYA :—Extend చేసేది ప్రభుత్వం కాదు. Local గా R. T. ఉంటుంది. వారికి దరఖాస్తు పెడితే చూస్తారు.

Constitution of Tobacco Enquiry Committee

346.

* 69 Q: SRI S VEMAYYA :—Will the Hon. the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government have now constituted Tobacco Enquiry Committee;

(b) if so, the names of members thereof; and

(c) the functions of that Committee?

THE HON. SRI K. OBULA REDDI :—

(a) The answer is in the negative.

(b) & (c) does not arise.

SRI PRAGADA KOTAIAH :—కమిటీలో లేకపోవచ్చు పొగాకు విడుదల చేసేవిషయంలో రైతులకు పరపతి సౌకర్యాలు కల్పించే విషయంగురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోడానికి ప్రభుత్వం చాలా ఆదుర్దా పడుతున్నదని అందుకు ఒక కమిటీని కూడా వేయాలనుకొన్నారని తెలుసు. కాని ఇప్పుడు కమిటీని వేయడంలేదు. అయితే పై రెండు విషయాలగురించి ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలియచేస్తారా ?

THE HON. SRI K. OBULA REDDI :—మొదట్లో కమిటీని వేయాలని ప్రభుత్వం సంకల్పించినమాట నిజమే. కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జైన్ గారిని మన రాష్ట్రానికి ఆహ్వానించడం కూడా జరిగింది. వారితో ప్రస్తావించాము. "మేము expert ను పంపిస్తాము. వారు ఇదంతా investigate చేసి report చేస్తారు. తరువాత మీకు అవసరమనితోస్తే కమిటీని వేసుకొందురుగాని" అని వారు చెప్పారు. ఆ expert రావడం జరిగింది. వారు report తయారు చేశారు. అది మాకు పంపించండి అని కేంద్రప్రభుత్వం వారితో correspondence చేస్తూ ఉన్నాము. మొన్న నేను ఢిల్లీపోయినపుడు కూడా వారితో ఈ విషయాన్ని ప్రస్తావించాను. ఉత్పత్తిదారుల విషయంలోను, వ్యాపారుల విషయంలోను మంచి అవకాశాలు చేకూర్చాలని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఈ సమస్య నలుగుతున్నదని మనవి చేస్తున్నాను.

Grants to Orphanges and Boarding Houses

347.

* 508 Q : SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of Orphanages and Boarding Houses receiving grants from the Government in the State ; and

(b) the number of orphan and non-orphan destitutes studying in these institutions ?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) 107

(b) 11,665

SRI P. VENKATASUBBAYYA:—G.O. dated 5 January 1955 లో destitute అనే పదానికి నిర్వచనం 300 రూపాయలకు ఆదాయం మించనటువంటివాళ్లు అని ఉన్నది. అందువల్ల అడుక్కొనే బిచ్చగాళ్లుకూడా రోజుకు రూపాయి సంపాదించుకొంటారు. వాళ్ళ పిల్లలుకూడా hostel లోకి రావటానికి వీలులేకుండా ఉన్నది. కాబట్టి destitute అనేపదం తీసేసి poor అని పెడతారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— 300 అని కాకుండా 500 రూపాయలని, ఇంకా ఎక్కువ చేయాలనే ఆలోచన ఉన్నది Anthony Reddi garu కూడా చాల దినాలనుంచి ఆందోళన చేస్తున్నారు. Poor అంటే definition సరిగ్గా రాదేమోననే ఉద్దేశ్యంకూడా ఉన్నది. భిక్షం ఎత్తుకొని రోజుకు రూపాయి సంపాదించేవాళ్లు కొడుకులను దీనికి పంపకూడదని నా ఉద్దేశ్యం.

SRI P. ANTHONY REDDI:— Mr. Speaker Sir. The word 'destitute has rather an unpleasant meaning. Will the Government change the word 'destitute' and see that the word 'poor' is put fixing some maximum income limit in order that the children of police canstables and elementary school teachers living in the villages may have the benefit of these orphanages.

THE HON. Dr. B. GOPALA REDDI :— Orphanages are not meant for the children of police constables and elementary school teachers. They are really meant for children who have lost their parents. We will have to consider whether this word 'poor' is more pleasant than the word 'destitute'.

SRI A. KALESWARA RAO :— ఇప్పుడు leprosy asylums ఉన్నాయి. తరువాత కుష్టువాళ్ళను బాగుచేయడానికి గాను వారికి Boarding House గా పెట్టినటువంటివి అక్కడక్కడ ఉన్నాయి. విశాఖపట్టణంలో కూడ ఒకటి ఉన్నది. I saw some ladies working there. అవికూడ వీటి క్రిందికి వస్తాయా ? వాటికికూడ ప్రభుత్వమేమైనా grant ఇస్తున్నదా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— I do not think that the leprosy clinics or whatever they are will come under this.

SRI N. K. LINGAM :— ఉపాధ్యాయుల కుమారులు, constables యొక్క కుమారులు ఈ destitute homes లో చదవడానికి వీలులేదని ప్రధానామాత్యులు చెప్పారు. అయితే ఇక్కడ 'destitutes', 'non-destitutes' అని రెండు పదాలు ఉన్నాయి. కనుక వారు చెప్పిన రకంగాఅయితే, 'non-destitutes' అనే పదాన్ని తీసివేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— Orphan destitutes and non-orphan destitutes అని ఉన్నారు. Orphans అంటే తల్లిదండ్రులు లేనివాళ్లు. Non-orphan destitutes అంటే, తల్లిదండ్రులు ఉన్నప్పటికినీ, వారు ఎక్కడో ఉండి వీరు దిక్కులేకుండా ఉండేవారు. అటువంటివారుకూడ కొందరు ఉంటారు. కనుక ఇప్పుడు మీరు కోరేదేమి?

SRI N. K. LINGAM :— మన మిత్రులు, Anthony Reddy గారి ప్రశ్నకు సమాధానం చెప్పుతూ, ఉపాధ్యాయుల కుమార్లు, constables యొక్క కుమార్లు ఈ orphanages లో చదవడానికినీ, boarding homes లో ఉండడానికినీ వీలులేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే ఇందులో 'destitutes', 'non-destitutes' అని రెండు మాటలున్నవి. వారుచెప్పినది నిజమైతే, 'non-destitutes' అనేటటువంటి పదమును తీసివేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఆలోచిస్తామండి.

SRI S. VEMAYYA :— ఇప్పుడు తల్లిదండ్రులు లేనివాళ్లు orphans అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే తండ్రిగాని తల్లిగాని లేకపోతే orphan అని పరిగణించడానికి వీలులేదా ? తరువాత తల్లిగాని తండ్రిగాని జబ్బుతో పడిఉంటే వారికి దిక్కులేనపుడు అటువంటివారిని orphans క్రింద పరిగణిస్తారా ?

THE HON. Dr B. GOPALA REDDI :— ఇవన్నీ పరిగణింపబడుతాయి.

SRI T. VEERARAGHAVULU :— ఇప్పుడు ప్రతి orphan కూడా destitute అవనక్కరలేదు. Destitute సామాన్యంగా orphans అయిఉంటారు. 'Destitute' అనేది 'orphan' కంటె దైన్యాన్ని తెలియజేస్తూ చాలా విస్తృతమైనటువంటి అర్థంతో కూడినటువంటి మాట. కనుక ఆమాట ఇందులో ఉండడం సముచితమనే నా అభిప్రాయం అందువల్ల ఆ G. O ను మార్చవలసిన పనిలేదు అనేది గవర్న్మెంటువారు గుర్తిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అది వివరంగా పరిశీలిస్తాము.

Flood bank from Narasapur to Vemuladivi

348.

*760 Q SRI G.VENKATA REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether any estimate was got prepared by the Government for extension of the existing flood bank from Narasapur to Vemuladivi in Narasapur taluk, West Godavary district;

(b) if so, when will the work be taken up for execution; and

(c) if the work was not taken up already will the Government take up the work for execution expeditiously?

THE HON. SRI N. SANJEEVA REDDI :—The State Flood Control Board approved the scheme at its meeting held on 16-8-56

subject to financial scrutiny of detailed plans and estimates and administrative approval by Government. It is proposed to ask for necessary loan assistance from the Government of India for taking up the scheme in the current year.

SRI PILLAMARRI VENKATESWARLU :— Necessary loan అడుగుతామని అంటున్నారు. దానికెంత cost అవుతుంది ? ఎంత loan అడుగుతున్నారు.

THE HON. SRI N. SANJEEVA REDDI :— Flood Control schemes ఏవైనా ఆలోచించేటప్పుడు, detailed estimates తయారుచేయము. ఊరికే rough గా వేసి ఈ schemes ఇక్కడ కావాలని Government of India కు పంపుతాము. అవి అక్కడనుంచి వచ్చిన తరువాత scrutiny చేయబడతాయి. కనుక ఇప్పుడు detailed estimates తయారుగా లేవు. We have asked this to be included in the plan. అది అక్కడనుంచి వచ్చిన తరువాత examine చేస్తాము.

349.
* 416 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether there are any instances of mismanagement and misappropriation of temple funds by the Trustees, the Executive Officers and the Departmental Officers in 1954-55;

(b) if so, what are the instances; and

(c) what was the action taken in each of those cases?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) Yes. There were instances of mismanagement and misappropriation of temple funds by the trustees and Executive Officers during 1954-55. But there were no such cases against the Department Officers.

(b) The number of cases of mismanagement and misappropriation of temple funds during 1954-55 by the trustees and Executive Officers were 61 and 12 respectively. In public interests the Government cannot divulge the details of the cases.

(c) Out of the 61 cases of mismanagement and misappropriation of temple funds by trustees, trustees were removed in 31 cases, one trustee was dismissed, proceedings were dropped in five cases, and proceedings are still pending in 24 cases.

Out of 12 cases of misappropriation and mismanagement of temple funds by Executive Officers, three Executive Officers were dismissed, one was removed, charges were dropped in one case and enquiries are still pending in 7 cases.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఇప్పుడు officers వల్ల misappropriation జరగలేదు, trustees వల్ల జరిగిందని చెప్పినారు. కాని మళ్ళీ ముగ్గురు Executive Officers కూడ అట్లాంటి పనికే పూనుకొన్నారు. వాళ్లను dismiss చేశారని, కాని ఒకరిమీద case drop చేశామని అన్నారు. అసలు ఆ కేసును ఎందువల్ల drop చేయడం జరిగింది? తరువాత దీంట్లో ఎంత money involve అయింది? ఆ money trustees గాని, Executive Officers గాని దుర్వినియోగం చేసినప్పుడు, అది మళ్ళీ వసూలు చేయడానికి ప్రయత్నంచేశారా? ఆ విధంగా ఏమైనా ప్రయత్నం చేస్తారా?

Mr. SPEAKER :— Supplementary means only one question. But you are putting a series of questions. I am not able to follow you. I don't know how the Hon. Minister will be able to answer. Please put one supplementary.

THE HON. SRI K. CHANDRAMOULI :—వారు కేసుల విషయం అడిగారు. వాటిని గురించి charges frame చేస్తున్నారు. Enquiries జరుగుతున్నాయి. కొన్ని dispose చేశారు, కొన్ని enquiry లో ఉన్నాయి. ఈ పరిస్థితులలో ఉన్నాయి. ఇంతకంటె ఏమి చెప్పగలము !

Mr. SPEAKER :— His question is whether the money will be recovered and about the methods that will be adopted.

THE HON. SRI K. CHANDRAMOULI :— ఎక్కడెక్కడ రావాలో అక్కడ recover చేయకుండాఉంటున్నారా? ఇదివరకు కూడ చేస్తూనే ఉన్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— చేయకుండా ఉంటున్నారా అనేది జవాబు కాజాలదు. చేస్తాము, ఈ విధంగా చేస్తాము అనేది జవాబు అవుతుందిగాని ఆ విధంగా చెప్పడం కాదు. చేయకుండా ఉంటేనే అడుగుతున్నాము.

THE HON. SRI K. CHANDRAMOULI :— చేస్తూనే ఉన్నాము. చేయకుండా ఉంటే గదా అడగాలి.

29th September 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఒక కేసులో proceedings drop చేశారని అన్నారు. ఎందువల్ల drop చేశారు? అందులో involve అయిన amount ఎంత?

THE HON. SRI K. CHANDRAMOULI :— Amount గురించి వేరే ప్రశ్న వేయాలి. తరువాత, charges ఋజువు కాకపోతే drop చేస్తారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— పూర్తిగా విచారణ జరిగిన తరువాత drop చేశారా, లేకపోతే prima facie case లేదని తీసివేశారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఒక complaint వచ్చినప్పుడు దానిని విచారణచేసి charges prove కాకపోయినా action తీసుకోవాలని వారి ఉద్దేశమేమో గాని, charges prove కాలేదు కాబట్టి drop చేశారు.

SRI A. VENKATARAMA RAJU :—ఇప్పుడు చాలా దేవస్థానాలకు సంబంధించిన trustees మీద, కొంతమంది ఆఫీసర్లమీద చర్య తీసుకొన్నామని చెప్పారు. ఇది ఏ దేవస్థానాలకు సంబంధించిన trustee లను గురించో ఆ వివరాలు supply చేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరేప్రశ్న వేయండి.

SRI S. RANGANATHA MUDALIAR:—In the case of the Executive Officers and Trustees who were dismissed, why were not prosecutions launched in those cases. Will the Government consider the expediency of prosecuting also as a sort of deterrent.

THE HON. SRI K. CHANDARAMOULI :—అన్ని కేసులలోను prosecution చేయడానికి వీలుపడదు. అవి strong cases అవునా కాదా అని చూడవలసియుంటుంది. అటువంటివి ఉన్నచోట, prosecutions కూడ జరుగుతూ ఉన్నాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU:–24 కేసులు pending లో ఉన్నాయని చెప్పారు: ఆ 24 కేసులు pending లో ఉండడానికి కారణమేమిటి?

THE HON. SRI K. CHANDRAMOULI :—Documents ఇంకా produce చేయవలసినటువంటివి కొన్ని కేసులున్నాయి. కొన్నింటిలో evidence ఇంకా పూర్తి కాలేదు. సాధ్యమైనంత త్వరలో ఈ కేసులన్నీ పూర్తిచేయవలసిందని instructions ఇచ్చాము.

SRI P. GUNNAYYA:—Pending లో ఉన్నటువంటి కేసులలో మా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన కేసులేమైనా ఉన్నాయా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—వేరే ప్రశ్న వేయండి.

SRI D. KONDIAH CHOWDARY:—దీంట్లో charges చాలా serious కాబట్టి dismiss చేసినారు. అటువంటప్పుడు misappropriation prodceedings ఎందుకు start చేయకూడదని అడుగుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—ఒక్కొక్కప్పుడు డబ్బు ముందుగానే కట్టి, వారేదైనా కొంత తప్పు చేశారు, పొరబాటు అంటే, క్షమాపణలుకూడ ఉంటాయి. చిన్న చిన్న నేరాలైతే లేకపోతే స్వబుద్ధితో కాకుండా పొరబాట్లు జరిగి ఉండవచ్చు. అవికూడా misappropriation క్రింద వస్తూఉంటాయి. So each case is considered on its own merits.

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా, ఇప్పుడు వెంకట్రామ రాజుగారు వేసిన ప్రశ్నకు సమాధానము చెప్పకుండా వేరే ప్రశ్న వేయమని మంత్రిగారు కోరారు. అయితే అసలు యీ ప్రశ్నలో స్పష్టముగా వేయబడింది ఏమిటంటే, ఆ instances ఏమిటో చెప్పమని ఉన్నది. కాని దానికి సమాధానము చెప్పటానికి వీలులేదని అన్నారు. వారి ప్రశ్న what are the instances అని. కాబట్టి అవిఏమిటో యిప్పుడే చెబితే, యికముందు రాబోయే వారికైనా కొంచెము జ్ఞానోదయకరముగా ఉంటుంది. కాబట్టి ఆ mis-appropriate చేసిన వారిపేర్లు, ఆ instances ఏమిటో బైటపెట్టమని కోరితే, అవి ఎందుకు చెప్పకూడదు ? దానికి మంత్రిగారి సమాధానము ఏమిటి ?

THE HON. SRI K. CHANDRAMOULI:— పేర్లు ఎందుకులెండి ? చర్య తీసుకున్నారా లేదా, ఎట్లా జరుగుతున్నది అనే విషయాలు తెలుసుకుంటే చాలునుగాని, పేర్లు అనవసరమని అనుకుంటున్నాను.

Mr. SPEAKER:— The Hon. Member wants the list.

SRI PILLALAMARRI VENKATESWARLU:— Point of order, sir. అసలు ప్రశ్నలో ఉన్నది, What are the instances అని. What was the action taken in each of those cases అని. ప్రశ్న యింత elaborate గా ఉన్నది. Speaker గారు కూడ ప్రశ్నను admit చేశారు, దానికి పూర్తి సమాధానము మంత్రిగారు యివ్వలేదు. రేపు అయినా సరే యీ ప్రశ్నకు పూర్తి జవాబు యివ్వాలని కోరుతున్నాను.

29th September 1956]

Mr SPEAKER:— When you concede that it is a long question, I will put it as an unstarted question. I will ask the Government to supply the answer to you.

SRI PILLALAMARRI VENKATESWARLU :— I can understand the difficulty involved in this, Sir Anyhow the Government could have atleast placed the answer on the Table of this House. కాబట్టి దానికి సమగ్రమైన జవాబు యివ్వలేదు కావున, సమాధానము చెప్పమని అంటున్నాను.

Mr. SPEAKER :— I will ask the Government to supply the answer with the list.

Power Station and Transmitting lines near the Nagarjuna Hill

350.

*367 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Electrcity and Social Welfare be pleased to state—whether the Government propose to instal a Power Station and Transmitting lines near the Nagarjuna Hill for the supply of electricity to the Nagarjunasagar Project and to the Cement Factory at Macherla?

THE HON. SRI G. LATCHANNA :—The Government have already installed a diesel station at Macherla for supplying power for the immediate requirements of the Nagarjunasagar Project works. They have also sanctioned a separate extension scheme for supply of electricity to the Nagarjunasagar project works and the Cement factory at Macherla by the construction of a 66 K. V. line from Tadepalle and other connected works which have been ordered to be taken up immediately.

మాచెర్లవద్ద యిప్పటికి Diesel Engine Station ఒకటి ఉన్నది. అది మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీకి నాగార్జున సాగర్ project works విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నది. ఇక పోతే తాడేపల్లి station నుంచి 66 K. V. line ఒకటి మాచెర్ల సిమెంటుఫ్యాక్టరీ గురించి, నాగార్జున సాగర్ Project Works గురించి వాటికి కావలసిన విద్యుచ్ఛక్తి supply చేయటానికి ఒక లైను నిర్మించటానికి మాచెర్లవద్ద ఒక sub-station, నాగార్జునకొండ వద్ద ఒక sub-station కట్టే ప్రపోజలు ఒకటి శాంక్షను అయింది. పని కూడ ప్రారంభించాము.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, అది కాదండి. తాడేపల్లి నుంచి తీసేటటువంటి లైను ఎక్కడి నుంచి తీయాలని అనుకుంటున్నారు? ఇప్పటికి మాకు తెలిసిన వార్తలను బట్టి, అది కారెంపూడి, దుర్గి ద్వారా తీసుకుని పోవాలని అనుకున్నట్లుగా తెలుస్తున్నది. ఇప్పుడు శీతారాంపురం mines కు యిస్తామని కూడ

అనుకుంటున్నట్లు చెబుతున్నారు. అందువల్ల అది దాచేపల్లి గురిజాల Head Quarters మీదుగా తీసుకునిపోతే అక్కడ factories కు, mines రెండింటికి ఉపయోగిస్తుంది కాబట్టి, ప్రభుత్వం ఆ విధంగా చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—దానిని గురించి ఒక ప్రశ్న యిదివరకు వచ్చింది. మొన్న యీ ఎసెంబ్లీ వాయిదా పడడములో, ప్రశ్న కూడా వాయిదా పడడము సంభవించింది. ఆ లైను ఏ ప్రక్క నుంచి వెళ్ళినప్పటి కిన్నీ, అది గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి వీలు కాని లైను. అది ఏ ప్రక్కనుంచి వెళ్ళినా ఒకటే. దానిని ఒక short-cut line గా వేస్తున్నారు. అది High Power tension line. కాబట్టి దాని ద్వారా గ్రామాలకు సరఫరా అనేది ఉండదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఈ High Power tension line ను గురించి నిన్న నేను అడిగాను కాని మరల దీనిని repeat చేస్తున్నాను. దానికి ఎక్కువగా ఖర్చు కాకుండా, ఉండటానికి, double charges తగలకుండా, దానికి తగిన విధముగానే పెట్టకూడదా? ఇప్పుడు వేసిన దానిని మార్చి, యింకొకటి వేయబోతున్నారు. అలాంటప్పుడు యిదివరకు వేసిన దంతా waste అవుతున్నదని కదా ! అట్లా ఎందుకు చేయాలి ?

THE HON. SRI G. LATCHANNA ;—ఈ Transmission lines అన్నీ towers మీద కట్టుతారు. గ్రామాలకు సంబంధించే tranmission lines poles మీద కట్టుతారు. Towers మీద వేసుకునిపోయే transmission line గ్రామాలకు small power తో సరఫరా అయ్యేది అంటే 11 K. V. line నిర్మాణం దాని మీద జరగదు. దాని poles వేరు, దీని poles వేరు అందువల్ల వీలు కాదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నేను నిన్న కూడ చెప్పాను. ఈ రోజున వేసేది High Power tension line అయినా, దానికంటే ఇంకా ఎక్కువ power తోటి line తీసుకుని రావాలని ఉద్దేశ్యం ఉంటే ఉండవచ్చు. కాని ప్రస్తుతము low power తో తీసుకుని వచ్చి, మరల దానిని dismantle చేసి, మరల రెండు సంవత్సరాలు అయిన తరువాత యింకొకటి తీసుకుని రావాలని అనుకుంటున్నారని తెలుస్తున్నది. అలాంటప్పుడు అది అంతా waste అవుతుంది కదా ! ఆ విధంగా కాకుండా ఒకసారి మొత్తము power తీసుకుని రాకూడదా ?

THE HON. SRI G. LATCHANNA :—అలాంటి ఆలోచనఏమీలేదండి. అట్టి దేదైనా వుంటే అది పొరబాటు information అయి ఉంటుంది.

SRI M. NAGI REDDI :—తాడేపల్లి నుంచి K. V. Line వచ్చేటప్పుడు యిప్పుడు మాచెర్లలో ఉన్న Diesel Power Station ఉన్నదిగదా! దీనినుంచి ఉత్పత్తి అయ్యేటటువంటిది అయినా కొన్ని తాలూకాలకు యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :—అది ప్రత్యేక ప్రశ్న. Diesel Engine Station అనేది పెద్ద High Power Tension Sub-station అయినంత వరకు అక్కడ పనిచేస్తూ ఉంటాయి. దాని తరువాత అవి ఎట్లా ఉపయోగించడ మనేది తరువాత ఆలోచించవలసి యున్నది.

Mr. SPEAKER :—Yes Sir, the Hon. Chief Minister in his reply to the Budget debate replied, this question. Why do you want supplementaries.

Amount from Toll Compensation Entertainment Taxes

351.

* 781 Q : SRI P. GOPALU REDDI :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state the amount that Government may get on account of increased percentage from Toll Compensation and Entertainment Taxes ?

THE HON. SRI D. SANJIVAYYA :—

By abolishing the payment of toll compensation to Municipalities	... Rs. 6.53 lakhs per annum
By increasing the percentage of Government's share of the entertainment tax.	... Rs. 4.56 lakhs per annum

SRI B. APPA RAO :—అధ్యక్షా, మునిసిపాలటీలకు వచ్చే ఆదాయమును యీ విధముగా ప్రభుత్వము తగ్గించినందులకు దాని ఫలితముగా మరొకరూపేణ ఆదాయమును పెంచుకోటానికి ప్రభుత్వము అధికారము యిచ్చిందా ?

THE HON. SRI D. SANJIVAYYA :— దీనికి జవాబు స్థానిక స్వపరిపాలనా మాత్యులను అడిగితే చెబుతారు.

THE HON. SRI A. B NAGESWARA RAO :— ఇళ్ల పన్నులు తగ్గించినచోట ఎక్కువచేస్తే, అది పూర్తి అవుతుంది.

SRI P. VENKATASUBBAYYA :— Entertainment Tax యొక్క percentage ఎక్కువచేసి ప్రభుత్వముతీసుకున్న కారణముచేత ఎక్కువ ఆదాయము

వస్తుందనిచెబుతున్నారు. ఈ ఉచిత విద్యావిధానము మొట్టమొదట III Form వరకు అని నిర్ణయించడమైంది. తరువాత యిది I form వరకనే పరిమితము చేశారు. అలాంటప్పుడు మునిసిపాలిటీల సొమ్ము మొదటి సంవత్సరము ⅓ అనిన్ని, రెండవ సంవత్సరము ⅔ అనిన్ని, మూడవ సంవత్సరము full గా అనిన్ని తీసుకునే టట్లు ప్రభుత్వము ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—అట్లా కాదండి. మొట్టమొదట III Form వరకు free education అని నిర్ణయించి ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతుందని అంచనా వేసిచూస్తే, చాలా తక్కువ అవుతుందని మొదట అనుకున్నారు. కాని actual గా లెక్కచూస్తే, అది చాలా ఎక్కువే అవుతుందని తేలడమువల్ల, యీ సంవత్సరమునకు I form వరకే limit చేశారు.

Grants to District Boards

352.

*845 Q: SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government consider the proposal of increasing the grants to District Boards towards the maintenance of Secondary Schools; and

(b) if not, why not?

THE HON Dr. B. GOPALA REDDI :—

(a) There is no such proposal before Government.

(b) No necessity has arisen to consider the proposal.

SRI V. VISWESWARARAO :—జిల్లాబోర్డుల Secondary Education విషయములో ప్రభుత్వము చాలా ఎక్కువగా ఖర్చుచేయవలసిన అవసరము ఏర్పడింది కాబట్టి ప్రతిజిల్లాబోర్డుకూడ యిదివరకుకంటె ఎక్కువ High Schools ను స్థాపించి నిర్వహించడము జరుగుచున్నది. అందువల్ల జిల్లాబోర్డు funds అంతా కూడా Education మీదనే ఎక్కువగా వినియోగించవలసిన అవసరము ఉన్నది. కాబట్టి Secondary Education కు సంబంధించినంతమట్టుకు ప్రభుత్వము grants యివ్వడానికి ఆలోచిస్తారా ?

THE HON. Dr. B. GOPALAREDDI :— దీనికి జిల్లాబోర్డు వారు ప్రత్యేకంగా ఏదైనా సెస్సు వేసుకోటానికి ప్రభుత్వము అనుమతి యిస్తుంది.

29th September 1956]

SRI N. P. CHENGALARAYA NAIDU :—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు Secondary Education కొరకు grant అధికము చేయకపోతే పోయారు గాని, యిప్పుడు యిచ్చేదైనా తగ్గించేయకుండా ఉంటారని నమ్మకము ఉన్నదా?

THE HON. Dr. B. GOPALA REDDI :— నాకేమో సంపూర్ణమైన నమ్మకమే ఉంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— జిల్లా బోర్డులు సెస్సులు వేసుకోటానికి ప్రభుత్వము అనుమతి యిస్తుందని అంటున్నారు. అయితే ప్రభుత్వము ప్రజలమీద అన్నిరకములైన పన్నులు వేస్తున్నప్పుడు, యిక వారు దేనిమీద వేసుకోమంటారో చెబుతారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— వారి వారి అవసరాలను బట్టి Secondary Education ఎక్కువగా చేయాలి అనుకున్నచోట, Middle Schools ఎక్కువ కావాలనుకున్నచోట, యిప్పుడు సెస్సులులేవు కనుక, వేసుకో వచ్చు. దానికి Act మార్చాలంటే, ప్రభుత్వము తగిన సవరణచేసి అధికారము యివ్వటానికి ఆలోచిస్తుంది.

SRI P. SREERAMULU:— జిల్లా బోర్డులకు grants increase చేసే ప్రపోజలే ప్రభుత్వానికిలేదని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. Grants inecrease చేయమని జిల్లాబోర్డులు అడగనేలేదా, అడిగితే, ప్రభుత్వముయొక్క financial position ను బట్టి increase చేయటానికి తయారుగాలేదా, దీనికి మంత్రిగారి సమాధానం ఏమిటి?

THE HON. Dr. B. GOPALA REDDI :— 1948-49వ సం॥ వరకు District Boards యిచ్చేది ఒక్కటే block grants గా ఉండేది. Secondary Education క్రింద యిస్తున్నాము. ఆ సంవత్సరములోనే కాబోలు ½ grant అనే పద్ధతిమీద District Board Schools కు, ⅓ grant యితరస్కూల్సుకు యివ్వ టానికి నిర్ణయము చేశారు. ఆపద్ధతే యిప్పుడు అమలులో ఉన్నది,

SRI PRAGADA KOTAIAH:— జిల్లా బోర్డులు నిర్వహిస్తున్న Secondary Schoolsలో చాలాసందర్భాలలో craft section సరిగాపనిచేయడము లేదు. వాటికియిచ్చే grants సరిగా వినియోగ పరుస్తున్నారా లేదా అనే విచారణచేసి, సరిగా జరిగేటట్లుగా చేయటానికి ఒక కమిటీవేసి, విచారణ చేయించు తున్నట్లు తెలుస్తున్నది. అవని పూర్తిఅయిందా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— ఇంకా పూర్తి కాలేదు. బహుశ 40 స్కూల్సు విషయము కాబోలు విచారించి రిపోర్టుపంపమని చెప్పాము. ఇంకా ఆ కమిటీరిపోర్టు రాలేదు.

SRI N. P. CHENGALARAYA NAIDU :—అధ్యక్షా, జిల్లాబోర్డులు అడగలేదని అంటున్నారు. అడిగితే దానికి ఏదో ఆలోచించి చేస్తామన్నారు. ఇప్పుడు జిల్లాబోర్డులు వసూలుచేసే 0–3–6 లో, వారికి తొమ్మిది దమ్మిడీలు మాత్రము యిచ్చి, తక్కినది ప్రభుత్వము తీసుకుంటున్నది. కాబట్టి అది అంతా పూర్తిగా యిచ్చేటట్లు ప్రభుత్వం చూస్తుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— There is some confusion in this matter. Elementary Education క్రింద జిల్లాబోర్డులు 36 దమ్మిడీలు వసూలుచేసి, అది అంతా వారే తీసుకుంటున్నారు. అందులోనుంచి ప్రభుత్వానికి ఒక దమ్మిడికూడ రావడములేదు. ఇదిగాక ప్రభుత్వము అదనముగా తొమ్మిది దమ్మిడీలు యిస్తున్నది. ఈ తొమ్మిది దమ్మిడీలు వేరే Elementary Education క్రింద యిస్తే, అది general funds లో వేసి ఖర్చు చేసుకుంటున్నారు. ఇది అంతా చేరి మొత్తము 36+9=45 దమ్మిడీలు అన్నమాట.

SRI P. NARASIMHAPPA RAO :— జిల్లాబోర్డులు అడగలేదనిఅంటే, యిదివరకు Non-official residents యీ విధముగా జిల్లాబోర్డు వ్యవహారాలు అన్నీ పాడైపోతున్నవని ప్రభుత్వాన్ని అడగడానికి వీలుగా ఉండేది. ఇప్పుడు Special Officers ఉన్నారుగనుక అడగటానికి అవకాశమే కనబడడములేదు. అందువల్ల ప్రభుత్వము యిప్పటికైనా ఆలోచిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— జిల్లాబోర్డులు అడగలేదని నేను చెప్పలేదు. వారు అడిగి ఉంటే, అడిగిఉండవచ్చు, అప్పుడు Non-official Presidents అడిగారు. ఇప్పుడు ఈ Special Officers కూడ అడిగారు. అడగలేదని మాత్రము చెప్పడములేదు.

Bridge over the River Champavathi

353.

766 Q: SRI A. YERUKU NAIDU:

SRI G. SURYANARAYANA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether there is any proposa to construct a bridge over the River Champavathi near Gajapathinagaram on V. C. P. Road?

THE HON. SRI N. SANJEEVA REDDI:—The answer is in the affirmative.

రెండుచోట్ల కట్టడానికి proposals ఉన్నవి, గజపతినగరం ఒకచోట, చీపురుపల్లి, పాలకొండ రోడ్డులో ఒకచోట రెండుచోట్ల రెండు bridge లు కట్టడానికి రెండవప్లానులో చెర్చాం. ఇప్పుడు చీపురుపల్లి వద్దమాత్రం టెండర్లు పిలుస్తున్నారు. ఇంకొకటి రెండవప్లానులో ఉన్నది, వచ్చేసంవత్సరం చేస్తారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— దీనికి డబ్బు ఖర్చు ఎంత అవుతుంది ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— 4,5 కోట్లు సుమారు అవుతుంది.

Land to Harijans in Peddapenki village

354.

* 852-C-Q: SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) how much land is proposed to be given to Harijan residents in Peddapenki village, Bobbili taluk; and

(b) if so, when the distribution will be started ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) An extent of Ac. 7. 21 cents of dry land has been proposed to be acquired for the Harijan residents of Peddapenki village, Bobbili Taluk, Srikakulam District.

(b) Steps are being taken by the Collector of Srikakulam to pass the award in this case after getting the Sub-Division records pre-scrutinised by the District Surveyor. Soon after the award is passed the distribution will be started.

1. 7 ఎకరాల 21 సెంట్లు భూమి acquire చేసి ఇవ్వడానికిగాను ఏర్పాటు చెయ్యడమయినది.

2. ఈ acquisition తొందరగా జరిపించవలసినదని కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చెయ్యడము అయినది. District Surveyor scrutiny లో sub-division proposals ఉన్నది అని అవి వచ్చినవెంటనే భూములు బట్వాడ చేస్తానని కలెక్టరుగారు అంటున్నారు. వారి వద్దనుంచి రిపోర్టు వచ్చింది.

SRI P. GUNNAYYA :—ఈ 7.21 సెంట్ల భూమికి గవర్నమెంటు వారు ఎంత డబ్బు sanction చేసినారు. భూమిని పెదపెంకివారికి ఇవ్వడానికి రోజులూ, నెలలూ, సంవత్సరాలు పడుతుందో సెలవిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA.— అవసరమైనంత కాలము పడుతుంది.

Reservation of seats for Andhra Students in Presidency College, Madras

355.

*890 Q: SRI B. V. SIVAIAH:—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) the number of seats reserved in the Madras Presidency College in Psychology (Hons.) for students from the Andhra State;

(b) whether the students from the Andhra State got admission in the year 1956 for all the seats so reserved; and

(c) if not, the reasons therefor?

THE HON. Dr. B. GOPALA REDDI:—

(a) Two.

(b) One candidate has been admitted.

(c) Out of the four candidates who applied, only one candidate was qualified for admission to the course.

SRI B. V. SIVAIAH:— ఈ విద్యార్థులను ఎన్నుకొనడములో Presidency College Principal గారా, ఆంధ్ర D. P. I. గారా సెలక్షనుచేసేది ?

THE HON. Dr. B. GOPALA REDDI:—Presidency College Honours కు admission చేసుకొన్నప్పుడు కొన్ని నియమములు పెట్టుకున్నారు. వాటికి అనుగుణ్యముగా ఉన్నవారినే D. P I. పంపుతారు. Apply చేసినవారందరిని తీసుకొనడానికి వీలులేదు. ఏదో 1st Class రావలెనని regulation ఉంది. అందువల్ల నలుగురు apply చేసినా ఒకరికి మాత్రము తగిన qualification ఉంది. ఆమెను admit చేసినారు.

Mr. SPEAKER:—It is so in every college.

SRI A. KALESWARA RAO:—1955-56 సంవత్సరములో మన యూనివర్సిటీ కాలేజీలలో admit అయిన తమిళనాడు విద్యార్థుల సంఖ్య ఎక్కువా; లేక మన విద్యార్థులు మద్రాసు కాలేజిలో ఉన్నవారి సంఖ్య ఎక్కువా?

THE HON. Dr. B. GOPALA REDDI:— Information లేదు. అక్కడ Presidency College, Lady Willngton College లో కొన్ని seats

reserveఅయి ఉన్నవి. మన ఆంధ్రలో తమిళనాడు స్టూడెంట్సుకు రిజర్వేషను లేదు. మనకు reserve అయినవాటిలో ఎంతమంది admit అయినారు అన్నది ప్రశ్న.

SRI B. V. SIVAIAH :—Presidency కాలేజీ Reserved seat లకు అర్హులైన పురుషులు ఎవరూ రాలేదాండి.

THE HON. Dr. B. GOPALA REDDI :—సరైన Qualification గల పురుషులు రాలేదు.

Fire Station within the Amalapuram Municipal limits.

356.

* 814 Q: SRI G. NARASIMHA MURTHI: Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether any representation was made to the Hon. the Deputy Chief Minister for the establishment of a fire station within the Municipal limits of Amalapuram; and

(b) if so, the steps taken by the Government in the matter?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) Yes, Sir.

(b) it is proposed to consider the Question of opening the fire station during the next financial year giving "Amalapuram" the next earliest chance.

SRI G. NARASIMHA MURTHI:—ఈ అమలాపురం సెంటరు 8లక్షల జనాభాకలిగి మూడు తాలూకాలకు ఒకేఒక Municipality ఉన్నది. కాబట్టి ఈ సంవత్సరం వెంటనే ఏర్పాట్లు చెయ్యడానికి ప్రయత్నం చేస్తారా ?

No answr.

Colonisation Schemes in Hill-Tribe areas

357.

* 852-G. Q: SRI P GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state the Hill-Tribes areas in the State in which colonisation schemes have been introduced?

THE HON. SRI G. LATCHANNA :—Colonisation schemes have been introduced in the following Seheduled areas of the State:

(1) Gannavaram in Nugur Taluk, East Godavari District.
(2) Pochavaram in Bhadrachalam Taluk, East Godavari District.
(3) Aminabad in Yellavaram Taluk, East Godavari District.
(4) Jeelugumilli in Polavaram Taluk, West Godavari District.

THE HON. SRI G. LATCHANNA:— నూగూరు తాలూకా గన్నవరంలోను, భద్రాచలం తాలూకా పోచవరం, ఎల్లవరం తాలూకా అమినాబాదు, పోలవరం తాలూకా జీలుగమిల్లిలోను ఈ నాలుగుచోట్ల colonisation scheme అమలుచెయ్యడమైనది.

SRI P. GUNNAYYA:— శ్రీకాకుళం జిల్లాలో కొండజాతుల colonisation scheme ఎక్కడా లేదు. కారణము తెలియచేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA:— ఇదివరకు లేకపోవడానికి కారణం చెప్పడముకంటే అవి అమలుచేయడానికి ప్రభుత్వం scheme లు తయారు చేస్తున్నది. రెండవ ప్లాను మొదటి సంవత్సరములో ఆలోచిస్తుంది; అని చెప్ప కోరుతున్నాను.

Excavation of the left side canal of the Nagarjunasagar

358.

* 227 Q: SRI M. NAGI REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Nagarjunasagar Control Board has decided to excavate the left side canal of the Nagarjunasagar in such a way as to give benefit to the Nandigama and Nuzvid Taluks in Krishna District and Chintalapudi Taluk in West Godavari District; and

(b) if so, what is the extra extent of the land that will be irrigated in these taluks?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) The capacity of the tunnel at the head of the Nagarjunasagar Left Bank Canal is being designed to carry 15,000 cusecs instead of 12,000 cusecs as originally proposed. The canal will carry 11,000 cusecs as a partially lined canal and 15,000 cusecs when fully lined. After the canal is fully lined it may be possible to supply water to the areas lying beyond Kattaleru.

(b) The extra extent of land that will be commanded will be about five lakh acres.

Loans to Uravakonda Weaver's Society

359.

783 Q: SRI S. NARAYANAPPA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) the number of new looms that have been admitted into the Uravakonda Weavers' Society under the Cess Fund Scheme;

(b) whether any loan has been granted to the Society in order to provide work to these newly admitted looms;

(c) the amount of loan for which the Society is eligible under the Scheme; and

(d) the reasons for not granting the loan?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) 25

(b) No, Sir. A sum of Rs. 5000 towards working capital in respect of these looms has however, been allotted to the Society under the Cess fund.

(c) Rs. 5,000 at tha rate of Rs. 200 per new loom.

(d) On account of the unsatisfactory financial position of the Society, the Anantapur Co-operative Central Bank has been hesitating to make advances to the Society, although a sum of Rs.5,000/-was allotted to the Society towards working capital in respect of the new members admitted into it. Steps are however, being taken to improve the working of the society and to enable it to draw the working capital loan.

(a) 25

(b) లేదండి. 5000 మొత్తము ఈ సొసైటీకి అప్పుఇవ్వడానికి నిర్ణయింప బడింది.

(c) ఒక్కొక్క మగ్గానికి 200,/- రు. సొసైటీకి 5000/- అప్పు ఇవ్వ వచ్చును. గాని సంఘము యొక్క ఆర్థిక స్థితి బాగులేనందున, పనిచెయ్యడము సరిగా లేనందున అనంతపురం సెంట్రలుబ్యాంకువారు ఆ సొసైటీకి అప్పు ఇవ్వడా నికి నిరాకరిస్తున్నారు. సొసైటీని బాగుచెయ్యడానికి యత్నం జరుగుతంది. బాగు పడిన తరువాత అప్పు ఇవ్వబడుతుంది.

SRI S. NARAYANAPPA :—ఈ Cess Fund నుంచి ఇస్తున్న డబ్బును Co-operative Central Bank వారు సక్రమంగా ఉపయోగించకుండా చేనేత సహకార నిలయాల డబ్బును ఉపయోగించుకుంటున్నారు. అట్టి Co-operative Central Bank ల పై ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా ?

THE HON. SRI K. VENKATA RAO :— సంఘం బాగా పనిచేస్తూ ఉండి, Cess Fund Loan నుంచి State Bank లో నుంచి Central Bank పుచ్చు

కాని అవికనుక ఇవ్వకపోతే తప్పకుండా చర్య తీసుకుంటాము. ఇక్కడ పరిస్థితి సొసైటీ సరిగా పనిచెయ్యడములేదు.

SRI PRAGADA KOTAIAH:— రాష్ట్రం మొత్తంమీద 50 లక్షలు Cess Fund లో నుంచి loan sanction అయినప్పటినుంచి స్టేటుబ్యాంకునుంచి సెంట్రలు బ్యాంకుకు dispose అయినది దాదాపు 28 లక్షలకంటె ఎక్కువ ఉంది. ఏ ఏ Central Bank లో ఎంత ఎంత డబ్బు నిలువ ఉన్నది చూచి వారిమీద చర్య తీసుకొనకపోయినా కనీసము డబ్బు వాడుకొంటున్నందుకు వడ్డీఅయినా వసూలు చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— Interest వసూలుచెయ్యక తప్పదు. Provincial Bank నుంచి డబ్బు తీసుకొచ్చి వారిదగ్గర పెట్టుకొని సొసైటీకి ఇవ్వకుండా అట్టిపెట్టుకుంటే వడ్డీ ఇచ్చితీరాలి.

Culvert at Madhavaram

360.

* 739 Q: SRI T. G. THIMMAIAH SETTY :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) why the construction of a culvert at Madhavaram on Madhavaram-Mantralayam District Board Road, in Adoni Taluk has been suspended for the past four years; and

(b) when exactly the construction would be resumed and is likely to be completed in the interest of convenience of the hundreds of pilgrims to Mantralayam?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(a) The work has not been suspended for the past four years.

(b) The construction will be completed as and when the finances of the Kurnool District Board improve or when the District Board receives a grant from the Government for the purpose.

SRI T. G. TIMMAIAH SETTY :— ఇదివరలో ఉన్న కంట్రాక్టరుకు ఇచ్చిన సిమెంటు బస్తాలు మాయం అయిపోయినవి. ఆ కంట్రాక్టరుమీద ఏమిచర్య తీసుకున్నారు ? పర్యవసానము ఏమిటి ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— సిమెంటు బస్తాలు మాయము అయినట్లు ప్రభుత్వంవద్ద ఏమీ information లేదు. గాని ఇంతవరకు మొన్న మార్చి ఆఖరుకు 24,252 ఖర్చుపెట్టబడింది. ఇంకా 6,66,000 ఖర్చు

పెట్టవలసిఉంది. ప్రభుత్వానికీ, జిల్లాబోర్డులకు ఆర్థికస్థితి బాగా ఉంటే పని చెయ్య బడుతుంది.

Fire Service Stations

361.
*641 Q: SRI P. BAPAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the number of fire service stations opened after the Depart ment has been transfered to the Police Department;

(b) whether there are any proposals to open new fire stations in the State, particularly in the Krishna District, at places like Nandigama-Tiruvur, Vuyyur and Divi etc., and;

(c) if not when the Government propose to open new fire service stations at the places mentioned in clause (b) above to meet fire accidents if any in these areas ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) "Two, Sir."

(b) "The answer is in the negative."

(d) "The question of opening fire stations in those places will be considered after opening fire stations in all the municipal towns in the state."

SRI P. BAPAYYA :— ప్రతిసంవత్సరం గ్రామాలలో fire stations అవసరం ఎక్కువగా కనిపిస్తోంది. ఇటువంటిప్రాంతాలలో, ముఖ్యంగా fire stations చాలా దూరంగా ఉండేచోట్లలో, fire stations పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ప్రభుత్వ policy చెప్పాను. ముందు మునిసిపల్ ప్రాంతాలలో పెట్టి తరువాత మిగతా ప్రాంతాల విషయం చూస్తాము.

SRI PRAGADA KOTAYYA :— 1956-57 సంవత్సరం బడ్జెటులో provide చేయబడిన పట్టణాలలోనే ఇంతవరకు పెట్టలేదు, ఆప్రాంతాలలోనైనా వెంటనే పెట్టడానికి ఏర్పాట్లు చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVAREDDI :— Provision ఉన్నది; పెడతారు.

Division of Guntur District for Purposes of Local Administration

362.

*957 Q: SRI B. V. SIVAIAH :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) whether the Government have received any proposals from the Inspector General of Local Administration to divide the Guntur District into two divisions, each to be kept under the territorial jurisdiction of a District Panchayat Officer;

(b) if not, will the Government consider such a division in view of the heavy work existing now, for a single District Panchayat Officer for the whole of Guntur District.

THE HON. SRI A. B. NAGESWARA RAO:

(a) The answer is in the negative.

(b) The Government will con ider the question of dividing the Guntur District into two divisions as and when proposals are received from the Inspector General of Local Administration.

SRI M. NAGI REDDI :—గుంటూరు జిల్లాలో 10 వందల పంచాయితీలున్నాయి. ఇదివరకు ఇద్దరు Additional District Panchayat Officers ఉన్నారు, ఈ మధ్య papers లో మళ్ళి వేస్తారని చూశాను, మళ్లీ ఆ posts revive చేస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రభుత్వ ఆలోచన లో ఉన్నది.

SRI G. YELLAMANDA REDDI :—When will questions put for 26th instant be taken up.

Mr. SPEAKER: –Tomorrow we will take them up.

Sri P. Narasimhapparao wants to invite the attention of the Hon. Minister for Local Administration regarding certain irregularities. I am passing it on to the Hon Minister. You may expect the answer from him tomorrow.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారి దృష్టికి ఒక చిన్న విషయాన్ని తీసుకు వద్దాము అనుకుంటున్నాను. Supplementary ప్రశ్నగా వేయడానికి అవకాశం లేకపోయింది. Village Officers సభలు, సమావేశాలు జరిపిన సందర్భంలో అక్కడక్కడ డిసిప్లినరీ action తీసుకుని suspend చేసినారు. వాటిని పూర్తిగా తొలగించే విషయం ఆలోచిస్తున్నారా ?

29th September 1956]

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇదివరకే చెప్పాను, ఇతర విషయాలను గురించి ఆందోళన చేస్తుంటే ఊరుకోమంటారా ? ఈ ప్రత్యేక విషయానికి సంబంధించినంత వరకు grievances చెప్పుకుంటే action తీసుకోవద్దు అని చెప్పాము, మిగతా విషయాలలో ఆందోళన చేస్తే ఊరుకోడానికి వీలు లేదు.

II MESSAGE FROM THE GOVERNOR

Mr. SPEAKER :—I have to announce to the House that the following message dated the 27th September 1956 has been received from the Governor :

"In pursuance of Article 207, Clause (1) of the Constitution of India, I. C. M. Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Andhra Legislative Assembly of the Andhra Appropriation (No. 3) Bill, 1956, and in pursuance of Clause (3) of the said Article, I also recommend to that Assembly the consideration of the said Bill."

III BUSINESS OF THE HOUSE

SRI A. VENKATARAMA RAJU :— Point of information, sir, సమావేశం వాయిదా వేసే విషయమై సంప్రదింపులు జరుపుతున్నాము అని చెప్పారు. ఈ విషయమై ఒక నిర్ణయానికి వచ్చినారేమో తెలియచేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— వివిధ పక్ష నాయకులతో సంప్రదించిన అనంతరం ఈ సమావేశాన్ని రేపటితో వాయిదా వేసి తిరిగి 15 వ తారీఖున సమావేశం అయితే బాగుంటుంది అని నిర్ణయానికి వచ్చినాము. 14 వ తేదీ విజయదశమి, 15 వ తారీఖునాడు controversy లేని subjet పెట్టుమని 16 నుంచి మిగతా విషయాలు చర్చించుకోవచ్చును. విజయదశమి చేసుకునే వాళ్లు చేసుకుని 16వ తేదినాటికి రావచ్చును.

SRI M. SATYANARAYANA RAJU :— శ్రీకాకుళం జిల్లా వారము 14వ తేది విజయదశమి చేసుకుని 15 నాటికి రాలేము. 16 నుంచి పెట్టుకుంటే బాగుంటుంది.

THE HON. Dr. B. GOPALA REDDI :— 17వ తారీఖునాడు మేలాదీనబీ సెలవు; విజయదశమి చేసుకునేవారు 16 నాటికి రావచ్చును. 15 వ తేదినాడు వివాదంలేని విషయాలు చూసుకోవచ్చు.

SRI R. B. RAMAKRISHNA RAJU :— Chief Minister గారికి విజయదశమితో పనిలేదా ?

THE HON. Dr. B. GOPALAREDDI :— పనిఉన్నది; అయినా 15వ తారీఖునాడు రావడానికి ఆక్షేపణ లేదు.

IV GOVERNMENT BILLS:

(1) THE ANDHRA APPROPRIATION (NO. 3) BILL, 1956.

THE HON. Dr. B. GOPALA REDDI:—Mr. Speaker, Sir, I beg to introduce the Andhra Appropriation (No. 3) Bill, 1956 and move that the Bill be taken into consideration at once.

Mr. SPEAKER:—Motion moved:

"The Andhra Appropriation (No. 3) Bill, 1956 be taken into consideration."

THE HON. Dr. B. GOPALA REDDI:— అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన విషయాలన్నీ విపులంగా చర్చకువచ్చాయి. 2 గంటల 15 నిముషాలు కూర్చుని చర్చించినారు. ఇప్పుడు అట్టే వివాదం, చర్చ లేకుండానే ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

(At this stage Sri S. Ranganatha Mudaliar occupied the Chair)

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా, ఈబిల్లుపై దీర్ఘచర్చలు జరిగాయని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. అందులో మా ప్రస్తావన లేకుండానే మంతెన వెంకట్రాజుగారు, శివయ్యగారు కాంగ్రెసు పరిపాలన గురించి చక్కగా వివరించారు. మేము వివరించనక్కర లేకుండానే వారు చక్కగా వివరించారు. కాంగ్రెసు శాసనసభ పార్టీ ఉపనాయకులైన కాశేశ్వరరావుగారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రతి బిల్లుకు వ్యతిరేకిస్తూనే ఉంటారు; అది వారి ఆచారం అని చెప్పారు. మేము వ్యతిరేకించలేదు; మీవారే మీ పరిపాలన గురించి చాలా చక్కగా వర్ణించారు. ఎటువంటి పరిపాలన గ్రామాలలో జరుగుతున్నది చెప్పివారు. ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో సెలవిస్తూ హరిశ్చంద్రునికి రోజులు తీరాయిఅని అన్నారు. హరిశ్చంద్రునికి రోజులుతీరాయో లేదో తెలియదుకాని పరిపాలనలో చేసిన వాగ్దానాలు నెలలుగడచినా అమల్లోనికి రావడంలేదు. అమలులోనికి రానివి నేను చెబుతున్నాను; అమలులోనికి వచ్చినవి మీరుచెప్పండి. Fair price shops కావాలని గవర్నరుగారి ఉపన్యాస సందర్భములో చెప్పియున్నాము, ఆర్డర్లు వేయబోతున్నాము అన్నారు. నిన్నకూడా శాసనసభలో కృష్ణాజిల్లాలో ఏర్పాట్లుఅన్నీ జరిగాయిఅని చెప్పారు. ఎక్కడెక్కడ పెట్టాలో ఏర్పాట్లుమాత్రంజరిగాయి. బియ్యం రావటానికిమాత్రం ఏర్పాట్లుజరుగలేదు. రెండు నెలల క్రిందట వాగ్దానం చేశారు. అన్ని ప్రాంతాలవారు, అన్నిపక్షాలవారు ఆందోళన చేసి కావాలని కోరుతున్నారు. ప్రభుత్వంఎక్కడ డిపోలు పెట్టాలో నిర్ణయంచేసినది. కాని ఎక్కడా పెట్టలేదు. ఇంతవరకు ఎక్కడా బియ్యం అమ్మకపోవడానికి కారణం ఎవరు? అధికారులదా, ప్రభుత్వానిదా, ఎవరిది బాధ్యత ? కేంద్ర ప్రభుత్వంవారు

బియ్యము ఇస్తాము అని చెప్పారు. రెండు నెలలు గడచినా ఇంతవరకు రాలేదు. కలెక్టరుగారినిగాని రివెన్యూబోర్డునుకాని అడిగితే హైదరాబాదునుంచి బియ్యం రావాలి అని అన్నారు. మేము అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము; బియ్యము రావడమే కొరువ అని చెబుతున్నారు. బియ్యము తెప్పించడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారో తెలియదు. కాని రెండు నెలలు గడిచినాయి. ప్రజలు బాధలు భరించలేకపోతున్నారు. మాటలు చెబుతూ ప్రజల అవసరాలను తీర్చ డానికి ఏవిధంగా ప్రయత్నం చేస్తారో తెలియడంలేదు. ప్రతినిత్యం ఎన్నో లక్షలు ప్రజలమీద, రైతాంగంమీద పన్నులు వేస్తున్నారు. ప్రజల అవసరాలు గురించి ఆలోచించడానికిమాత్రం ప్రభుత్వానికి తీరిక, సమయం ఉండడంలేదు. పన్నులు వేయడానికి అతిత్వరగా ప్రయత్నాలు చేస్తున్నారు. గతసారికూడా తెలియచేశాను. మా జిల్లాలో వరదలవల్ల ఎంతో నష్టం కలిగింది. కృష్ణ, బుడమేరు, కొల్లేరు— వీటన్నింటికి వరదలు వచ్చాయి. రెవెన్యూమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, డిప్యూటీ ముఖ్యమంత్రిగారు పర్యటన చేశారు. పోయినపైరులు పోగా మిగతావి అయినా నిలబడాలని అనుకున్నారు. అప్పులు ఇవ్వాలని ప్రజలు కోరారు. ప్రజ లందరికి వాగ్దానం చేశారు. చివరకు కృష్ణాజిల్లాకు వచ్చినది రెండులక్షలు రూపాయిలు. ఈ సంవత్సరం అదనంగా ఇచ్చినది ఏమైనా ఉన్నదాఅంటే లేదు. ప్రతిసంవత్సరం ఇచ్చే రెండులక్షలు రూపాయిలే ఈ సంవత్సరము ఇచ్చారు. వరద కారణంగా ఎక్కువ ఇచ్చినదిలేదు.

ఇచ్చిందంతా 20 లక్షల రూపాయిలు మాత్రమే. పాతది కాని, కొత్తది ఏమి కాదే ఇది. ఎందుకు ఈ విధంగా మంత్రి వర్గం పన్నులు వేయ వలసిన అవసరం ఏర్పడిందో నాకు అర్థం కావడం లేదు. జిల్లా కలెక్టరు, ఇక్కడ ఉన్న వ్యవసాయ శాఖాధికారి అందరు కూడా మీకు వ్రాశారు. ప్రభుత్వా నికి వ్రాశారు. రెండు లక్షలు చాలదు. ఇంకా కనీసము 3 లక్షలు అయినా కావలెను. వెంటనే ఒక లక్ష అయినా sanction చేయండి. మా దగ్గర మూడు లక్షల రూపాయిలకు ఈనాడు application లు ఉన్నాయి, అని చెప్పారు. కాని మంత్రిగారు వెంటనే sanction చేస్తారు అని అధికారులు, అందరం అందుకే కలసి వచ్చాం అని చెప్పిన మంత్రి వర్గం ఇంతవరకు కూడ sanction చేయకపోవడం చూస్తే ప్రజలకు ముందు చేసిన వాగ్దానాలు ఏ విధంగా కాపాడబడటం లేదో మాత్రం స్పష్టంగా మనకు బోధపడుతుంది. అందుకనే హరిశ్చంద్రుడికి రోజులు తీరిపోయినాయా, ఈ రోజులలో, అని చెప్పుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. ఆ విధంగా చూస్తే ఎరువులు కావలెనన్న రైతులు వ్యవసాయ శాఖ అధికారుల చుట్టు తిరుగు తున్నారు. ఈ మధ్య ఒక చిన్న సంఘటన జరిగింది. కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖాధికారివద్ద చాలా ఎరువు ఉందని చెప్పడం ప్రారంభించారు.

మేము అడిగితే మావద్ద bumper stock ఉంది అన్నారు. Sindri stock ఎరువు అంతా bumper stock గా మావద్ద నిలువ ఉంచామన్నారు. ఇది రైతులకు ఇవ్వటానికి గాదు. మా దగ్గర Belgium stock మాత్రం ఇస్తామని చెప్పారు. కాని జరిగింది ఏమిటి? ఒక్క Sindri, stocks ఎరువులు ఎక్కువగా ఏడు వందల బస్తాలు, ఒకే వ్యక్తికి ఇచ్చారు. ప్రభుత్వంయొక్క విధానమా ఇది? మిగిలిన రైతులందరు కూడ అడిగి కనీసంమాకు Sindri Belgium చెరిసగం ఇవ్వండి అని అడిగినప్పటికి కూడ, ఎవరికి కూడా ఇవ్వకుండా ఒక వ్యక్తికే ఏడు వందల బస్తాలు ఇవ్వడం అదీ వ్యాపారం చేసే వాండ్లకే ఇవ్వటానికి పూనుకోవడం జరుగుతుంది. ఇది సరియైన విధానం కాదని చెప్పేసి రైతాంగం యొక్క అవసరాలను అన్నింటిని కూడ ప్రభుత్వ దృష్టిలోకి తీసుకొనవలెనని మనవిచేస్తున్నాను. N. E Service Scheme లో, ఈనాడు చూడండి. 7½ లక్షల నుంచి, 7 లక్షలకు తగ్గించారు. సరే, అవసరాల దృష్ట్యా తగ్గించారని చెప్పుకోవచ్చు కాని ఇాదులో ప్రధానంగా తగ్గించేది ఏమిటి? Animal husbandry అనేది పశు పోషణ పశు సంపదకు సంబంధించిన మొత్తం అంతా కొట్టివేయడం జరిగింది. C. D. Blocks లో గాని, N E S Blocks లో గాని పశుపోషణకు సంబంధించినటువంటి ఏ అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయో వాటి అన్నిటిని పూర్తిగ తీసివేయడంజరిగింది. ఒక ప్రక్కన నిన్న బిల్లులో Veterinary కాలేజి సమస్య వచ్చింది. మనం రెండు Veterinary కాలేజీలను భరించగలమా, లేదా అని ఆలోచిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ వస్తే Hyderabad లో ఒక Veterinary కాలేజి ఉన్నది. కాబట్టి మళ్లి తిరిగి బాపట్లలో తాత్కాలికంగా పెట్టిన Veterinry College అవసరమా? లేదా? అనే చర్చ ఉంది. అందువల్ల తాత్కాలిక కాలేజి అని మంత్రిగారు చెప్పారు. నిజమే. అది తాత్కాలికంగా అని చెప్ప వచ్చును. ఈనాడు చూచుకుంటే, ఇతర జిల్లాల విషయం స్పష్టంగా తెలియదు గాని, కృష్ణాజిల్లాలో చూచుకుంటే అనేక తాలూకా Head Quarters లో Veterinary Doctors లేకుండా బాధలుపడుతున్నారు. అనేక N.E.S. Blocks లో Veterinary Doctors లేరు. పశుపోషణ, పశుసంపద అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత పక్షపాత వైఖరి అవలంబించవలసి వచ్చింది. ఈనాడు ఆంధ్రదేశంలో రెండు కాలేజీలు ఉండవలసిన అవసరం ఉంది. ఇది బాపట్లలో తాత్కాలిక కాలేజి అనేది కాదు. దానిని తీసుకొని వచ్చి గుంటూరు జిల్లాలోనే ఇంకొకచోట పెట్టమని, కృష్ణ ఒడ్డున ఉన్న లాము ఫారంలోనే పెట్టమని మేమంతా కోరుతున్నాము. అది అందరికోరిక కూడాను. అక్కడ ఉన్నపుడే పశుసంపద అభివృద్ధిపొందే అవకాశం ఉంది. పరిశోధనలు చేయడానికి చక్కని సౌకర్యాలు ఉంటాయి. ఇక్కడ ఉన్న ప్రాంతం అంతా అమగుణ్యామైన ప్రదేశం. కాబట్టి రెండు కాలేజీలు ఎక్కువ

అవుతాయనే సమస్యలేదు. రెండు కాలేజీలు కావలసిన అవసరం ఉంది. తాత్కాలికంగా కాలేజి కృష్ణాజిల్లా అవతల ఉండే గుంటూరు జిల్లాలో లాము దగ్గరగాని, సీతానగరం దగ్గరగాని పెట్టవలెనని కోరుతున్నాను.

SRI K. PUNNAYYA :— అధ్యక్షా, మన ఎదుట ఉన్న appropriation బిల్లును నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో రెండు విషయాలు చెప్పుతాను. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అనేక రీతులుగ మన Chief Minister గారు శ్రద్ధ వహించి పురోగమింపచేస్తున్నందుకు నా యొక్క అభివందనాలు అర్పిస్తున్నాను. అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాల సందర్భంలో కూడ మనము ముందుకు వెళ్లుతూ సంతృప్తికరముగనే ఫలితాలను ప్రజలకు అందచేస్తూ ఉన్నందుకు కూడ సంతోషంగాఉంది. అయితే ఈ ఒక్క విషయంలో కూడ Chief Minister గారు శ్రద్ధ తీసుకొంటారని నా యొక్క అభిప్రాయం. Administrative Democracy లో కూడ వారు ఆర్థిక వ్యవస్థను చక్కపరిచేందుకు ఎంత శ్రద్ధవహిస్తూ కృషిచేస్తున్నారో అదేపద్ధతిలో Administrative Democracy స్థాపన విషయంలో కూడ కృషి చేయవలెనని వారిని నేను కోరుతున్నాను. ఎందుచేతనంటే నిన్ననే చెప్పారు. ఏదైనా ఒక సందర్భంలో petition వచ్చినపుడు కనీసం మూడుమాసాలలో జవాబు వచ్చేటట్లుగా, వారికి అందచేసేటట్లుగా చేస్తానని చెప్పారు. అదికూడ ఒకవిధమైనటువంటి పురోగమనమైన సంఘటనే. అయితే ఆ కార్యక్రమాలలో red tapism prevail కాకుండా సక్రమమైన ఫలితాలు వచ్చేటట్లు మన Chief Minister గారు చూడాలి. ఇపుడే question hour లో ఒక విషయాన్ని వారిదృష్టిలోకి పెట్టినాను. లావేరు విషయంలో house sites సందర్భంలో కలెక్టరుగారు ఆ గ్రామానికి వెళ్ళి పరిశీలన చేసి రిపోర్టుపంపించాలనిచెప్పారు. కాని నేను ఇక్కడ authentic గ చెప్పుతున్నాను. కలెక్టరుగారు మాత్రం ఆ గ్రామానికి వెళ్ళలేదు. ఒక హరిజన welfare ఆఫీసరు మాత్రమే ఆ గ్రామానికి వెళ్ళాడు. అక్కడ వారు చెప్పినట్లుగా అక్కడ భూములు చాలా costly గా ఉన్నవని చెప్పారు. అవికూడ సరియైనవి కాదు. కేవలం dry lands. 39 హరిజన కుటుంబాలు దరఖాస్తు పెట్టుకొంటే రెండు కుటుంబాలకే house sites అవసరంఉంది అని వారు చెప్పారు. అదికూడా సరియైనది కాదు. 39 కుటుంబాలవారు కావాలన్నారు. అందుచేత ఈ విధంగా ఒకవేళ రిపోర్టులు ప్రభుత్వానికి అందజేసినపుడు తప్పుడు అభిప్రాయాలతో కూడుకొన్నట్లుగా నేను ఇక్కడచెప్పుతున్నాను. అందుచేతను ఈ సందర్భంలో అన్నిటిలోకూడ తగినటువంటి దర్యాప్తుచేసి, కలెక్టరు వెళ్ళకపోయినా వెళ్ళినట్లుచెప్పడం చాల శోచనీయం. అందుచేత అవసరమైన పరిస్థితులలో కలెక్టరు కూడ వెళ్ళి రిపోర్టులు పంపించే ఏర్పాటు మాత్రం ప్రభుత్వం చేయించాలి. ఇది Chief Minister గారు దృష్టిలో పెట్టుకొని ఈలాంటి red-tapism కు అవకాశం లేకుండా, Administrative

Sri K. Punnayya] [29th September 1956

Democracy సక్రమమైన పద్ధతులలో నడిపిస్తే ఉత్తమోత్తమమైనటువంటి ప్రజాస్వామిక విధానాలలో మనప్రభుత్వం పురోగమించి భారతదేశ మొత్తానికి ఆదర్శప్రాయంగా ఉండవలెనని నేను కోరుతున్నాను. అందుచేత హరిజన సమస్యలు ఇదే విధానంలో నడిపించబడుతున్నాయి. ప్రభుత్వం ఇపుడు చాల సుహృద్భావంతో చిత్తశుద్ధితో వాండ్లకు మేలుచేస్తామని ప్రయత్నం చేస్తున్నది. కాని హరిజనులము కూడ ప్రభుత్వంపట్ల భక్తిశ్రద్ధలు కలిగేఉన్నాము. ఐతే తమక్రిందఉన్న తాబేదార్లు మాత్రం ప్రభుత్వ ఆశయములను దృష్టిలోపెట్టుకోకుండా అర్థంచేసుకోకుండా పాత పద్ధతులలోనే హరిజనులకు వ్యతిరేకంగా ప్రవర్తించడం చాలశోచనీయం. బంజరు భూములసందర్భంలో ఇదేపద్ధతులలో వాండ్లు వ్యవహారాలు చేస్తున్నారు. అందుచేత అవిఅన్నికూడ సద్దుతు, ఆదర్శప్రాయమైన సాధారణప్రజలకు హరిజనులకు సంతృప్తి కలిగించేటటువంటి పద్ధతులలో ప్రభుత్వాన్ని నడిపించవలెనని కోరుతున్నాను. ఇదే విధంగా ఎడ్యుకేషన్ విషయంలోకూడా మంత్రిగారు చాల శ్రద్ధతీసుకొంటున్నారు. గాని teachers విషయంలో మంత్రిగారు వాండ్ల ఆర్థికవ్యవస్థను చక్కపరచుటకు కృషిచేయవలెనని కోరుతున్నాను. Teachers' salaries సమస్య వచ్చినపుడు Chief Minister గారికి చాల కష్టంగా ఉంటూ ఉన్నది. ఎందుచేతనంటే అది ఒక బ్రహ్మాండమైన ఆర్థికసమస్య క్రింద లెక్క వేస్తున్నారు. ఒకవంక వాండ్లకు ఉన్న జీతాలు చాల తక్కువగ ఉన్నవి అని అంగీకరిస్తూ, రెంకుమూకురూపాయలు హెచ్చుచేసేందుకు మంత్రివర్గం కృషిచేయకుండా, అది ఏదో బ్రహ్మాండమైన సమస్యగ, దానివల్ల ఆర్థికవ్యవస్థ తల్లక్రిందులు అయిపోతుందని అభిప్రాయపడుతూ ఉండడం నిజంగా చాలశోచనీయం. అందుచేత విద్యాభివృద్ధికి ఎంత తీవ్రమైనకృషి చేస్తున్నారో అదే పద్ధతిలో teachers యొక్క salaries కూడ అభివృద్ధిచేసేందుకు మంత్రివర్గం ప్రయత్నంచేయవలెను. N. G. O. ల విషయంలో కూడ మంత్రివర్గం ఇదే దృక్పథమును అవలంబిస్తున్నారు. ఆ దృక్పథం మార్చుకొని వారి యొక్క ఆర్థికపరిస్థితులుచక్కపరచి వాండ్లకుసరియైనటువంటి housing, medical మొదలైనటువంటి facilities కల్పించి, అన్నివర్గాలయొక్క తృప్తిని, సానుభూతిని పొందవలెనని మంత్రివర్గాన్ని నేను కోరుతున్నాను.

SRI M. RAJESWAR RAO:—Mr. Chairman Sir, ఈ రోజు supplementery demands ను ½ సంవత్సరంకూడా పొత్తుగా నిండకముందే Assembly ముందు పెట్టారు అంటే చాలా సంతోషకరమైన విషయమె. ఎందుచేతనంటే ప్రభుత్వం అభివృద్ధికోసం ఎప్పటికప్పుడు కొత్తపనులను చేస్తూఉండాలి. అందుకు కావాల్సిన డబ్బుకూడా అవసరం. అయితే ఈఖర్చుపెట్టే డబ్బుని వారు మొత్తం అంతా అయిపోయిన తరువాత చివరకు ఏదో Ratification చేయడానికోసం అని మనముందు తీసుకొని వచ్చేదానికి బదులు ముందుగానే మేము ఈ పనులను

Sri M. Rajeswara Rao] [29th September 1956

చేయబోతున్నాం. దానికి మీ ఆమోదం ఇవ్వమని ముందుగాపెట్టడం చాలా సంతోషకరమైన విషయం, అందుకు ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. అయితే ఈ Supplementary demands ను కూడా ఈ శాసనసభకు వచ్చేముందు Estimates Committee కి refer చేస్తే బాగుంటుందని కూడా నేను వారికి సూచిస్తున్నాను. దానికి సంబంధించిన రూల్సు కూడా ఉన్నాయి, పోతే నేను మొదటినుంచీకూడా ఈ Demands వచ్చినప్పుడు, Budget వచ్చినప్పుడు ఒక సూచన చేస్తున్నాను. చాలామందికి అపోహలున్నాయి. ఏదో కొంత పలుకుబడి గల్గినటువంటివారు, పెద్దవారైనటువంటివారు, వారివారి నియోజకవర్గాలలో, వారి జిల్లాలలో, వారి తాలూకాలలో పనులు చేయించుకొంటున్నారనీ ఇతరులను సరిగ్గా చూడటంలేదు అనీ ప్రతిపక్షంనుంచీ. మా దగ్గరనుంచి కూడా కొన్ని complaints వస్తున్నాయి. అందుకోసం రాష్ట్రానికి సంబంధించిన సామాన్యమైన పనులకు మినహా మిగతావిషయాలలో మనం డబ్బు కేటాయించేటప్పుడు సాధ్యమైనంతవరకూ అన్ని జిల్లాలకు ఏదోఒక ప్రతిపత్తిలో డబ్బు వచ్చేటట్లు చేయటం చాలా అవసరం. అది దృష్టిలో పెట్టుకొని ఇకముందు, ఈ Budget స్వరూపాన్ని వారు ఏర్పాటు చేసేముందు, గమనించాలని కోరుతున్నాను. ఇక నేను ఒక విషయమే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుక రావలచినాను. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ రోడ్ల యొక్క ప. స్థితిచూస్తే చాలా ఘోరంగాఉంది. ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఉంది. ఇంతకంటే నాకు మంచి అవకాశం దొరకదనుకుంటాను నా నియోజకవర్గం గురించి, ఒకటిరెండు విషయాలనైనా నేను మాట్లాడడానికి. ఈ Communication పరిస్థితిచూస్తే ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ఇంతవరకు కొత్తరోడ్లేమీ ఏర్పడలేదు సరికదా, ఉన్నరోడ్లుకూడా అసలు రోడ్లు లేనప్పుడు మొట్టమొదటిగా అన లేస్థితిలో ఉండినవో ఆ స్థితికి తయారు అవుతున్నవి అని మాకు సందేహంకూడా కలుగుతూఉన్నది. అది Engineer లలో ఉన్నటువంటి లోపమో, లేక పరిపాలనలో ఉన్నటువంటి లోపమో నాకు అర్థంకాకుండా ఉన్నది. ఏమి అయినప్పటికినీ నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈవేళ చల్లపల్లి - పామఱ్ఱురోడ్డును చూచినట్లయితే కార్లు రావడానికి వీల్లేదు. సరికదా? మామూలుబండ్లు వెళ్లడానికికూడా వీల్లేని పరిస్థితులలో ఉన్నది. అదేవిధంగా బందరు - చల్లపల్లి రోడ్డుకూడా ఉన్నది. కోడూరు - అవనిగడ్డ రోడ్డుకూడా ఈవిధంగా ఉన్నది. కైకలూరు - గుడివాడ రోడ్డుకూడా అదేవిధంగా ఇదివర కున్నటువంటి పరిస్థితులకు వస్తుందేమో. ఇప్పుడు ఎంతడబ్బు మనం ఖర్చుపెట్టవలెను అనేవిషయం చాలా ఆందోళన కల్గించేటటువంటి విషయం. అయితే ఒకటిమాత్రం ప్రత్యేకంగా ప్రభుత్వదృష్టికి తేదలచుకొన్నాను. కోడూరు - అవనిగడ్డ రోడ్డునుచూస్తే వారు మొట్టమొదట Soil Stabilisation Scheme

Sri .M Rajeswara Rao]   [29th September 1956

అని 1 : 5 Clay and Sand పెట్టవలసిన దానికి 50 - 50% పెట్టామనిన్నీ అందు చేతనే రోడ్డు fail అయిందన్నారు. 4 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టినటువంటి రోడ్డు ఎందుకుకూడా పనికిరాకుండా కొత్తరోడ్డు వేయవలసి నటువంటి పరిస్థితులు వస్తే ఈ Engineer లు ఏమిచేస్తున్నారు. ఎక్కడ వీరి Technical Knowledge, ఈ Engineer ల వల్ల ప్రయోజనం ఏమిటో మనకు అర్థంకాకుండా ఉన్నది. అందు చేత ఇకను నేను ప్రత్యేకంగా Instanceను ఇవ్వాలిఅంటే ఒకటికాదు. ఎన్నో ఉన్నవి. అందుకోసం ఈపరిస్థితులను చూస్తే మన Engineers యొక్క Technical Skill ఎంతవరకు ఉందో స్పష్టంగా బోధపడుతుంది. ఇక్కడఉన్న Set up ను హైదరాబాదుకు తీసుకొని వెళ్ళితే అదృష్టవశాత్తూ అక్కడఉన్న మంచిరోడ్లు కూడా తయారు అవుతోందేనేమోనన్న సందేహంకూడా కలుగక పోలేదు. అందు చేత ప్రభుత్వం జాగ్రత్తగా గుర్తించాలని మనవి చేస్తున్నాను.

ఇక నా నియోజకవర్గంలో గుండేరు డ్రయినును గురించి ఎన్నోసారులు వారికి ప్రత్యేకంగా మనవిచేశాం. దానిని మరీ ప్రత్యేకంగా పరిశీలన చేయాలని నేను మనవిచేస్తున్నాను.

చివరగా పరిపాలనా విధానంలో ఉండే స్వరూపాన్ని గురించి ఏవిధంగా దీనిని మనం మార్చుకోవాలని మొదటినుంచీ పదేపదే నేనుచెప్పాను. అయితే ఒకటి ముఖ్యంగా నేనుచెప్పాలి. మన ప్రజాస్వామికంలో ఎన్నెన్నో ఏవేవో మాట్లాడు కొంటూ ఉన్నాం. Chief minister గారి దృష్టికి ఎన్నోసారులు తెచ్చాం. The Principal of Separation of Power అన్నాం. Executive కి Legislature కు అదేవిధంగా Judicature కి వేరువేరుగా వారివిధులు ఉండాలి. ఒకదానిమీద ఇంకొకటి encroach చేసినట్లు అయితే ప్రజాస్వామ్యం నశిస్తుంది. అందుచేత సాధ్యమైనంత వరకు ఎవరివిధులను వారు నిర్వహిస్తే మంచిదని ఎప్పటినుంచో చెప్పుతున్నాం. కానీ అదివారిగుర్తుకు వచ్చినట్లు కనబడదు. ఈవేళ మన Judiciary separation న్ను అన్ని జిల్లాలలో పెట్టుతాం అని ఎప్పుడో మొదలుపెట్టారు. ఆ experimental stage అలాగే ఉన్నది. మిగతా జిల్లాలకు వారు పెట్టడం లేదు. మిగతా జిల్లాలకు కూడా పెడితే బహుశా ఖర్చు ఎక్కువ అవుతుందని వారు బాధపడుతున్నారేమో. అదిమాత్రం కాదేమోనని అనుకొం టున్నాను. అదేవిధంగా ఈవేళ Ministers కూడా చాలా Executive Functions ను Quasi Judicial Functions ను కూడా discharge చేస్తున్నారేమో. దీనివలన ప్రజాస్వామికానికే ప్రమాదం వస్తుందేమోనని నేను భయపడుతున్నాను. చివరగా మరొకటికూడా మనవి చేస్తున్నాను. ఈవేళ Ministers ఇకమీదట ఈ publicity మున్నగువాటిని మానుకొని కేవలం ఒక 20-25 రోజులు ఇక్కడ ఆఫీసుల్లో కూర్చొని స్థిమితంగా పనిచేసి ఏమి జరుగుతోందో వీరు ప్రత్యక్షంగా పరిశీలన

చేయవలసిన అవసరం ఉన్నదనుకొంటాను. అందుచేత publicity మానేసి మీరు Administrators గా తయారవండి. దేశంయొక్క భవిష్యత్తును గురించి మీరు policy లను lay-down చేయండి. అవసరమైతే నేను ఇదివరకే సూచించాను. Publicity కోసం ప్రత్యేకంగా పోర్టుఫోలియోలను ఇచ్చి ఒక Minister ను పెట్టు కోండి. దానివల్ల చాలా time save అవుతుంది అని నేను ఎప్పుడో చెప్పాను. నిన్న Paper ల్లో చూస్తే ఇప్పుడు శాసనసభ జరుగుతుంది. ఒక మంత్రిగారు పోయి ఎక్కడో ఏబొమ్మనో unveil చేస్తున్నారు. ఇంకో Minister గారు పోయి ఎక్కడో ఓరాయి వేస్తున్నారు. ఈవిధంగా చూస్తే మరి మిమ్ములను Administrators అనవలెనో లేక Executive Officers అనవలెనో లేక Propagandists అనవలెనో నాకు అర్థంకావటం లేదు. అందుచేత దీనివిషయంలో ఒకసారి మీరు జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉన్నదని నేను అనుకొంటూ ఉన్నాను. ఇకముందు మనకు క్రొత్తరాష్ట్రం రాబోతూన్నది. ఎన్నో బాధ్యతలు మనమీద ఉండబోతున్నాయి. ఇండియాదేశం అంతట్లోకూడా పెద్దరాష్ట్రాలలో నాల్గవ రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం రూపొందబోతున్నది. ఈలాంటప్పుడు మనకు ఎన్నోబాధ్యతలు ఉంటాయి. అందుచేత మనం ఈ బాధ్యతలన్నీకూడా నిర్వహించడానికి ఎంతోమందిని Younger Generations ని, చిన్న చిన్నవాండ్లని, అనుభవం తక్కువగా నున్నటువంటి వారిని, మీరు చక్కని అనుభవాన్ని చేకూర్చటంకోసం వారిని encourage చేస్తూ ముందుకు తీసుకొని రావాల్సిఉంది. అయితే ఈవేళ ఆంధ్రదేశంలో ఉన్న Leadership కూడా ఒక inferiority complex ను feel అవుతుందేమోనని నేను అనుమానపడుతున్నాను, బాధపడుతున్నాను. ఏమీ భయం అక్కరలేదు. 'వారు పెద్దవారు అనుకొని దేశాన్ని పరిపాలించగల సామర్థ్యం మీకు ఎందుకని ఎప్పుడూ చిన్నవాండ్లను నిరసిస్తారు. మమ్మల్ని మింగేస్తారు, మేము పాడైపోతాం, మాపేరు లేకుండా పోతుంది' అనే భయం మనకు ఏమీ అవుసరంలేదు. మీరు చిన్నవారిని ఈవేళ మన India Government ను చూస్తే ఎన్నోరకాలుగా, Ministers of State, Dy. Ministers, Parliamentary Secretaries ఈవిధంగా train up చేసి భవిష్యత్తుకోసం తయారు చేస్తున్నారు. నిజంగా వారు Younger Generation కు సరిఅయినటువంటి అనుభవాన్నివ్వాలి. ఇక్కడ హెరిడిటరీగాఉన్న లీడరుషిప్పును, మంత్రివర్గాన్ని 'రేపు ప్రొద్దున ఎవరురా Minister అంటే కళా వెంకట్రావుగారు, Chief Minister ఎవరుఅంటే గోపాల రెడ్డిగారు. యిట్లా వాళ్లేఉండే ప్రమాదం ఉంది కాబట్టి, జాగ్రత్తగా ఈ దేశంలో ఎక్కువమందిని తయారుచేసి ఆంధ్రదేశాన్ని పైకి తీసుకొనిరావడం, భవిష్యత్తుకోసం మీరందరూ కృషిచేస్తారని' విశ్వసిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నా వందనాలను తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా! పరిపాలనా విధానం ఎట్లా నడుస్తోంది అనే విషయమై మిత్రులంతా మాట్లాడారు. నేనుకూడా వారు చెప్పినదానికి ditto అనవలసివస్తున్నది. రాజ్యాంగము చాలా అధ్వాన్నంగా ఉందని చెప్పాలి. మన విదేశీవిధానం, ఇండియాలోని planning, జనంలో వుండే ఉత్సాహం చూస్తే మనం ఆకాశ హర్మ్యాలకు పరుగిడుచున్నామా అనిపిస్తోంది. మన రాష్ట్ర; జిల్లా పరిపాలనలు చూస్తే మనమింక preventive stage లోనే వున్నామా ఎక్కడికయినా పోయామా అనే భయం కల్గుతుంది. వ్యక్తిగత దురభిమానాలు, పార్టీ రాజకీయాలతో ప్రజానీకాన్ని బాధపెట్టడం; అధికారులు ఈ అవకాశాన్ని తీసుకొని లంచగొండులు మరింత లంచగొండులుగాను, స్వార్థ పరులు మరింత స్వార్థపరులుగాను తయారవ్వడం జరుగుచున్నది. దానిని మనం సరిదిద్దుకోలేకపోతే ఈ planning లో కనపరుస్తున్న మహత్తరమైన ఉత్సాహం అంతాకూడా నిరుత్సాహం అవుతుంది. ఈనాడు ధరవరలన్నీ పెరిగిపోయి "నా బ్రతుకు ఏమైపోతుంది" అని ప్రతివారూ బాధపడే స్థితి వచ్చింది. అట్టి పరిస్థితులలో ఈ planning అంతా ఏమౌతుందో నాకర్థం కావడంలేదు. "నా యింట్లో planning starvation గా వుంద"ని ప్రజానీకం అంటుంది. దానిని సరిదిద్దాలని కోరుతున్నాను.

మనదేశంలో పంచవర్ష ప్రణాళికలు అమలు జరుపుతున్నారు. అభివృద్ధికోసం రెండవ ప్రణాళిక వేశారు. అభివృద్ధికి planning ఉందికాని plan ను అమలు జరపడానికిమాత్రం planning లేదు. Administration నడపటానికి planning లేదు. ఖర్చులు పెట్టడంలో planning లేదు. Planning లేకుండా ఈ plans అన్నింటినీ అమలు జరపడానికి పూనుకుంటే plan లను తలక్రిందులు చేయడమే అవుతుంది. అసలు నిజమైన planning అమలు జరుగుటకు వీలులేకుండా వుంది. ఉదాహరణకు నందికొండ ప్రాజెక్టు చూచుకోండి.

Indian Administration మీద ఒక రిపోర్టు వ్రాయమని శ్రీ నెహ్రూగారు అపెల్ బోయ్ నియమించారు. ఆనాడు వ్రాసినదానిలో ఈ విధముగా ఉన్నది.

"The functions of the Comptroller and Auditor General in India (in Andhra, it means the Accountant General) in a large measure is the inheritance from colonial rule".

వారు Auditor-General అని వ్రాస్తే మనం Accountant-General అనుకోవచ్చు.

"The function did not impede British rule; it upheld that rule and was an integral part of it. It greatly restricted the Indians who served the Government. These restrictions were sought by the Government in

a situation of Provincial administration largely concerned with police and taxation functions and not engaged in rapid pursuit of the Welfare State objectives." అని ఉంది.

అయితే అపెల్‌బోయ్ రిపోర్టు మనకు వేదాంతమూ అని కొందరడగవచ్చు. కాని, నేనుకూడా దానిని పూర్తిగా అంగీకరించడంలేదు. ఈ విషయంమాత్రం సరిగావుందని మనమంతా అంగీకరించాలి. 28 వ పేజీలోని అపెల్‌బోయ్ రిపోర్టు చదువుతున్నాను.

ఈ రిపోర్టు తప్పు, సరైనపద్ధతిలో అర్థం చేసుకోలేదని చాందాగారి రిపోర్టు ఒకటి వుంది. Auditor-General చెప్పారు.

In a historic dispute, which nearly led to the resignation of Sir Chintamani Deshmukh in 1955, Mr. Chanda did fight for a reduction of financial control. His recommendations in this matter, which were obviously sound, were to the effect that financial sanction once having been given in general, should not have to be repeated by the Finance Ministry for every detail. It is good that a normal departure is now being made in accordance with the lines of what has come appropriately to be known, although it had not been published as the Chanda Report.

ప్రతిపనికి Finance Depattment వారు అడ్డం కూర్చోకూడదని చాందా గారి రిపోర్టులోవుంది. ఈ రిపోర్టు బయటకు రానందువల్లనే వారికి అనుమానం వచ్చింది. ఇంకొక విషయంయిది. (17 వ పేజీ అపీల్‌బోయ్ రిపోర్టు)

"So many proposed transactions thus come up for review that they must usually of necessity in the Ministries and organs to which they are sent be referred downward to very subordinate staff who have no experience of or knowledge of the kind of project being dealt with. The basic instruction is uuderstood by subordinate staff to be to find out whether the propasal is fully in accordanee with precedent The focus on precedents encourages subordinates in a chronically negative and timid attitude."

ఈ విషయం ముఖ్యంగా జ్ఞాపకంవుంచుకోవాలి. ఇప్పుడు Constituency సమస్యలను గురించి తీసుకోకూడదు; కాబట్టి basic గా Administration ఎట్లా నడపాలనే విషయంమీద మాట్లాడదలచుకున్నాను. ఉదాహరణగా నాగార్జున సాగర్ ప్రాజెక్టువిషయం చెబుతాను. ప్రాజెక్టునిర్మాణానికి దేశంలోని ప్రజానీకం అంతా ఉత్సాహంగా వున్నది. ప్రభుత్వంకూడా ఉత్సాహంగానేవున్నది. Control Board లో ఒక Financial Advisor గారు ఉన్నారు. వారిదగ్గరకు కొన్ని కాగి

Sri Vavilala Gopalakrishnayya] [29th September 1956

తాలు వెళ్లినాయి. పనిసాగుతూండేటప్పటికల్లా ఏదోవిధంగా వెనక్కులాగుతూ కూర్చున్నారు. నాగార్జునసాగర్ పని ఆగిపోవడానికి ప్రభుత్వం కారణంకాదు. ఇంజనీర్లుకాదు. ప్రభుత్వం ఉత్సాహంగానే వుంది.

Financial Advisor గారు పాత పద్ధతుల ప్రకారం పనంతా చేయాలంటారు. Planning నడిపేటప్పుడు imagination వుండాలి ఆఫీసరులకు ఎక్కువగా వోపికుండాలి. Contractors ను ఒప్పుకోమని Old precedent లో వున్న పాత సిద్ధాంతాలన్నీ తీసుకు వచ్చి వాటిని అమలు జరుపుతున్నందువల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిలో పనిచేస్తున్న మేస్త్రీలకూ, గుమాస్తాలకూ, ఆఫీసర్లకూ కూడ 6, 7, 8 నెలల నుంచి జీతాలు రాక withhold అయి Board Committee తోనూ, ఇంజనీరులతోనూ రోజూ వివాదాలు జరుగుతున్నాయి. ఈ సంగతి మంత్రి గారికి కూడా తెలుసుననుకుంటాను. లేకపోతే ఇప్పుడైనా తెలుసు కుంటారని ఆశిస్తున్నాను. అక్కడ పని జరుగుట లేదని మనవి చేస్తున్నాను. సరైన పద్ధతిలో Administration తో Planning నడపాలని కోరుతున్నాను. Plan అమలు జరుపుటకు Administrative Planning కావాలి, efficiency కావాలి. ఈనాడు Planning లో చాలా ఖర్చు పెడుతున్నాము. తాత్కాలికంగా కొంత మొత్తం ఖర్చు పెట్టి అది సరిగా లేదని ఆ పని మానివేస్తే అందులో Planning అసలు లేదని మనవి చేస్తున్నాను. Plan Development కు Planning వుంది కాని Plan ను అమలు జరుపుటకు Planning లేదు.

తాడేపల్లి నుంచి నాగార్జున సాగర్ కు High Voltage line వేస్తున్నారు. మాచ్ ఖండ్ నుంచి వచ్చే Electricity నాగార్జున సాగర్ దగ్గర అభివృద్ధి చేయుటకు ఉపయోగ పడుతోంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు దగ్గర ఉత్పత్తి అయ్యే Electricity grid లో ఉపయోగ పడేటట్లు reverse గా Power రావాటానికి ఉపయోగ పడుతోంది. ఈనాడు చాలా Low Voltage లో చేస్తున్నారు. Ordinary sense లో High Voltage కాదని చెప్పను. మళ్లీ return చేయుటకు వచ్చేటప్పటికి High Voltage కాదు. 2 సం॥ ల తరువాత అక్కడ జరిగిన పనిని బట్టి మనకు కావలసిన Electricity ని తీసుకు రాకుండా దానిని dismantle చేసి ఇంకొకటి తీసుకు రావలసి వచ్చింది.

మాచ్ఖండ్ నుంచి, బెజవాడకూ ఇదివరకు వేసిన line ను మళ్ళా మార్పు చేస్తున్నప్పుడు ఎంత waste అవుతున్నదో ప్రభుత్వంవారు చూస్తూనే వున్నారు. Planning లో waste వుండకూడదనేది ప్రధాన సిద్ధాంతం. ఆ waste ను తగ్గించు కోవడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. Part I Schedule work చేయడమా ?

లేక part II work చేయడమా ? Budgetary manual scheme ప్రకారం ఆలోచిస్తున్నారు. Part 2 work విధిగా జరుగుతుండాలని మనవి చేస్తున్నాను. Part II అంటే development; part I అంటే existing. Part Iలో వున్న maintenance అంతా వదిలేసి part II ను తీసుకుంటే అభివృద్ధికి డబ్బు యిస్తున్నాము. అనేక కొత్తరోడ్లను వేస్తున్నాము. "మీరు క్రొత్తరోడ్లు వేయడానికి వేలు, లక్షలు ఖర్చు చేస్తున్నారు. పాతరోడ్లమీద ఒకతట్ట మట్టయినా వేయించుటలేదు; వేసిన కొత్తరోడ్లు ఏమౌతవని నన్ను ఒక యింజనీరుగారు అడిగారు. ఇందువల్ల అభివృద్ధి వద్దని చెప్పను. అభివృద్ధిచేయాలి. దీనిలో part I, II schemes ను రెండింటినీ ఒకేసారి simultaneons గా అమలు జరిపినప్పుడే appropriation సరిగా నడ స్తుంది. కనుక ఆ విధానం ఆలోచించాలి. ప్రతి నిమిషానికీ audit అభ్యంతరాలు లేకుండా క్రింది ఉద్యోగస్థులకు కూడా imagination వుండేటట్లుచేసి, వారిని చిక్కులలో పెట్టకుండా వుండేపద్ధతిలో అమలుజరిపితే పనులు జరుగుతాయి. Wastage ను తగ్గించాలి. Plan ను అమలుజరపడంలో planning వుండేటట్లు చూడాలి. Audit లో plan ing ఏర్పరచాలని కోరుతూ విరమిస్తున్నాను.

(At this stage Mr. Chariman resumed the Chair)

SRI D. RAMABRAHMAM:—అధ్యక్షా! నేడు మన ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన Appropriation Bill ను నేను బలపరుస్తున్నాను. ఆర్థికమంత్రిగారు చాల అనుభవజ్ఞులు. మద్రాసు రాష్ట్రంలోనూ ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత ఆర్థికమంత్రి అయిన తరువాతను మనరాష్ట్ర ఆర్థికస్థితులను బాగుపరచుకుంటూ, ప్రజాభిప్రాయాలతో పనులనుచేస్తూ సక్రమమైన పరిపాలన సాగిస్తూన్నందుకు వారిని మనమంతా అభినందించవలసి యున్నది.

మనం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడి హైద్రాబాదు వెళ్ళబోతున్నాము. చాలా విశాలమైనరాష్ట్రం అవుతోంది. మనం రాష్ట్రంలో ఒక మూలగానున్న చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలకు, మంత్రులు తరుచు రావడానికి, జిల్లా పరిపాలనా వ్యవహారాలు సక్రమమైన మార్గంలో నడవడానికి వీలులేక పోతున్నారు. ఇప్పుడే చాలా బాధపడుతూ వెనుకబడినటువంటి ప్రదేశాలు బాగుపడాలంటే పరిపాలనా విధానంలో ఒక నూతనమార్గాన్ని ఏర్పర్చాలి. అట్లా ఏర్పర్చవలసినదిగా ముఖ్య మంత్రిగారిని అధ్యక్షుల ద్వారా కోరుకొంటున్నాను.

జిల్లా బోర్డులలో ఆర్థికస్థితి బాగాలేదు. జిల్లాలలో విద్య, రహదారీ విషయాలను చూచుటకు జిల్లా కౌన్సిల్సు ఉన్నాయి కాని వాటి ఆర్థికస్థితి సరిగాలేనందు వల్ల జిల్లాలోని పరిపాలన కుంటువడుతోంది. ఇదివరకు అనేక లక్షలు ఖర్చుచేసి

Sri D. Ramabrahmam] [29th September 1956

వేసిన రోడ్లన్నీ కూడా నాశనమైపోతున్నాయి. వాటిని బాగుచేసుకోవాలంటే జిల్లాలో ఎక్కువ డబ్బు కావాలి. అంటే జిల్లాబోర్డుల ఆర్థికస్థితి బాగుండాలి. జిల్లా బోర్డుల నన్నింటినీ రద్దుచేసి ఒక కౌన్సిలు నేర్పాటుచేసి ఆ జిల్లాలలోని అన్నిశాఖ లకూ కూడ ఒక Deputy Minister గారిని ఏర్పాటుచేసి వారి ద్వారా, జిల్లా కౌన్సిలు ద్వారా పరిపాలన నడిపించినట్లయితే జిల్లాలోని పరిస్థితులను సరిచేసుకో డానికి, పరిపాలన సక్రమంగా సాగడానికి అవకాశముంటుందని మనవిచేస్తున్నాను.

National Extension Schemes లో కొన్ని blocks ఉన్నాయి. ఆ blocks లేనటువంటి చోట local development schemes లో కొన్నిపనులు జరిగాయి. ఒకే area లో అన్నిపనులు ఒకేసారి తీసుకున్నందువల్ల ఇతర areas లోని పనులు సగంలో నిలిచిపోయాయి. పైగా జిల్లాకలెక్టర్లు మాకు grants లేవనిన్నీ ఆపనులు సాగడానికి వీలులేదని అక్కడక్కడ పనులు నిలిపివేస్తున్నారు. Block areas లేనటువంటి చోట్ల L. D. Schemes వల్ల జరిగిన కొద్దిపాటి పనిని పూర్తిచేసేందుకు ప్రభుత్వంవారు సరైన grant లు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఇదివరకు జమీం దారులు పశువుల మేతకొరకుగాను unreserve కొంత వదలిపెట్టి ఉన్నారు. ఇప్పుడు రైతులు Grow More Food scheme క్రింద ఆ unreserve నంతా కూడా సాగుచేశారు. అందువల్ల పశువులను మేపుకోఎటానికి గోసంపదను వృద్ధిచేయ టానికి వీలులేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇటువంటి అక్రమ సాగునంతా వెంటనే రద్దుపరచి ఇదివరకు జమీందారులు ఉన్న కాలంకంటె మన ప్రజా ప్రభుత్వం వచ్చినతరువాత చాల బాగుపడిందనే ఉత్సాహం రైతులలో కలిగే ట్లు జేయవలెనేకాని, జమిందారుల పాలనే బాగుందిఅనే అపోహ వారిలో కలుగకుండా చేయాలి. కాబట్టి అక్రమ సాగునంతా రద్దుచేయుటకు ఉత్తర్వులు చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేసుకొంటున్నాను.

ప్రస్తుతం Chemical manures ను free గా ఇస్తున్నారు. ప్రస్తుతం Chemical manure ను freeగా ఇచ్చేదానికంటె అడవిప్రాంతాలలోనివచ్చిఆకును, అది reserve అయినా, unreserve అయినాసరే, రైతులు free గా తెచ్చుకొనేదానికి permits ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నేను ఈబిల్లును బలపరుస్తున్నాను.

SRI SHEIK MOULA SAHEB :—అధ్యక్షా, ప్రధాన మంత్రి గారు తెచ్చిన ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి లోటును నివారించుటకు ఇన్ని తరహాలుగా ఈ లోటును భర్తీ చేయటానికి కృషి చేసినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. వారికి ఒక విషయం జ్ఞప్తికి తీసుకు రాదలచాను. గత బడ్జెటు సమావేశంలో ఈ ఉపన్యాసం ద్వారా ఈ లోటును

భర్తీ చేయుటకు కొన్ని సలహాలు ఇచ్చాను. Land revevue వల్ల వచ్చే 4 కోట్ల రూపాయలు గాక, ఇంకా 4 కోట్ల రూపాయలు అదనంగా వస్తుందని సలహా ఇచ్చినందుకు వారిచ్చిన జవాబు మరచినారేమోనని, మరవకుండా జ్ఞప్తిలో ఉంచుకోవాలని ప్రార్థిస్తూ ఈ సందేశం ఇస్తున్నాను. బ్రిటిష్ వాళ్ళ కాలంలో ఈ settlement అంతా ఒక్కసారిగా జరగ లేదు. అందు వలన Land Revenue fix చేయడంలో చాల చోట్లు ఉన్నాయి. ముందు మీరు ఈ Surcharge Bill ను వెంటనే pass చేయండి. రాబోయే Budget లోపల నీటి వనరులు, పంటలు అన్నీ దృష్టిలో పెట్టుకొని original settlement జరుపుతామని వాగ్దానం చేశారు. కాని ఈనాడు మరల రూపాయికి ఇంత అని పెంచడం చూస్తే చాల అక్రమంగా ఉన్నది. రాష్ట్రి మంతటా నీటి తీరువ ఒకేస్థాయిలో ఉన్నది. కొందరు ఆ నీటిని భూములకు వాడుకొని వరిపైరు పండించు కొంటున్నారు. కొన్ని చోట్ల నీటి వనరులు తక్కువై భూసారంలేక పంటలు పండక పోయినా 15 రూపాయిలు water tax చెల్లిస్తున్నారు. ఇంక వ్యత్యాసం ఎందుకుపెట్టాల్సివచ్చిందో తెలియడం లేదు. రూపాయకు 3 అణాలు అని పెంచినప్పటికీ, నీటివనరులు కలిగినచోట 10 రూపాయలకన్న తక్కువలేదు. కేవలం నీటి వనరులు లేనిచోట 15 రూపాయలు ఉన్నది. ఆ ప్రకారం చూస్తే దాదాపు 2 కోట్ల రూపాయల రాబడి ప్రభుత్వానికి తగ్గిందనే చెపుతున్నాను. రాబడిని ఇంకా పెంచడానికి కృషిచేయాలని వారికి నేను హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

ఈనాడు తోట భూముల విషయం తీసుకోండి. తోటలను సాగుచేయడానికి ఎంతో ఖర్చుపెట్టి బావులను త్రవ్వుకొని ఖాల్యాబిడ్డలతో సహా కష్టించి పనిచేసే టటువంటివారకి కూడా ఎకరానికి 10 రూపాయలచొప్పున మెట్ట శిస్తు విధించడం అన్యాయం. అట్టి పరిస్థితులలో మాగాణి భూములకు కూడా 10 రూపాయలలోపు శిస్తువిధించడం న్యాయమా, అన్యాయమా అనేవిషయం గమనించాలి. ఈ భూమి పన్నువిధింపులో చాలాలోట్లు ఉన్నాయి. నందికొండ area అని, ఆ area, ఈ area అని చెప్పి కొంత భూమిని ఎవరికీ సాగుకు ఇవ్వకుండా ఖాళీగా ఉంచుతున్నారు. దానిని కూడా సాగుకు ఇచ్చినట్లయితే సుమారు 50 లక్షల రూపాయల రాబడి వస్తుందని ఆశిస్తున్నాను. అది సాగుకు ఇచ్చిన తరువాత అది అభివృద్ధి చెందినా, లేక పట్టాలివ్వాలన్నా దానిపైన market value అట్లాచేస్తే నందికొండ area క్రింద 2 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేశారు. వాటికి ఖరీదు ఇచ్చినా కొంత డబ్బు వస్తుంది. కాబట్టి వాటివల్ల రాబడివస్తుంది. ఆ భూములు బాగుపడడానికి కూడా అవకాశం ఉంటుంది. దానికి సరైన నీటివనరులనుకూడా చేకూర్చినట్లయితే betterment tax కూడా రాబట్టుకోవచ్చు. కాబట్టి బంజర్లవల్ల భూమిపన్ను, market value మాత్రమే గాకుండా betterment tax కూడా వసూలుచేయవచ్చు.

ఇన్ని విధాల ఆదాయం వచ్చే మార్గాలు ఉంటే అవి కాళీగా ఎందుకు ఉంచాలో అర్థంకాకుండా ఉన్నది.

ఈనాము రైతాంగానికి అనేక సౌకర్యాలు కలుగచేశాము. బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీలలో అప్పులు ఇచ్చాము. భూసంస్కరణలు జరపకుండా వాళ్ళ భూములను వాళ్ళకే ఇచ్చి బాగుపడమన్నారు. ఎందువల్లనంటే ఇదివరకు రేషన్ కాలంలో ఇతర దేశాలనుంచి ధాన్యం తెప్పించుకోవలసివచ్చింది. గనుక రైతులు తాము పండించుటకు తినేదే కాకుండా ఆంధ్రరాష్ట్రంలో ఉండేటటువంటి బీద ప్రజానీకాని కందరకు supply చేస్తూఉంటారు. గనుక వాళ్లకే priority ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ప్రతిదాంట్లోను రైతుకు సౌకర్యాలు కలుగజేసి నప్పటికి, ఈ నాడు భూస్వాములు అవన్నీ మరచి, విపరీతంగా ధరలు పెంచి బీద ప్రజానీకానికి తిండి, గుడ్డ లేకుండా మాడ్చే ప్రయత్నం చేస్తున్నారు. బీద ప్రజల పోరాటంతోనే స్వరాజ్యం వచ్చింది. జమీందారులు దిగిపోయినారు. జాగీరుదారులు, ఈనాందారులు అందరూపోయారు. కాబట్టి బీదప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి సహాయం చేయవలసి ఉన్నది.

Government areas లో Estate Forest లు, Reserve Forest లు పంచాయతీ Forest లు ఉన్నాయి. అవి ఆ గ్రామాలలో ఏ basis మీద ఎంత వి స్తీర్ణానికి reserve పెట్టాము అనేది ఆలోచనలేకుండా, ప్రక్కన ఉన్న Estate గ్రామాలలో అంతా reserve అని చెప్పి నిర్బంధించడం జరుగుతుంది. మేము ఎన్ని దఫాలు చెప్పినా ఆలోచిస్తున్నాము, దీనికే చాలా కష్టాలున్నాయి, ఇది ఉన్నది అది ఉన్నది అంటారు. Government Village లో Panchayat Forest, Reserve Forest అని ఉన్నప్పుడు, ఆ పద్ధతిమీద ప్రక్కన ఉన్న జమీందారీ, గ్రామంలో ఏర్పాటుచేయడానికి ఏమంత పెద్ద కష్టమో అర్థంకాకుండా ఉన్నది. దీనివల్ల Forest Department వాళ్లకు ఎక్కువ అధికారాలు ఇచ్చి ప్రజలమీద దోపిడిచేయడానికి అవకాశం కలిగించినట్లు అవుతోంది. ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారు. కాబట్టి ఇటువంటి కష్టాలన్నీ లేకుండా నివారిస్తారని ఆశిస్తున్నాము.

ద్వితీయ ప్రణాళిక ప్రథమసంవత్సరంలో వెనుకపడ్డ ప్రాంతాలకు, నీటి వసరులు లేని ప్రాంతాలకు priority ఇవ్వాలని కోరుతున్నాను. Electricity ఉన్న చోట, తారురోడ్లు, ట్రంకురోడ్లు, హైస్కూళ్లు, కొళాయిలద్వారా నీటి supply, మాగాణిభూములు ఇవన్నీ ఉన్నప్పటికీ, వాళ్లు మాకు ఇంకా కావాలని అంటుంటే వాళ్లకే ఇస్తున్నారు. ఇందుకేనా ఇండియాప్రభుత్వం ప్రణాళికలను పెట్టింది? దేశ

దరిద్రంపోయి ప్రతిపల్లెటూరు అభివృద్ధిచెంది, కలకలలాడుతూ ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రణాళికలను ఏర్పాటుచేస్తే, వాటిని వెనుకపడ్డ ప్రాంతాలకు ఇవ్వడంలేదు. ఇప్పటికి 1½ సంవత్సరంనుంచి చెపుతున్నాను. మాతాలూకాల్లో త్రాగటానికి నీళ్లు లేవని, బావులలో నీళ్లు లేవని కరువు అని 16,500 రూపాయలు relief grant క్రింద ఖర్చుపెట్టి Private బావులలోనైనా నీటి వనరులుచేకూర్చాలన్నాము. కాని ఆ డబ్బు ఖర్చుపెట్టలేదు. దేవుని దయవల్ల మాకు త్రాగడానికి నీళ్లు వచ్చాయి. అటువంటిచోట ఇకమీదనైన చేదుబావులు త్రవ్వించటానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చెరువులలో నీళ్లులేవు. తెగిపోయిన గండ్లు బిగించమని చెపితే, క్రిందికి పైకి కాగితాలు పోవడం కలెక్టరుగారు report పంపబడే సమయంలో record దొంగిలించబడడం, ఈ department లలోఉన్న ఉద్యోగుల లోభము, వీటన్నిటిని ప్రభుత్వము గుర్తుకు తెచ్చుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

SRI B. APPA RAO :—అధ్యక్షా, నిన్నటిదినమున యీ డిమాండుమీద చాలా విపులముగా చర్చ జరిగింది. అయినప్పటికినీ యిప్పుడు—

Mr. SPEAKER :—ఇప్పుడు మనము యిస్తున్న గ్రాంట్సును గురించి మాట్లాడండి. మిగతా విషయాలను గురించి మాట్లాడకము మానివేయండి. అవి ఎట్లా వినియోగించడమువేది ప్రభుత్వమునకు బోధపరచండి.

SRI B. APPA RAO :—ప్రతిపక్షములో ఉన్న మిత్రులు కాంగ్రెసు పార్టీలో ఉన్నటువంటి విభేదాలు ఎత్తి చూపించారు. ఈ సందర్భములో నేను ఒక్క విషయము మాత్రము వారికి మనవిచేయ దలచాను. కాంగ్రెసులోఉన్న గొప్ప విశిష్టతఅదే. కాంగ్రెసుపార్టీలో అన్నిభావాలు కలవారు ఉండటానికి—

Mr. SPEAKER :—ఇప్పుడు యీ బడ్జటునుగురించి మాట్లాడండి. అంతేకాని పార్టీ Composition ను గురించి యిక్కడ ఎందుకండి ?

SRI B. APPA RAO .—అవకాశము ఉన్నది. కాని బహిరంగముగా తప్పులు చేసినప్పటికినీ, ఉన్న అవకాశాన్ని యిప్పటికైనా వారు గుర్తించి His Master's Voice records గా ఉండకుండా వచ్చి వారు కాంగ్రెసు పార్టీలో చేరుతారని ఆశిస్తున్నాను. కాంగ్రెసును అభ్యుదయకరంగా చేస్తారని అనుకుంటున్నాను.

Mr. SPEAKER :—Let there be no propaganda here. Let us confine ourselves to the Budget discussion.

SRI B. APPA RAO :—ఇకపోతే పరిపాలన విషయములో కొన్ని విషయాలు చెప్పవలసి యున్నది. ఒక్క విషయము మాత్రము నాకు స్పష్టముగా బోధపడుతున్నది. అభ్యుదయ పంథాలో ఆలోచిస్తే మన ముఖ్య మంత్రిగారు విద్యాశాఖలో ఎంతగా రాణించారో ఆర్థిక శాఖలో వారుఅంతగా రాణించ లేదనే నా అభిప్రాయము. వారు మంత్రి వర్గములో కూర్చుని వేసేటటువంటి పన్నులు మాత్రము విచక్షణారహితము. ప్లానింగు దశను Socialistic సమాజస్థాపన కనుగుణముగా లేవనే నా అభిప్రాయము. ఈ రెండు శాఖాలను పోల్చి చూస్తే ఒక్క విద్యాశాఖ విషయములో ఎంత కఠిన హృదయుడైనా సరే ఆయన సమర్థించక తప్పదు అందుకు ఆయనను ప్రశంసించకనూ తప్పదు. మనము అనవచ్చు. ఒక పర్యాయము వారు చెప్పారు. ఏమని అంటే, తండ్రి అప్పుచేసి పిల్లల మీద అదితీర్చమని విడిచి పెట్టడమనేది సత్యమైన పని కాదని అన్నారు. ఆ భావముతో నేను ఏకీభవిస్తున్నాను. కాని ఆచరణలో మాత్రము వారు అనుసరిస్తున్న విధానాలు, భావాలు, ఆశయాలు పూర్తిచేసుకోవటానికి కాంగ్రెసు పార్టీ తలపెట్టిన సోషలిస్టు సమాజ స్థాపన కనుగుణమైనటువంటి taxation కాదని చెప్పుటకు మాత్రము మేము ఏకీభవించ లేము. అది యింకా conservative పంథాలోనే ఉన్నదని చెప్పక తప్పదు.

రెండవది. అధ్యక్షులవారు నా కిచ్చిన అయిదు నిమిషముల టైములోపల నేను మరొక విషయమును ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకొని రావలసి యున్నది. ఇది అభియోగమని కాని, అన్యాయమని కాని, లేక ఆరోపణ అని కాని వారు భావించరని నేను నమ్ముతున్నాను. నేను ఒక్క విషయము చెప్పదలచాను. వెనుకబడిన ప్రాంతముల విషయములో ముఖ్యంగా జమీందారీ ప్రాంతాలలో Irrigation కు సంబంధించిన విషయములు కొన్ని ఉన్నవి. కాని వారికి అందులోకొన్ని ఇబ్బందులు ఉంటేఉండవచ్చు. లేవనిచెప్పను.ఇప్పుడు నందికొండ ప్రాజెక్టు కావాలని, గోదావరిమీద రామపాదసాగర్ ప్రాజెక్టు కావాలని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు కావాలని, వాటి అభివృద్ధికిఅని ఆశయపూర్వకముగా మనము ఎంతో ఆందోళనచేస్తూ, వాటిని సాధించటానికి అందరమూ కలసి గాంధీయ సమస్యగా భావించుకున్నప్పటికినీ, ఆయా గ్రామాలలో ఉన్నటువంటివారికి, ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి, రైతాంగముమీద ఆధారపడి జీవిస్తున్న వారిమీద పన్ను వేసినప్పటికినీ, వారు పన్ను నిర్వర్తించక తప్పదు. వారికి ఉన్న అసంతృప్తి మాత్రము తీవ్రంగా ఉంటుంది. అది గుర్తించాలి. అది ప్రజాస్వామికములోని ప్రధానలక్ష్యము అని భావించిపెట్టుకోకపోతే, ఆయా ప్రాంతాలలో మనకు కావలసిన సహకారము రాదు. ప్రభుత్వము చేస్తున్న పనులు ప్రశంసించరు అనేది గుర్తుంచుకుని, ఆయా యిబ్బందులు అధిగమించి, ముఖ్యంగా జమీందారీ ప్రాంతాలలో మైనరు

irrigation ప్రాజెక్టులకు అవకాశము యిచ్చి ముందుకు తీసుకునిరావలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఎంతైనాఉన్నది. ఈనాడు బహిరంగముగా ఒక సూచన మాత్రం నేను యీ విషయములో చేయక తప్పదు. మీకు ధైర్యము ఉంటే ఒకసారి బహిరంగపు enquiry చేయించమని కోరుతున్నాను. Irrigation Department లో యీనాడు జరుగుతున్న corruption, contractors ద్వారా జరుగుతున్న అక్రమ లాభాలను, అన్యాయములను అన్నింటినీ సరిచేయవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఉన్నది. ఒకసారి enquiry చేయించి, అక్కడక్కడ ఎంతెంత డబ్బు యీ contractors కాజేస్తున్నారో, దానికి Departmental Engineers Contractors కు ఎంత వత్తాసి యిస్తున్నారో deep గా enquiry చేయించ వలసిన బాధ్యత ప్రభుత్వానికి, Cabinet కు ఉన్నది. ఈ విషయాలన్నియు మేము యీ శాసనసభా సమావేశములో ప్రభుత్వ దృష్టి తీసుకొనివచ్చి చెప్పగలమే కాని, అధికారములో ఉన్న వ్యక్తులను మేము స్వయముగా ఎదిరించ బోతున్నాము. ప్రభుత్వము ఈ విషయములు గుర్తించి వారిపైన తగు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. దీనిలో ఇంకొక విషయమున్నది. ఈ ఇంజనీర్లుకూడ అవకాశమును చేజిక్కించుకని, వారికి లాభదాయకముగా ఉన్న ప్రాజెక్టుపనులు చేబట్టి, వీలు లేనటువంటిచోట్లలో వదిలివేస్తూ వారికి ఎక్కడెక్కడైతే లాభదాయకమైన అవకాశములను ప్రోత్సహించుచున్నారో అలాంటి పనులకొరకు స్కీములను శాంక్షను చేస్తున్నారని ప్రభుత్వము గుర్తించకపోవడము శోచనీయము. ఒకటి రెండు గ్రామాలలో రెండు మైనరుపనులు చేయమని చెప్పి, ఆ తాలూకాకు సంబంధించినవి ప్రభుత్వము శాంక్షను చేస్తే, ఎక్కువ అవకాశము ఉన్నచోట్లలోనే Contractors కు ఎక్కువ percentage యివ్వటానికి ప్రభుత్వమును మభ్యపరచి రిపోర్టులు పంపుతున్నారేగాని, వీరు వ్రాసిపంపే రిపోర్టులు సవ్యమైనవి కానేకావు. ప్రభుత్వమునకు లాభసాటిస్కీములు పంపరు. Contractors ద్వారా లాభించేవి పంపడము జరుగుతున్నది. కాబట్టి యీ విషయములుఅన్నీ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకుని department లో జరుగుతున్న corruption ను అరికట్టించినవాడే ప్రజలచేత ప్రభుత్వము ప్రశంసింపబడగలదు. ఈ అవకాశము యిచ్చినందులకు అధ్యక్షులవారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

SRI S. KASI REDDI:— అధ్యక్షా, ప్రభుత్వమువారు దేశములో సోషలిస్టు సమాజ స్థాపనకు పూనుకుంటున్నామని చెబుతున్నారు. అందుకనే యీనాడు పంచవర్ష ప్రణాళిక అమలులోనికి వచ్చింది. అయితే దీనిని అమలు పరచేటప్పుడు ప్రజలక్షేమం దృష్టిలోపెట్టుకుని ప్రణాళికను అమలులోనికి తెస్తే, ప్రజలు భరించ గలరా, లేదా అనే విచక్షణ లేకుండా విపరీతమైన పన్నులు వేయటానికి ప్రభుత్వము పూనుకుంటున్నది. ఈ విధముగా పన్నులు వేయడమే కాకుండా నోట్లు

Sri S. Kasi Reddi] [29th September 1956

ముమ్మరంగా ఉండే ప్రారంభదశలోనే, ధాన్యపుధరలు విపరీతంగా పెరిగిపోయిన వనే సంగతి ప్రభుత్వము గుర్తించవలసి ఉన్నది. పన్నులు వేయటానికి ఒకవైపున ధరలు పెరిగిపోతూన్నప్పటికినీ, ప్రభుత్వము ఎంత ఆతురతతోనో ముందుకు వచ్చినప్పుడు, ఇరుపక్షములవారు కూడ ఎన్నివిధాలా చెప్పినప్పటికినీ పాటించకుండా, యిదుగో, అదుగో అని చౌకడిపోలు తెరవబోతున్నామని చెప్పడమేకావి, అవి తెరవకుండా వాయిదావేస్తూ పోవడము కన్పిస్తున్నది. కాని యింతవరకూ ఆ డిపోలు బైటికిరాలేదు. ఈ సంవత్సరము రాబోయే పంటధాన్యము సుమారు 1½ మాసములలో రాబోతుంటే, యిన్నాళ్లుగా డిపోలు open చేయటానికి వాయిదా వేస్తూవచ్చి, తిరిగి యీనాడు యిదుగో పంట వచ్చిందిగదా, డిపోలు అక్కరలేదుఅని చెప్పేపరిస్థితి ప్రభుత్వమునకు వచ్చిందిఅంటే, అందులో ఆశ్చర్యపడ వలసిన పనిలేదు. అందువల్ల ప్రభుత్వము యిలాంటి విధానములను విడనాడినప్పుడే ప్రజలు ఉత్సాహముతో ముందుకు రాగలరేకాని, ఒకవైపున పన్నులు ప్రజలపైన పడుతూంటే, తిండిగింజలు అనేకచోట్లలో నిలవ ఉన్నప్పటికినీ, చౌక డిపోలు open చేయకపోవడము చాలా విచారకరముగా ఉన్నది.

ఇకపోతే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచటానికి పూనుకుంటున్నామని ప్రభుత్వము చెబుతున్నది. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో అనేక వెనుకబడిన ప్రాంతాలు రెండుమూడు చోట్లలో తప్ప చాలా యున్నవి. వాటిని అభివృద్ధిచేయటానికి Local Development Works ప్రభుత్వము ప్రవేశపెట్టుచున్నది. ఈ పనులు మంచివేకానీ ఆ ప్రాంతపు ప్రజలు వాటియొక్క ప్రయోజనములు పొందలేకపోతున్నారు. కారణమేమిటంటే, ప్రభుత్వము సగము, ప్రజలు సగము ఆ పనులనుగురించిన ఖర్చును భరించాలని అంటున్నారు ఈ ఖర్చు వాళ్లు భరించలేక పోతున్నారు. ఈ విషయము ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తేవడమయింది. వాటి ప్రయోజనము ప్రజలకు అందేటట్లు ప్రభుత్వము నూతన విధానము అవలంబించవలసి ఉంటుంది. ఇదేవిధముగా వెనుకబడిన ప్రాంతాలలో ప్రభుత్వము తలపెట్టిన పెద్ద పెద్ద ప్రాజెక్టుల ప్రయోజనమును ఏనాటికీ ప్రజలు పొందలేనిచోట్లు అనేకము ఉన్నవి. ఈవిధముగా చేస్తే, రాబోవు పది సంవత్సరాలకైనా ఆ ప్రాంతాలవారు కొంత కాకపోయినా కొంత అయినా ప్రయోజనము పొందలేరు. ముందుకు పోలేరు. ప్రజలు ఆ ప్రాంతాలలో చాలా పేదవారైనందున యిప్పటికే చాలా బాధపడుతున్నారు. కొద్దికొద్దిగానైనా అభివృద్ధి చేయటానికి ప్రభుత్వము కృషిచేయాలంటున్నాను. అందువల్ల ప్రభుత్వము ప్రస్తుతము అవలంబించే విధానములు మార్చుకొని ఆవెనుకబడిన ప్రాంతపు ప్రజల అభివృద్ధికొరకు తోడ్పడాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వ విధానములు Socialist సమాజస్థాపనకు దారితీసేవి కాదని గట్టిగా నమ్మ

మని అంటున్నాను. ఈ విధంగాచేస్తే అది సాధ్యము కానేకాదు. హరిజనులు అందరికంటె వెనుకబడినవారని అందరికీతెలుసు. ప్రభుత్వానికికూడా తెలుసును. ఇక వెనుకబడిన ప్రాంతపు హరిజనులు యెంత వెనుకబడిఉన్నారో గుర్తించాలి. వాళ్లకు యిళ్లస్థలాలు యివ్వడములో ఒకపెద్దరభస యిప్పటికే అయింది. ముఖ్యంగా మా తాలూకావిషయము తీసుకుంటే యిప్పటికి అయిదు సంవత్సరాలుగా ఆ ప్రాంతపు హరిజనులకు యిళ్లస్థలాలు సేకరించి యివ్వటానికి ప్రభుత్వము ఏవిధము కృషి చేసిందో చెప్పండి. ఇంతవరకు యీ హరిజనుల యిళ్ల సమస్య ప్రభుత్వము ఎందువల్ల పరిష్కరించలేక పోయిందో గుర్తించవలసి ఉన్నది. మా ప్రాంతాలలో వ్యవసాయము బావులక్రింద సాగిస్తున్నారు. నీరుతోడి పొలాలకు పారించుట చాలా దుర్లభముగాఉంటున్నది. ఈ విధానమువల్ల రైతులకు పండే పంటలు గిట్టడములేదు. కూలిరేట్లు హెచ్చుఅయినవి. ఆదాయము చాలడములేదు. అలాంటి సందర్భములో విద్యుచ్ఛక్తి సరఫరా చేయిస్తే, కొంతవరకు economical గా వ్యవసాయము సాగించవచ్చును. అప్పుడు కొంతవరకైనా గిట్టుబాటు కావటానికి అవకాశము ఏర్పడుతుంది. వ్యవసాయమునకు గూడ ఎక్కువతోడ్పాటు కాగలదు. ఇప్పటికి ఎన్నోసార్లు మా జిల్లా ప్రతినిధులు విద్యుచ్ఛక్తి సరఫరాను గురించి ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికినీ, యింతవరకు దానిసంగతే ప్రభుత్వము ఎత్తుకోలేదు.

ప్రభుత్వ డిపార్టుమెంటులలో **administration** కు సంబంధించినంతవరకు చూస్తే **corruption nepotism** ఎక్కువగా బయలుదేరింది. దీనిని అరికట్టింపజేయాలి. ఈ విషయము ప్రభుత్వము దృష్టికి ఎన్నోసార్లు తేవడమయింది. ఇవి అరికట్టించటానికి ప్రభుత్వము ఏమిచర్యలు తీసుకుంటున్నదో తెలియజేయలేదు. దానివల్ల ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. పేదవాళ్ళ గొడవ పట్టించుకోవడమేలేదు. ప్రభుత్వములో **influence** ఉన్నవారే ఎక్కువ ప్రయోజనములు పొందడము జరుగుతున్నదికాని, పేదవాళ్ళ సంగతి పట్టించుకున్నవారు లేరు. శాసనసభ్యులు యిప్పటికి అనేక సలహాలు చేశారు. వాటిని ప్రభుత్వము పాటించినట్లు కనబడదు. అవి అన్నీ ఒక్కసారిగా పరిష్కరించివేయడము ప్రభుత్వానికి సాధ్యము కాకపోవచ్చు. కొద్దికొద్దిగానైనను ప్రభుత్వము వాటిని పాటించి అమలుజరుపవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయములో ప్రభుత్వము తలపెట్టిన సాధనములు ఏమిటో చెప్పండి. అటు శాసనసభ్యుల సలహాలు పాటించినట్లుగాని, యిటు ప్రభుత్వము చేస్తున్న మార్పులుగాని, ఏవీ కన్పించవు. ఇంకా పాతపద్ధతులనే ప్రభుత్వము అవలంబించడము కనబడుతున్నది. ప్రభుత్వము యిప్పటికైనా పేదప్రజలయందు శ్రద్ధ తీసుకుని తగు చర్యలు తీసుకుంటుందని, నేను చెప్పిన విషయాలు అన్నీ గమనించెదరని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

[29th September 1956

THE HON. Dr. B. GOPALA REDDI :—అధ్యక్షా, మరల ఈనాడు ఈ Appropriation Bill మీద ఇన్ని ఉపన్యాసాలు జరుగునని నేను ఆశించి యుండలేదు. అయినప్పటికినీ, చాలా వెనుక బడిన ప్రాంతాలు, జమీందారి ప్రాంతాలు గురించి, అక్కడ ఉన్నటువంటి ప్రజల కష్టాలు గురించి చెప్పుకొనే అవకాశము వచ్చినందుకు చాలా సంతోషము. అయితే కాశిరెడ్డిగారు ఈ దినము ఇంతకు ముందుకంటే ఉత్తమముగా మాట్లాడారు. వెనుకబడిన తాలూకాల విషయము వారు చక్కగా మాట్లాడినారు. అందుకు వారిని హృదయ పూర్వకముగా అభినందిస్తున్నాను. కాని ప్రభుత్వానికి ఉన్నటువంటి ఇబ్బందులు మరల నేను కూడ చెప్పవలసి యుంటుంది. వారి ఇబ్బందులను వారు చెప్పినప్పుడు, నా ఇబ్బందులను నేను చెప్పక పోవడం న్యాయం కాదు. ఇప్పుడు అప్పారావుగారు, నన్ను గురించి చెప్పుతూ, "విద్యాశాఖ మంత్రిగా వారిని అభినందిస్తున్నాను. కాని ఆర్థిక శాఖ మంత్రిగా అభినందించ లేక పోతున్నాను" అని అన్నారు; ఎందుకంటే పన్నులు వేస్తున్నాము కాబట్టి, పన్నులు వేయకుంటే ఈ deficit ను మనము ఇట్లనే పెంచుకొంటూపోతూ ఉంటే అది న్యాయం కాదు; తరువాత తరములవారికి అది అన్యాయమైనటువంటి విషయము అనేది కూడ వారు ఉల్లేఖించినారు. ఈనాడు ఎన్ని పన్నులు వేసుకొన్నప్పటికీ; ఈ సంవత్సరం మరల మూడు కోట్లకు, ఇంక పైగానే deficit వస్తుందేమో అనే భయము ఉన్నది. ఆంధ్ర రాష్ట్రము వచ్చి మూడు సంవత్సరాలైనప్పటికి కూడ, ఇంతవరకు ఈ లోటు తీర్చలేకుండా పోతున్నాము అనే అపవాదుతో హైదరాబాదుకు పోవడం కూడ న్యాయంకాదు. ఒక వేళ ఇప్పుడు చేసుకోలేనప్పటికి, ద్విగుణీ కృతమైనటువంటి ఉత్సాహంతో మనం deficit లేకుండా చేసుకొంటాము అనేటటువంటి దీక్ష మన శాసనసభ్యు లందరు కూడ వహించ వలసియున్నది. కాని ఈ ఋణబాధంతా మన తరువాత వచ్చేటటువంటి సంతతివారికి ఇచ్చి పోతాము. అనేటటు వంటి మాట కాకుండ, మనకు ఎంత ఆదాయము ఉన్నదో, ఆ ఆదాయములోనే మనము ఖర్చు పెట్టుకొంటున్నాము అనే మాదిరిగా మనము చెప్పుకోవలసిన అవసరమున్నది. ఇప్పుడు ఎన్ని పన్నులు వేసినప్పటికి కూడ, వచ్చే ఆదాయము తక్కువగానే ఉంటున్నది, ఏదో కాగితాల మీద మనం బిల్లులు pass చేసుకొంటు న్నామే గాని, మన అంచనాల ప్రకారంగా yields రావడంలేదు. అందువల్ల ఇదంతా మనము పునరాలోచించుకొని మన యొక్క ఆర్థిక స్థోమతను ఎక్కువ చేసుకో వలసిన అవసరము కూడ ఉన్నది.

ఇక చెరువుల విషయంలో, వెనుకబడిన ప్రాంతాలలో ఇప్పుడిప్పుడే కొంత పని జరుగుతూ ఉన్నది. ఏమిపనీ జరగడంలేదు అని చెప్పడం న్యాయంకాదు. National Extension Schemes ఇప్పుడిప్పుడే అక్కడ విస్తారంగా జరుగుతున్నాయి.

అందువల్ల అవన్నీకూడ మనము గమనించుకోవలసి యున్నది. ఇక వెనుకబడిన ప్రాంతాలలో వెనుకబడిన హరిజనులగురించి చెబుతూ వారికి house sites ఇవ్వడం లేదు అని చెప్పుతున్నారు. అది వాస్తవమే. కాని ఈనాడు ఒక్క హరిజనులకు గృహవసతి, ఇళ్ళస్థలాలు ఇవ్వడంకోసమే దాదాపు ఆరుకోట్ల రూపాయలు అవుతుంది. కాబట్టి ఇవన్నీకూడ క్రమేణా సాధించుకోవలసి యున్నది. ఇదేకాదు. ఏ విషయము చూచినప్పటికీ అవసరంగానే కన్పడుతుంది. Drinking water facilities గాని, హరిజనులకు నివాస స్థలాలుగాని medical facilities గాని చిన్నచిన్న చెరువులకు మరమ్మతుల విషయంగాని, ఏది ఎత్తుకొన్నా అది అవసరంగానే కన్పడుతూ ఉంటుంది. కాని ఆయా అవసరాలకు తగినంత ఆర్థికస్థోమత మనకు లేకపోవడం అనేది కొంతవరకు అంతరాయముగా ఏర్పడు తున్నది. ఏమైనప్పటికీ, ముమ్ముందు ఈ ప్రయత్నం ఇంకా ఉత్సాహంతో జరుగు తుందని నేను ఆశిస్తున్నాను. ఇక మౌలానాసాహేబ్‌గారు వారి సందేశాన్ని ఇచ్చినందుకు చాలా సంతోషము. నాలుగుకోట్లు వచ్చేటటువంటి మహామంత్రాన్ని వారు నేర్పించినారు. చాలా సంతోషం. అంత సులభంగా నాలుగుకోట్లు వచ్చే పద్ధతిఉంటే ఫరవాలేదు. కాని వారు ధైర్యంగా ఒకమాట చెప్పినారు. ఈనాడు రూపాయికి మూడు అణాలు నీటితీరువా ఎక్కువ చేస్తున్నారు కదా, నందికొండ వగైరా ప్రాంతాలలో ఎకరాకు 15 రూపాయలైతే, గోదావరి, కృష్ణా, పెన్నానదీ ప్రాంతాలలో 6, 7 రూపాయలు మాత్రమే నీటితీరువా వసూలు చేస్తున్నారు. గనుక అక్కడకూడ 15 రూపాయలు చేయవలసిందనే మాటగా వారు చెప్పినారు. అది రాజగోపాల నాయుడుగారు ఒప్పుకోక పోయినప్పటికి, అది విచారించవలసిన విషయమే. కాని వెంటనే ఆ విధంగా చేయడానికి వీలులేదు. ఒకేసారిగా ఆరు రూపాయలనుంచి 15 రూపాయలుచేస్తే అది ఒక విప్లవంగా రైతులోకములో తయారవుతుందనేది కూడా ఆలోచించవలసి యున్నది. కనుక ఇది ఒక దీర్ఘకాల పథకంగా వేసుకోవలసియుంటుంది. అక్కడ ప్రజలకు ఏదైనా పని చూపించి నీటి తీరువా ఎక్కువ చేస్తే బాగుంటుందని ముఖ్యంగా గోదావరి జిల్లావారు చెప్పుతున్నారు. అందువల్ల ఈ విషయాలన్నీ ఆలోచించవలసి యుంటుంది. హైదరాబాదులో కూడ యీ నీటి తీరువా ఇక్కడకన్నా ఎక్కువగా ఉన్నది. కొత్తగా వచ్చేటటువంటి ప్రాజెక్టులకు కూడ ఎక్కువగా ఉన్నది. ఇవన్నీ ఆలోచించవలసియున్నది. ఇక బంజర్ల విషయం మౌలానాసాహేబ్‌గారు చెప్పారు. ఇప్పటికే project affected lands అన్నీ కూడ అమ్మితే కొన్నిలక్షల రూపాయలు వస్తుందని ఒక అంచనా వేసుకొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద గాని, ఇంకెక్కడైవా గాని Government భూములను market value కు ఇచ్చి అమ్ముకొన్నప్పటికీ,

Dr. B. Gopala Reddi] [28th September 1956

కొంత ద్రవ్యం వస్తుంది. ఆ ప్రాజెక్టుల return తీసుకొనేటప్పుడు అదికూడ ఆలోచిస్తున్నారు. కాబట్టి ఆ విషయంలో కూడ గవర్నమెంటు ఆలోచిస్తున్నది. ఇక ఆహారపదార్థాల ధరలు ఎక్కువ ఉన్నాయని చెప్పినారు. ఆ ధరలు ముందుకు కొంచెము తగ్గుముఖం చూపిస్తున్నాయి. ఈ లోపలనే fair price shops అక్కడక్కడ పెట్టడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. అందువల్ల, ఆక్షేపణలు ఏమీలేకుండా ఈ Supplementary Demands ను pass చేయవలసిందని నేను మరల అందరిని కోరుతున్నాను.

Mr. SPEAKER :—The question is :

"That the Andhra Appropriation (No. 3) Bill, 1956, be taken into consideration at once."

The motion was carried.

Clause 2 with the Schedule was put and carried

Clause 1 with the Preamble was put and carried.

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir I move :

"That the Bill be passed into law."

Mr. SPEAKER :—The question is :

"That the Bill be passed into law.

The motion was carried and the Bill was passed into law.

V MESSAGE FROM THE GOVERNOR

Mr. SPEAKER :—I have to announce to the House that the following message dated 26-9-56 has been received from the Governor of Andhra :

"In pursuance of Article 207 Clause 1, of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Andhra Legislative Assembly of the Andra Inams (Abolition and Conversion into Roytwari) Bill, 1956, and in pursuance of clause 3 of the said article, I also recommend to that Assembly the consideration of the bill."

IV-(2) THE ANDHRA INAMS (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) BILL, 1956.

THE HON. SRI K. CHANDRAMOULI :—Mr. Speaker, Sir, I beg to introduce the Andhra Inams (Abolition and conversion into Ryotwari) Bill, 1956, and move that the Bill be referred to a Select Committee of this House.

As the Hon. Members are aware, the Government introduced a Bill called the Madras Estates Land (Andhra Amendment) Bill in the Legislative Assembly in December, 1955, for the amendment of section 3 (2) (d) of the Madras Estates Land Act with the object of enlarging the definition of 'estate' under that Act so as to cover certain marginal inams such as inam hamlets and inam khandrigas which had been held by the courts to be no 'estates'. The Bill was referred to a Select Committee which made certain recommendations in regard to the provisions of the Bill. The Government have carefully considered these recommendations and have decided that the scope of the above Bill should be restricted to inam hamlets and inam khandrigas in inam villages and that separate legislation should be undertaken with a view to converting other inams in inam villages as well as inams in ryotwari and zamindari villages into ryotwari tenure. The Government will be moving necessary amendments at the appropriate time to the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955, as modified by the Select Committee, with a view to restricting its application to inam hamlets and inam khandrigas to inam villages. The present bill provides for the conversion of all inam lands other than estates into ryotwari tenure.

The Bill provides that in the case of inam lands held by inamdars, other than religious, charitable and educational institutions, in inam villages, the tenant, if any, who was in occupation of the lands on the 7th January 1948 (i. e. the date on which the Madras Estates Land (Reducton of Rent) Act, 1947, came into force), but who was subsequently evicted by or at the instance of the inamdar, or in the absence of such tenant, the tenant, if any in occupation of the land on the date of commencement of the Act shall be entitled to a ryotwari patta in respect of two-thirds of the land in his occupation, on his surrendering the remaining one-third in favour of the inamdar. The inamdar will be entitled to a ryotwari patta in respect of the remaining one-third, such one-third share being deemed to be the compensation payable to the inamdar for the extinguishment of his rights in the two-thirds share of the land The inamdar will also be entitled to a ryotwari patta in respect of the land in his occupation on the date of commencement of the Act

provided that no tenant is entitled to a ryotwari patta thereto on the ground of his having been in occupation thereof on the 7th January, 1948. The Government are fully alive to the fact that it will be necessary to treat religious, charitable and educational institutions on a special footing in order to ensure the continued maintenance of these institutions. The Bill accordingly provides that in the case of inam lands held by such institutions in inam villages ryotwari patta will be granted to the institutions concerned. The tenants of such lands will however, be granted permanent rights of occupancy which will be both transferable and heritable, but they shall be liable to be evicted on grounds of non-payment of rent or misuse of the land. In the case of these lands also, tenants who were in occupation on the 7th January, 1948, but who have been subsequently evicted by or at the instance of the inamdar will be entitled to reinstatement.

As regards inams in ryotwari and zamindari villages which have always been considered to be on a par with ryotwari lands, the Bill provides for the grant of ryotwari pattas to the inamdars concerned.

I have confined myself to explaining the salient features of the egislation At the meetings of the Select Committee, there will be ample opportunity for a detailed discussion in regard to the various clauses of the Bill. I now request that the motion for reference to the Select Committee may be passed.

ఇంకొక విషయం మాత్రం మనవి చెయ్యవలసి ఉంది. మొదట introduce చేసినబిల్లుకు, ఈబిల్లుకు కొంచెము పరస్పర సంబంధములు ఉన్నవి. అటువంటి విషయాలు, conflicting గా ఉన్న ఇతర విషయాలు సెలక్టు కమిటీలో ఆలోచించి suitable amendments చేస్తే ప్రభుత్వం తరపున అంగీకరించడానికి అవకాశం ఉంటుందిఅని మాత్రము చెప్పుతున్నాను.

Mr. SPEAKER:— Motion moved:

"That the Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Bill, 1956, be referred to a Select Committee."

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా, ప్రభుత్వం వాదోపవాదాలు, చర్చలు, ఉపచర్చలు తరువాత ఇటువంటి విచారకరమైన రైతులకు నష్టకరమైన బిల్లును తీసుకువచ్చినందుకు నేను చాలావిచారిస్తున్నాను. చాలాకాలము నుంచి కాంగ్రెసుపార్టీ ప్రభుత్వములోనికి రాకముందునుంచీ జమీందార్లు, ఇనాందార్లు, మధ్యవర్తులులేకుండా రైతుకు భూమిమీద హక్కులు కలుగచెయ్య

వలెనని ఆందోళన జరుగుతూ ఉన్నది. జమీందారీల రద్దు తరువాత ఇనాముల విషయములో రైతు ప్రతినిధులు ఆందోళన చేస్తూ వచ్చారు. ఈ బిల్లులో కేవలము ఇనాందార్ల సమస్యయేకాకుండా, భూ సంస్కరణలు, భూమి శిస్తులు మొదలైన విషయములకు సంబంధం ఉన్నది. ప్రభుత్వం ఈ బిల్లును ఈ విధముగా తీసుకువచ్చినందుకు నాకు ఆశ్చర్యము లేదు. మన అసెంబ్లీలో కౌలుదారీ చట్టము అంగీకరించినాము. దానికి అనుగుణ్యాముగా వేరుచట్టము వస్తున్నది. దానివల్ల రైతుల హక్కులు కుంచింపబడుతున్నవి. ఇంతకుముందు మన రివెన్యూమంత్రిగారు ఈ అసెంబ్లీలోనే 1, 2 బిల్లులు ప్రవేశపెట్టేరు. వాటి విషయములో ప్రభుత్వ పక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు తీవ్రమైన విమర్శలు చేసినతరువాత అందరికీ సమ్మతమైన బిల్లును తీసుకువస్తామని ఇపుడు ఈ బిల్లును తీసుకువచ్చారు. Major Inams, Inam Estates అని నిర్ణయించిన తరువాత వాటిని రద్దుచేస్తే రైతులకు హక్కు కల్గుతుందా ? రద్దు చేసినపుడు నష్టపరిహారము ఏవిధముగా ఇవ్వవలెను అనేది ముఖ్యసమస్యగా పెట్టుకున్నారు. అంతేగాని ఇనాముల సమస్య ఏవిధముగా పరిష్కారము అగుతుందో ఆలోచించలేదు. ఇనాందార్లకు ఏవిధముగా ఎక్కువ ముట్టచెప్పడము అనే frame work లో ఉన్న ఈ బిల్లు తీసుకువచ్చేరు. రైతులకు హక్కులు ఏవిధముగా వస్తవి అనే ప్రయత్నము ప్రభుత్వమునకు లేనే లేదు. అందుచేతనే ఈ లోపభూయిష్టమైన బిల్లు తీసుకురావడము జరిగింది. 1936 ఇనాం ఆక్టులో భూమిమీద కుడివరం హక్కుగలవారికి భూమిమీద సర్వహక్కులు ఉన్నవని వాటికి rent reduction తీసుకువచ్చి జమీందారీల మాదిరిగా రద్దుపరచ వలెనని ఆందోళన జరిగిన విషయము అందరికి తెలుసును. చట్టము చరిత్రకూడా ఆమోదించిన విషయము. దానిలో బేధాభిప్రాయము లేదు.

రెండవ సమస్య (3), (2) (D) ఇనాముల నిర్వచనములో చాలా గందర గోళము, ఆందోళన. ఉన్నది కాబట్టి దీనిని వినియోగించుకొని ఇనాందార్లు కోర్టులకు వెళుతున్నారు. Clause 3 (2) (D) నిర్వచనము విస్తృతపరచి న్యాయము జరిగి రైతాంగమునకు ఏ విధముగా భూమిమీద హక్కులు కలుగ చెయ్యవలెనో అన్న విషయము దాటవేసి ఈనాడు తిరగతోడుతున్నారు. ఇది చాలా అన్యాయము శోచనీయమైన విషయము, అని మనవి చేస్తున్నాను. Cl. 3 (2) (D) క్రింద సగానికి తక్కువగాని వాటిని ఇనాములు కావని చెప్పినపుడు న్యాయం ఎలాగు జరుగుతుంది. భూమిరద్దు ceiling విషయంతో ఈ సమస్య వస్తుందని వెంకటరావుగారు సలహాఇచ్చారు. అంతేకాకుండా కంద్రికలు, శివార్లు, జమీందారీ ప్రాంతాలలో రైతువారీ ప్రాంతాలలో ఉన్నట్టిఇనాముల విషయంలో కూడా ఆందోళన జరుగుతున్నది. ఇవన్నీ కలగా పులగంచేసి రైతాంగానికి వంగ

నామాలుపెట్టి ఈ బిల్లును తయారుచేశారు. ఇనాందార్లకు ఈనాడు మూడవ వంతు ఇవ్వడానికి ఈ బిల్లు తీసుకొని వస్తున్నారు. What is the principle behind it. రైతుకు భూమిమీద సర్వ హక్కులు ఏర్పడినవని దున్ని బాగుచేసిన తరువాత ఈరోజున తహశీల్దారు వెళ్లి ఏ న్యాయము ప్రకారము ⅓ వంతు భూమిని ఇనాందారుకు ఇవ్వాలని చెప్పుతాడో అర్థంకావడము లేదు. ఇది దారుణమైన పరిస్థితులకు దారి తీయవచ్చును. ఇనాందార్లకు rehabilitation అవసరంలేదని ఎవరూ చెప్పరు. బుక్క ఫకీర్లను చెయ్యవలెనని అనలేదు. వారికి ఏ విధమైన అవకాశములు కల్పించవలెనో ఆలోచిస్తాము. ఒక గ్రామములో 3, 4 వేల ఎకరాలు మాగాణి భూమి ఉంటే దానిలో 1000 ఎకరాలు ఈ ఇనాందార్లకు ఇచ్చివెయ్యడం ఏ విధమైన rehabilitation అక్కడ ఉన్న 3, 4 వేల రైతు కుటుంబాల సంగతి ఏమిటి ? ఇది ఈ బిల్లులో ఏమీ కనబడదు. మూజువాణీ పద్ధతిలో ఈ బిల్లును తయారుచేశారు. 1000, 2000 ఎకరాలకు మినహాయింపు ఏమీలేదు.

మాకు హక్కు ఉన్నది కాబట్టి మేము ఏమైనా చేస్తాము అంటే అది వేరే విషయము. ఈ చట్టము సాంప్రదాయము ప్రకారముగాని, ఇదివరకు ఆమోదించిన పద్ధతుల ప్రకారముగాని, ఇంతవరకు మనము ప్రచారము చేస్తున్న ఆనువాయితీ ప్రకారముగాని ఇనాం ఎస్టేటు భూములలో ⅓ వంతు ఇవ్వడము సబబు కాదు ; ఏమాత్రము అంగీకరించడానికి వీలులేని విషయము అని మనవిచేస్తున్నాను.

ఇందులోకూడా ఒక విషయం చెప్పారు. 1945 జనవరినాటికి ఈనాముదారు ఒక రైతును తొలగించి వేరే రైతును పెట్టి ఆ భూమిలో సేద్యం చేయిస్తుంటే వెనుకచేసిన రైతు స్థిరపరచుకుంటే 8 సంవత్సరాలనుంచి తనకు హక్కు ఉన్నదనే రైతు ఊరికేపోతాడన్నమాట. ఈ రైతు విషయం ఆలోచించడానికి ప్రభుత్వం పూనుకోవడంలేదు. రైతు పోయినా ఫరవాలేదు. మంత్రిగారి దృష్టిలో, అతనిని evict చేయబోతుంటే అతనిగతి ఆలోచించడానికి తీరికలేదు ప్రభుత్వానికి. 1000 ఎకరాలున్నా మూడవవంతు ఇవ్వడానికి ఆక్షేపణ లేదని క్లాజుపెట్టారు. రైత్వారీ, జమీందారీ గ్రామాలవిషయంలో కూడా ఒకే కలంపోటుతో — అన్ని విధాల ఈనాములకు పట్టాలు ఇవ్వాలని, అక్కడ అనేకరోజులనుంచి సాగుచేస్తూ శాశ్వతపట్టాలు ఉన్న రైతులున్నా, మెట్ట భూములను తోటలుగా మార్చినా, తోటలను మాగాణిభూములుగా మార్చినా, ఆ భేదము ప్రభుత్వానికి కనిపించడం లేదు. ఒకే ముక్కతో ఈనాముదారుకు పట్టా ఇవ్వాలని క్లాజు ప్రవేశపెట్టారు. ఈనాములు రద్దుచేసే విషయంలో మేము ఏమీ చెప్పడంలేదు. రైతు హక్కులు ఏవిధంగా రక్షించబోతున్నారనే విషయమే చెబుతున్నాను. రైతు హక్కులు ఏ

మాత్రం రక్షించడంలేదని చెబుతున్నాను. దర్శితాలూకా గురించి రమణారెడ్డిగారు చెబుతున్నారు, ఒక్కొక్కరికి గ్రామానికి 20 ఎకరాలు చొప్పున 20 గ్రామాలలో ఉండవచ్చును. మొత్తంచూస్తే నాలుగైదు వందల ఎకరాలు అవుతుంది. ఈలెక్కలో నాలుగైదు వందల ఎకరాలు ఒకే పట్టాదారుకు వస్తున్నాయి. గ్రామాలలో ఉండే రైతుకుటుంబానికి భూమి లేకుండా భూమినుంచి తొలగించబడే పరిస్థితి ఏర్పడు తోంది. దేవస్థానం భూముల విషయమై చాలా ఆలోచించి పెట్టారు. దేవస్థానానికి పట్టాలు ఇస్తారు. రైతులు శాశ్వత కవులుదారులుగా అవుతారు. దీని వెనుక చాలా కథ ఉన్నది, ఒక ఉద్దేశంతో ఈ రకంగా చేస్తున్నారు. శాశ్వతకవులు దారుగా ఉంటే కవులురేటు ఎంత ? కవులుదారీ చట్టం apply అవుతుందా? రైతు ఏమిఅవుతాడు ? నెల్లూరు జిల్లాలో బుచ్చిరెడ్డిపాలెం అనే గ్రామం ఉన్నది. నాలుగైదువేల ఎకరాలను కోర్టులో జయించి ఈనాందారులుగా పరిగణింప బడుతున్నారక్కడ, అక్కడఉండే రైతులకు ఉన్న హక్కులు పోయి కవులు దారులుగా అయే పరిస్థితి వస్తుంది.

THE HON.SRI K. VENKATA RAO :— ఇది apply కాదు.

SRI G. YELLAMANDA REDDI :— ఉన్నక్లాజులను బట్టి నేను చెబు తున్నాను. కళావెంకట్రావుగారు ఉంటేనే భయం, మాట్లాడ్డానికి వీలులేదు, మాకు ఉన్న జ్ఞానంలో ఎన్నిసార్లు చూసినా బోధపడడంలేదు. ఈ ప్రమాదం ఉన్నదనే నా అభిప్రాయం . కవులుదారు విషయంలో కవులు చెల్లించకపోయినా, భూమి చెడిపోతుందని దేవస్థానంలోని దేవుడు భావించినా కవులుదారును వెళ్ళగొట్ట వచ్చును. శాశ్వత కవులు హక్కు ఇచ్చిన తరువాత, అమ్ముకోడానికి విక్రయానికి హక్కు ఇచ్చిన తరువాత, భూమిని పాడుచేసుకునే రైతు ఎవరైనా ఉంటారా అనేది సాధారణ సభ్యునికి వచ్చే సందేహం. ఈ క్లాజు ఎందుకు పెట్టవలసివచ్చిందో నాకు అర్థంకావడంలేదు. భూమిని శాశ్వతంగా కవులుకు ఇచ్చి అమ్ముకోడానికి హక్కు కలిగించినపుడు దానిని సాగుచేయడానికి బలపరచడానికి రైతు ప్రయత్నం చేస్తాడే కాని పాడుచేయడానికి ఎవరూ ప్రయత్నించరు. అటువంటి రైతు ఎక్క డైనా ఉంటే పిచ్చి ఆసుపత్రిలో వేయవలసిందే. ఈ క్లాజు ఎందుకు పెట్టినారంటే దేవస్థానం ట్రస్టీగారికి కోపంవస్తే— కాలువ ఆ ప్రక్క పెట్టాలంటే ఈ ప్రక్క పెట్టారనో— భూమినుంచి తొలగించడానికి తప్ప మరొకటి కాదు. ప్రత్యేకమైన purpose తో అవసరమైనప్పుడు సులభంగా రైతును భూమినుంచి వెళ్ళగొట్టడానికి పెట్టారుకాని మరొకటికాదు. ఈ బిల్లుక్రింద తహశీల్దారుకు సర్వహక్కులు ఇచ్చారు. ఈగ్రామం ఈనాము అవుతుందా కాదా, 1948 జనవరిలో ఏరైతు ఉన్నాడు,-

ఏటన్నింటిని decide చేసేహక్కు తహశీల్దారుకుఇస్తే రైతుల భవిష్యత్తు ఏవిధంగా ఉంటుందో చెప్పనక్కరలేదు. Dispute వస్తే తహశీల్దారుకు apply చేసుకోవా అంటే గెజిట్ notification అయిన మూడునెలల తరువాత చేయాలి. declare అయిన తరువాత 3 నెలలు అంటే సరిపోతుంది. After gazette notification అని పెట్టనవసరం లేదు. M. L. A. లకే 2, 3 నెలలకు ఒకసారి గెజిట్లు వస్తాయి. గెజెటు notification ఎప్పుడు వస్తుందో కాచుకుని కూర్చోవాలి. ఈ విషయం సెలక్టు కమిటీవారు, ప్రభుత్వంవారు తీవ్రంగా ఆలోచించవలసి యున్నది. ఈనాములలో రైతులకు హక్కుకలిగించే సందర్భంలో జమీందారీలు రద్దుచేసిన విధంగానే రద్దుచేయాలికాని కొంతు పరిహారంగా ఈనాందారులకు ఇవ్వడానికి వీలులేదని దానికి ఆంధ్ర రైతాంగం అంగీకరించదని మనవి చేస్తున్నాను. 3 (2) (d) విషయంలోకాని కంద్రికల విషయంలోకాని ఏరకంగా పరిష్కారం చేయాలో బీద ఈనాము దారులకు సహాయంచేసే విషయంలోను ప్రభుత్వం సక్రమంగా ప్రయత్నించాలని దానితో ప్రతిపక్షం సహకారం ఇస్తుందికాని ఈరకంగా మొదటికే మోసంచేస్తే ప్రతిపక్షం అంగీకరించదని తమద్వారా మనవిచేస్తున్నాను.

(At this stage, Temporary Chairman Mr. E. Ayyapu Reddi Occupied the Chair)

SRI M. SATYANARAYANA RAJU :—అధ్యక్షా, ఇనాంబిల్లు చాల కాలంగా తర్జనభర్జనలతో ఉన్నప్పటికి, ఈనాడు అయినా తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసియున్నది. తెచ్చినబిల్లును సమగ్రంగా ఆలోచించి తెచ్చినట్లు కనబడలేదు. ఏదో arbitrary గ ఈమాదిరిగఉంటే బాగా ఉంటుందనిచెప్పి ఒక స్థిరమైన నిర్ణయం లేకుండా తేవడం కొన్ని చీకాకులకు దారి తీస్తుందని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మూడవవంతు భూమి ఇనాందారుకును కి వంతులు భూమిరైతుకును అనిచెప్పి బిల్లులో సూచింపబడినది. ఈ నిష్పత్తి సూచించడానికి కారణంఏమిటో తెలియకుండా ఉన్నది. దీనివల్ల, చాల తికమక వస్తుంది దానిని ప్రభుత్వంకూడ తట్టుకోవలసి వస్తుంది. ఈ జమీందారి abolition చేసినపుడు మైనరు, మేజరు జమీందారీలు అని gradation ఉంది. దానికి ఒక స్కేలు ప్రకారంగా వాండ్లకు compensation ఇస్తూ దానిని రద్దుచేశారు. ఆ principle కూడ దీనిలో వర్తింపచేయలేదు. దాని మూలాన ఇనాముదార్లను కేవలం ఒక estate దార్లుగ పరిగణించినట్లయితే ఆ విధంగా చేయవలసి ఉంటుంది. లేదా ఈ ఇనాం ఒక మైనరు జమీందారిగాచూచి అది జీవనోపాయంగా ఉండేవాండ్లకు, ఏదోవిధంగా ఉంటుందిఅని ఆలోచించాలి, ఆ సూచనకూడ ఇందులో కనబరచలేదు. అందు మూలాన ఈ చిన్న చిన్న ఇనాందార్లకు, అంటే, 5, 10 ఎకరములు ఉండేవాండ్లకు

ఇది కష్టంగా ఉంటుంది. పెద్ద ఇనాందార్లకు ఇది సులభంగా ఉంటుంది. కాబట్టి జమీం దారీలు, ఈ ఇనాందారీ, విషయాలు ఆలోచించి జమీందారీ abolition విధానం ఏ మాదిరిగా చేశారో ఆ విధంగా చేసినా కొంత మట్టుకు న్యాయం కలిగేటట్లు ఉండును. ఆ విధంగా వీటికి ఒక Scale పెట్టకుండా చేయడం మూలాన తగవులకు దారి తీస్తుందని సూచిస్తున్నాను. ప్రస్తుతం భూదాన ఉద్యమం జరుగుతూంది. వినోభాగారు ఏమి చెప్పుతున్నారంటే ఆరవ వంతు భూమి భూదానంగా ఇవ్వమని కోరుతున్నారు. దానిని తీసుకున్నట్లయితే ఓద ఇనాందార్ల దగ్గర ఆ ఆరవ వంతు కూడ తీసుకొనుటకు అవకాశం ఉంటుంది. అందుచేతనే ఏ విధంగా చూచినా ఇనాం బిల్లు పెట్టుతున్నారే గాని పెట్టినందువల్ల అందరికి సంతృప్తి కరంగా ఉండదని నిస్సంశయంగా చెప్పుతున్నాను. ఈనాముల abolition చేసి నపుడు 10 ఎకరములు ఇనాంగ ఉన్నవాండ్లు ఈ పద్దు పెట్టినట్లయితే కొంత మంది భర్త పోయినవాండ్లకు తల్లి తండ్రులు పోయిన పిల్లలకు కేవలం ఇనాం మీద ఆధారపడి ఉండేవాండ్లకు దెబ్బ తగులుతుంది. కాబట్టి అటువంటి తక్కువ ఇనాందార్లకు నిష్పత్తిని దానికి 10 ఎకరములు కాకుండా రమారమి పాతిక ఎకరములు వారికి ఇంకొక పద్ధతిని 30—60 వరకు ఇంకొక పద్ధతి, 60—100 వరకు ఇంకొక పద్ధతి, వంద ఎకరాలు దాటిన తర్వాత వినోబాజీ చెప్పినట్లు 6వ వంతు పెట్టినట్లయితే చాలా బాగా ఉంటుంది. అనగా 10 ఎకరముల లోపుగల వారికి చెరిసగం, 10 నుంచి 30 వరకు 1/3, 30 నుంచి 60 వరకు 1/4, 60 నుంచి 100 కి పైగా 1/6 ప్రకారంగా ఈ ఇనాములు కూడ అలా చేస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగ వచ్చును. ఈ Act వర్తింప చేసినపుడు 7—1—1948 లో ఆనాటి రైతు ఏ ఇనాం భూమి మీద ఉంటాడో ఆ రైతునే తీసుకొని వచ్చిపెట్టమన్నారు. అవి కొన్ని విషయాలలో accidental గా ఆ ఒక్క సంవత్సరంలోనే ఆ రైతు ఆ భూమి మీద ఉండవచ్చును. అంతకు ముందు గాని, అంతకు వెనుక గాని దాని మీద లేకుండా ఉండవచ్చును. అటువంటివారి సంగతి బిల్లులో ఏమి సూచించ లేదు.

ఈ శాసనం ఆంధ్ర గెజటులో publish అయిన తరవాత అమలుకు వస్తుం దన్నారు. ఆంధ్ర గెజటు ప్రతి రైతుకు అందుబాటులో ఉండదు. కాబట్టి ఇది అందరకు తెలిసేటట్లు జిల్లా Gazette లోనో వేయకపోడంవల్ల, తాలూకా వారిగా తెలియక పోవడంవల్ల నష్టపడవలసి ఉంటుంది. అందువల్ల Extensive గా Publication చేస్తూ అమలు చేస్తే చాల బాగా ఉంటుంది అని నేను చెప్పుతున్నాను.

[28th September 1956

SRI T. JALAYYA :— అధ్యక్షా, ఇనాంబిల్లును మంత్రి చంద్రమౌళిగారు తీసుకొని వచ్చినందుకు అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఇనాములు ధర్మసంస్థల క్రింద ఎక్కువగా ఒక కాలంలో తక్కువధరకుకొని వాటికి శిస్తు తక్కువఅనే ఉద్దేశంతో కొన్ని ధర్మసంస్థలమీదకొని, ఆ రైతులకు ఇచ్చుకుంటూ ఆ వచ్చే ఆదాయంతో ధర్మసంస్థలు, హాస్టల్సు, సత్రములు పోషించుతూ వచ్చారు. 32 వ సంవత్సరంలో గవర్నమెంటువారు పెట్టిన ఇనాం Act ను Viceroy గారు అంగీకరించక పోయినందువల్ల రెండు సంవత్సరములు పన్నులు రాకపోతే కొన్ని సత్రములు మూలపడవలసివచ్చింది. నా మీదఉన్న సత్రములో మూడువందల ఎకరముల ఇనాం భూములున్నాయి. 48 విద్యార్థులకు భోజనం పెట్టుతున్నాము. ఆ రెండు సంవత్సరములలో కూడా విద్యార్థులను ఇంటికి పంపించవలసివచ్చింది. దరిమిలా ఆబిల్లును Viceroy గారు అంగీకరించలేదు. దరిమిలా ఏదో కారణాలచేత కొన్ని గ్రామాదులుచేర్చి కొన్ని గ్రామాదులను అవతల ఉంచినారు. అందువల్ల ఆ గ్రామాదులలో ధర్మసంస్థలు సక్రమంగా నడుస్తు ఉండేవి. ఇపుడు ఈ బిల్లు మూలానచూస్తే అటువంటి ధర్మసంస్థలు అన్ని మూలబడి దిక్కులేకుండా పోవలసి వస్తుంది అని నేను అభిప్రాయ పడుతున్నాను.

ముఖ్యంగా మాగుంటూరు ప్రక్కన 4 మైళ్ళలో అనంతాలపాడు గ్రామం ఉన్నది. ఆ గ్రామం ఇనాంగ్రామంలో చేరదని, ఏదో కంద్రిక అని వదలిపెట్టి వేసినారు. ఈనాడు ఎకరం అమ్మితే అయిదువేల రూపాయల ఖరీదు చేస్తుంది. 5 వేలు ఖరీదుచేసే భూమిని రెండువంతులు వారికి దానంగా ఇచ్చి ఒకవంతు డబ్బుపెట్టి కొన్నవాడికి ఇవ్వడం ఎంతధర్మమో అది మనం చెప్పలేకుండా ఉన్నాం. మా సత్రానికి ఆ గ్రామంలో వంద ఎకరాలు ఉంటే వందఎకరాలుకూడ 22 రూపాయల చొప్పున శిస్తు మామూలుగ ఇస్తున్నారు. ఆ రెండువేల రూపాయలు వస్తే విద్యార్థులకు భోజనంపెట్టి నడుపుతున్నాం. మూడు సంవత్సరములనుంచి ఆ డబ్బుకూడ రావడంలేదు. ఈ విద్యార్థిసత్రాలు ఏమి కావలెనో, పూజలు, పునస్కారాలు ఏమి కావలెనో ఈ బీద విద్యార్థులకని పెట్టిన స్కీము ఏమి అయిపోతుందో అంతుపట్టకుండా ఉంది. ఇప్పుడు మూడోవంతు ఇవ్వమంటే, మాకు 80 ఎకరాలు ఉంటే 80 మంది చేస్తున్నారు. ఒక ఎకరం వామిదొడ్డికి ఇచ్చాము. ప్రతిదాంట్లో మూడోవంతు పంచుకొంటే అది ఎంత సాగుబడికి వీలు అవుతుందో అర్థంకాకుండా ఉంది. డబ్బు వస్తుందని చెప్పుతున్నారు. డబ్బు వస్తుంది. కాని సదుపాయాలుకూడా చూడాలి. ముఖ్యంగా 4, 5 వేలు డబ్బుపెట్టి కొన్నాము. పదిరూపాయలు వస్తుందని ఆ చేతిలో పెట్టితే ఆ మొత్తంకూడా ఆయనదే అంటే అది ధర్మముగా ఉండదని నా అభిప్రాయం.

గవర్నమెంటువారిని నేను ప్రార్థించేది ఏమంటే ఏదో డబ్బుపెట్టి కొన్నాము. చేత గాక పెట్టాము. ఆ అయ్యకు సగం మాకు సగం, చెరిసగం పంచిపెట్టితే ఉత్తమమైన మార్గంగా ఉంటుందని నేను గవర్నమెంటువారిని అర్థిస్తున్నాను. ముఖ్యంగా ధర్మ సంస్థలకైనా ఆ సదుపాయంచేస్తే బాగా ఉంటుంది. వ్యక్తిపరంగా మైనర్లు ఉన్నారు. మైనరు బిడ్డను పెట్టుకొని ఒక తల్లి ఉంటే ఆ భూమిమీద ఆధారపడి బ్రతుకుతుంది. ఇపుడు మూడు వంతులు చేసేటప్పటికి ఆ కుటుంబం ఏమవుతుందో గవర్నమెంటువారికి తెలుసునా ? మన కమ్యూనిస్టు సోదరులకు కష్టసుఖములు బాగాతెలుసును. ఒకఆసామి 10చోట్ల పదిఎకరములు చేస్తూఉంటే automatic గా ఆరు ఎకరాల పైచిలుకు ఆయనకు వచ్చివేస్తుంది. భూదాతకంటే కౌలుచేసే దాత ఎక్కువ భాగ్యవంతుడై పోతున్నాడు. ఒకచోట ఉంటే రెండవచోట లేకుండాచేస్తే బాగా ఉంటుంది, అని గవర్నమెంటువారిని నేను అర్థిస్తున్నాను. ముఖ్యంగా ఇనాముదార్లకు ఇనాంరైతులకే మేలుకాకుండా, ఉభయత్ర మేలుచూచి ఇటు అటు దానికి కావలసిన సదుపాయాలు చేస్తారని ధర్మసంస్థలక్రింద ఇనాములను దీంట్లోనుంచి మినహాయించుతారని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

SRI V. KURMAYYA:— అధ్యక్షా ! ఈ బిల్లురావటం చాలా ఆలస్యమైనప్పటికి కూడా, తెచ్చినందులకు మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈ ఇనాములబిల్లు చాలాకాలంనుంచి, ఇనాం రైతులంతాకూడా ఆందోళన చేస్తూ, దీనిని ఇప్పటికిఅయినా ప్రభుత్వం ప్రవేశ పెట్టినందులకు ఇనాం రైతులను కూడా నేను అభినందిస్తున్నాను, దీనిలో మూడవవంతు ఇనాందారులకుండా లనేది చాలాసబబు అయినమాటే. ఎందుచేతనంటే చాలామంది ఇనాంరైతులు agitate చేస్తూ మూడవవంతు ఇనాందారుల కుండకూడదనే భావంతోటే మొన్న బెజవాడలో తీర్మానం చేశారు. అసలు మనకు Land Reforms ఉన్నాయి. సీలింగు నిర్ణయించినట్లయితే ఇటువంటివన్నీ కూడా రాకుండాఉంటాయి. ఇనాందారులలో చాలామంది బీదవారుగా కొద్దిఎకరాలు మాత్రమే వాళ్లచేతులలో ఉండడం మనకందరికీ తెలుసు. ఇనాంలను ఎప్పుడో అమ్ముకున్నారు. ఎంతోమంది చేతుల్లోకి వెళ్ళిపోయినాయి. వెళ్ళిపోయిన తర్వాత చాలామంది బీదవాండ్లుగానే ఉండడంచేత ఈ మూడవవంతు అయినా వాళ్లకు కనీసం ఇవ్వడం చాలా ఉదారంగా మంచిభావంతోనే ప్రభుత్వం చేసిందనిచెప్పి ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. అయితే ఇక్కడ ఒకటి ముఖ్యంగాఉంది. 2nd January 1948 నాటికి ఎవరు అయితే ఈ భూమిలో occupancy right కల్గివున్నారో అటువంటివారికి మళ్లీ restore చేయాలనిఉంది. ఈమధ్యలో నలుగురైదుగురు రైతుల చేతులు మారవచ్చు. ఆ రోజున ఇనాందారుని చేతుల్లోఉంటే, ఆ తర్వాత వచ్చినటు

వంటి cultivating ryot కు ఇవ్వడం న్యాయమే. ఈమధ్య ఇనాందారు 4—5 మంది ఇనాంరైతులకు ఇతరులకు కవులుకు ఇవ్వడంవల్లో వాళ్ళ చేతులనుంచి ఇతరులకు పోవడంవల్లో ఇది చాలా చిక్కు అయినసమస్యే. దానిని Select Committee వారు విపులంగా చర్చించి ఒక నిర్ణయానికి రావాలని నేను Select Committee వారికి మనవిచేస్తున్నాను.

ఇక Institutions విషయంలో దేవాలయాలు, Institution లు ఇవన్నీ కూడా హక్కు ఉన్నప్పుడు Institution కి రైత్వారీపట్టా ఇస్తామని మన చట్టంలో ఉన్నది. మంత్రిగారు కూడా చెప్పారు. అయితే Institution చేతుల్లో ఉండి ఇనాందారులకి ఆక్యుపెన్సీ రైటు ఇస్తున్నప్పుడు, ఆ ఇనాందారులు ఇచ్చేటటువంటి మొత్తం కవులా ? లేకపోతే నేమైనా కవులు చట్టంక్రిందకు వస్తుందని 50-50% అని అనుకొంటాను నేను.

THE HON. SRI K. CHANDRAMOULI :— కవులు చట్టం కూడా ప్రవేశపెట్టాం. అది చట్టం అయింది. కూర్మయ్యగారి contention సరియైనది. అది కవులు చట్టం క్రిందికే వస్తుంది.

SRI V. KURMAYYA :— మంత్రిగారు clarification చేస్తారనుకొన్నాను. అది కవులు చట్టం క్రిందకు రావటం మంచిదే. నేను ఈ బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తూ ఇంతటితో సెలవుపుచ్చుకుంటున్నాను.

SRI A. VENKATRAMA RAJU :— అధ్యక్షా, ఈ ఇనాం బిల్లు రెండుమూడు రూపాల్లో, సరే మొట్టమొదట దీనిమీద ఒక రూపంలో, గవర్నమెంటు మనముందు పెట్టడం దానిమీద Select Committee చర్చలు సాగటం, తిరిగి మళ్లీ గతసమావేశంలో రెండుబిల్లులుగా తీసుకొని రాబోతున్నాం అని వారు చెప్పడం మళ్లీ ఇప్పుడు ఒకేబిల్లుగా రావటం అంతాకూడా మనరాష్ట్రానికి ఒక తీవ్రసమస్యయైనదని తెలియజేస్తోంది. అంతేకాకుండా దాని చరిత్రనుకూడా మనం పరిశీలించినప్పుడు, రమారమి 20 సంవత్సరాలుగా ఇది మన రాష్ట్రంలో ఒక తీరని, తీవ్రమైన సమస్యగా ఉన్నట్లు మనకు తెలుసు. అంతేకాదు, అసలు జమీందారి Abolition Act వచ్చినప్పుడే దీనినికూడా include చేయాలనేటట్టి సమస్య కళావెంకట్రావుగారు రెవిన్యూ మంత్రిగా ఉండగావచ్చిన సందర్భంలో కూడ తీవ్రమైన తర్జనభర్జనలు జరిగినవి అనేవిషయం మనకు తెలుసు. ఈ పరిస్థితులలో అది మనముందుకువచ్చిన తర్వాతకూడా తీవ్రమైనటువంటి చర్చ

లకు అది గురిఅయింది. తీవ్రమైనటువంటి ఆందోళన ఈ ఇనాందారీ గ్రామాల్లో నున్నటువంటి రైతాంగంనుంచి వచ్చిన విషయాలుకూడా మనకుతెలుసు. దాని మీద గతంలో సోషలిస్టుపార్టీవారి నాయకత్వాన సత్యాగ్రహంకూడా సాగినట్టి విషయం మనకు తెలుసు. అయితే ఈ బిల్లు మొట్టమొదటగా తీసుకొనివచ్చి నప్పుడు ఒక అవకాశాన్ని రైతాంగానికి వీరు ఇవ్వటం జరిగింది. మూడవ వంతు భూమిని ఇవ్వటం గానీ లేకపోతే 20 సం॥ లుగా 5వ వంతు గ్రాసు ప్రొడ్యూసు నుంచి 20 సంవత్సరాలకు ఇవ్వటం గాని లేకపోతే 20 సంవత్సరాలది కూడా ఒకేసారి జిరాయితీ పట్టా పొందటంగానీ, ఈ discretion, అట్లా నిర్ణయించుకొనే హక్కు ఇనాం రైతులకి ఇచ్చే స్వరూపంలో మొట్ట మొదట ఒక genaralisation ను తీసుకొని వచ్చారు, కానీ ఈవేళ ఏమి చెప్పుతున్నారంటే ఆ భూమిలోని మూడవ వంతుని తప్పనిసరిగా విడిచి పెట్టవలసి ఉంటుందనిఅదే ఇనాందారునికి అని చెప్పడం అనేది ఏ రకంగాను సరికాదు. మొట్టమొదట తీసుకొచ్చిన genaralisation ఆ మూడు రకాల అవకాశాల నిచ్చి అందులో నిర్ణయించు కొనేటటువంటి హక్కు గనుక ఇచ్చినట్లయితే ఒక్కొక్క ప్రాంతంలో లేక ఒక్కొక్క ఇనాం గ్రామంలో నున్నటువంటి పరిస్థితిని బట్టి ఆ రైతుకి ఆ భూమికి ఉన్న సంబంధాన్ని బట్టి అతను నిర్ణయించుకొనే అవకాశం ఇవ్వడం ద్వారానే సరి అయినటువంటి పరిష్కార మార్గాన్ని Government చూచేటట్లుగా ఉండేది. అందుచేత మొదటి ప్రతిపాదనకైనా Select Committee వారు పరిశీలించి ఆ అవకాశాలను కల్గించే పద్ధతులుంటేనే ఇనాం గ్రామాలలో నున్నటువంటి రైతులకు సౌకర్యం కల్గుతుంది. ఈ విభాగం చేసే విధానం మాత్రం రైతాంగానికి ఏ రకంగానూ లాభదాయకంకాదు అనేది ముఖ్యమైనటువంటి విషయం.

రెండవది, ఈ సందర్భంలోనే జాలయ్యగారు తీసుకొని వచ్చింది ఒకటి ఉన్నది. ఎందుచేత ఒక ఇనాందారునికి 10 ప్రతులుగానీ 5 ప్రతులుగానీ ఒక 15 ఎకరాలు న్నప్పుడు అందులోనుంచి మూడవ వంతుఇవ్వటమా అనేటటువంటి సమస్యవస్తుంది. లేక పోతే ఒక ఇనాందారుడిది 10 ఎకరాలు ముగ్గురిచేతుల్లోనున్నప్పటికికూడా ఎకరాలు, ఎకరాలుగా ఇది విభాగం అయ్యేటటువంటి పరిస్థితులుకూడా సంభవిస్తాయి. ఆ ప్రతుల్లో మంచిచెడ్డలు దగ్గరకూడా తీవ్రమైన సమస్యలయికోర్టులకు తిరిగే పరిస్థితి కల్గుతుంది కాబట్టి ఆయా సమస్యయొక్క స్వరూపాన్ని బట్టి స్వభావాన్నిబట్టి కూడా నిర్ణయించుకొనే హక్కు మొట్టమొదట తీసుకొనివచ్చిన విధంగానే ఉంటేనే ఇది సరిఅయినటువంటి పరిష్కారానికి దోహదం చేస్తుంది. తిరిగి కోర్టులకుగానీ, లేకపోతే ఇస్తున్నటువంటి అధికారాలద్వారా Revenue Officer లను నిర్ణయించడానికిగానీ, చికాకుకల్గించే పరిస్థితులకు తీసుకొని వెళ్లకుండా

ఉంటుంది. అది సక్రమ పరిష్కారం కానేరదు అని ముఖ్యంగా Select Committee వారికి మంత్రిగారికి కూడా నేను సలహా ఇస్తున్నాను. ఇక ఈ నౌకరీ ఇనాంలు తప్ప రైత్వారీ ప్రాంతం అంతటిలోను ఉన్నటువంటి ఇనాములకుకూడా వర్తిస్తుంది అనేటటువంటి తీవ్రమైన గందరగోళం ఉన్నది. అయితే కళా వెంకట్రావుగారు గత సమావేశంలో రెండుమూడు సందర్భాలలో దీనిని వివరించారు. ఇనాం గ్రామాలలో నున్నటువంటి ఇనాంలంటే మేము చెప్పమంటే చివరకు వారు ఇనాములరద్దు చట్టం అని చెప్పేసి confusion తీసుకొని వస్తున్నారు. అందుచేత గందరగోళం వస్తుందనికూడా వెంకట్రావుగారు చెప్పారు. నిజంగా ఆ రకంగా అర్థంవచ్చేటటువంటి పరిస్థితులు గ్రామాల్లో ఆ రకమైన అభిప్రాయం ఉన్నమాట నిజమే. అంతేకాదు. అసలు ఆ రకమైన steps తీసుకోవాల్సిన అవసరం ఉన్నదా ? లేదా ? అసలు ఈవేళ Government, అంటే రైత్వారీ ప్రాంతాలలో నున్నటువంటి ఈ పెద్దపెద్ద మొత్తాలలో నున్నటువంటి ఈ ఇనాములనుకూడా మనం ఇందులోకి తీసుకోవాలి. అలా తీసుకొంటుందా ఈ బిల్లు అనేటట్లు చాలామంది రైత్వారీ గ్రామాలవారు అనుకొన్నారు. కానీ ఈ బిల్లు వాటిని అంటుకోవడంలేదు. ఆ రకమైనటువంటి విధానంకూడా సరికాదు అని నా అభిప్రాయం.

ఇక పోతే దేవాలయాలకు సంబంధించినట్టి వ్యవహారంలో మరి గౌరవ సభ్యులు కూర్మయ్యగారు కౌలుదారు బిల్లు వచ్చింది కాబట్టి అంతవరకూ సరిపోతుందని వారు తెలియజేశారు. అది సరికాదు అని నా అభిప్రాయం. అంతే కాకుండా ఈ దేవాదాయ భూముల్లో చిన్నచిన్న దేవాలయాలకు సంబంధించినంత వరకు తప్పితే వందలాది వేలాది ఎకరములున్నట్టి పెద్దపెద్ద క్షేత్రాలున్నాయి. వాటికి సంబంధించిన భూములను రమారమి వంద, వంద, యాభై సంవత్సరాల నుండీ కూడా అసలు నామ మాత్రంగా ఇచ్చినటువంటి భూములను ఈ 150 సంవత్సరాలుగా ఈ కుటుంబాలు దానిమీదనే ఆధారపడి వారే అభివృద్ధి చేసుకొంటూవచ్చి తామే జిరాయితీలుగా భావించి వారు ఈ వేళ వాటిని పరిపూర్ణమైన ఆదాయం ఇచ్చే భూములుగా పెంపొందించుకొంటూవచ్చారు. అట్లాంటివాటి మీద స్థిరమైన Occupancy Right, ఆక్రమణ హక్కులనేటటువంటిది ఈ వేళ రైత్వారీ ప్రాంతాలలోనున్న వందలాది ఎకరాలున్న దేవస్థానాలకు కూడా వర్తించాలన్నది నా అభిప్రాయం. అందుచేత అలా వర్తించేటటువంటి పరిస్థితులలో ఇప్పుడు ఇనాం బిల్లు రైత్వారీ ప్రాంతాలలో నుండేటటువంటి దేవాలయాలకు వర్తింపచేయకపోవటం అనేది కూడా ఏ రకంగాను సరికాదు. ఆ రకమైనటువంటివాటికి వర్తిస్తేనే వాళ్లు వందలాది సంవత్స

రాలుగా బాగుచేసుకొని వచ్చినదానికి ప్రతిఫలాన్ని అనుభవించగల్గుతారు. లేనట్టు అయితే ఈ వేళ ఏమిఅవుతుంది ? వంద సంవత్సరాలనుంచి వాళ్లు బాగుచేసుకొని ఈవేళ పూర్తి ఫలితాన్ని ఇచ్చే పరిస్థితులలో ఆ భూములను తయారుచేయడం, ఈవేళ ఆ భూములను auction కు పెట్టి Trust Boards నన్నిటిని auction కు పెట్టి ఆ బాగుచేసుకొనివచ్చిన రైతుల దగ్గరనుంచి, అసలు పై ఇతర భూస్వాములెవ రైనా వచ్చి దానిని పాడుకొని వ్యవసాయం చేయడానికి పరిస్థితులు ఏర్పడుతా యని అందుచేత ఈ auction లో ఈ రైత్వారీ ప్రాంతంలో వందలాది ఎకరా లున్నటువంటి పెద్దపెద్ద క్షేత్రాల దేవాలయాల భూములను కూడా include చేస్తేనే అక్కడ ఉన్నటువంటి ఆ రైతులంతా వందలాదిసంవత్సరాలనుండీ అనుభ వించిన ఆ సౌకర్యాలను పొందగల్గుతారు. ఆ రకమైనటువంటి విషయాన్ని కూడా ఈ Select Committee వారు పరిశీలించాలని, ఈ పరిశీలన చాలా అవసరం అని, ఇది బహు తీవ్రమైన సమస్యయని వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. ఆ తీవ్రత నంతా కూడా మనం ముందే అనేకసారులు తర్జనభర్జనలకు గురై రెండుసారులు Select Committee ముందుకు వేసుకొన్న పరిస్థితులే తెలియజేస్తున్నాయి. అందు చేత ఈ మూడువిషయాలను ముఖ్యంగా గమనించవలసినదని Select Committee వారిని, మంత్రిగారిని కూడా కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

SRI S. KASI REDDI :—అధ్యక్షా ! ఈనాముల రద్దునుగురించి ఆంధ్ర రైతాంగం అనేకసంవత్సరాలనుంచి ఆందోళనచేస్తున్నది. అసెంబ్లీలో శాసనసభ్యులు ఈ విషయంపై ప్రభుత్వంవారిదృష్టికి అనేక సూచనలను తీసుకువచ్చారు. ఈనాడు మనఎదుటనున్న బిల్లు ఈనాంరైతులకు అనుకూలంగా వున్నదా అని ఆలోచించినట్ల యితే ఈనాంరైతులకు అనుకూలంగా వుండకపోగా, ఈనాందారులకు మాత్రం అనుకూలంగా నున్నట్లు స్పష్టంగా బోధపడుతోంది. ఏరాష్ట్రంలోనూ ఇటువంటి బిల్లు లేదు. మనప్రభుత్వం దీనిని ఒక కొత్తపంథాలో తీసుకు వచ్చారు. ఈ కొత్త విధానం బాగాలేదు. ఈ బిల్లు లక్షలాది రైతాంగానికి ఉపయోగపడేటట్లుగా లేదనే చెప్పాలి. రైతులు అన్నిహక్కులనూ కల్గివుండి Inam Estates గా పరిగ ణింపబడి; ఇదివరకే ప్రభుత్వంవారిచేత గుర్తింపబడినట్టే గ్రామాలలోకూడ ఈనాం లో ఉన్నటువంటి శివ వంతు భూమిని ఈనాందారుకు ఇవ్వాలంటున్నారు. ఇది రైతాంగానికి తీరనినష్టం కల్గజేసినట్లవుతుంది. నెల్లూరుజిల్లాలో చోలయ్యపాలెం అనే గ్రామంవుంది. అక్కడ ఈనాందారుకు ఇప్పటికి 500, 600 ఎకరాలదాకా పట్టాభూమి వున్నది. గ్రామాలలోని చెరువులక్రింద 6 వందల ఎకరముల భూమి కాక చట్టప్రకారం రైతాంగం చేతిలోఉన్న 600 ఎకరాలు కూడా భాగం పెట్టి నట్లయితే 200 ఎకరాలు పైగా వస్తుంది. ఈవిధంగా రైతాంగం దగ్గరున్న

Sri S. Kasi Reddi] [29th September 1956

భూమిని తీసుకొని భూస్వామిగానున్న ఈనాందారునకే ఇంకా కొన్నివందల ఎకరములు యిస్తున్నట్లయితే ఇది ఈనాంరైతుల రక్షణబిల్లు ఎట్లా అవుతుంది? ఈనాంరైతులకు రక్షణ ఇవ్వకపోగా వారి దగ్గరనుంచి భూమిని లాక్కొని ఈనాందారులకే కట్టబెట్టే పద్ధతిలోవుంది.

"ఈనాందారులకు కూడా రక్షణ ఇవ్వాలికదా! వారిలోకూడా బీద వారున్నారు" అని మంత్రిగారు చెప్పవచ్చు. దానిని ఎవ్వరూ కాదనరు. 10, 15 ఎకరాలు గల్గిన చిన్నచిన్న ఈనాందారులకు నష్టపరిహారం యిస్తే ఎట్లాఅనే ఆలోచనకూడా వున్నది. వారికి రక్షణ కల్గించడానికి, పోషణ కల్గించడానికి అనేక న్యాయమైన పద్ధతులున్నాయి. అట్టి ఈనాందారులకు నష్టపరిహార మివ్వడమో లేక పనైనాపని చూపడమో ఇటువంటి ఏర్పాట్లను ప్రభుత్వంవారు ఆలోచించి చేయవచ్చును. అంతేకాని రైతాంగం చేతిలోని భూమినిలాక్కునే అభిప్రాయంలో వుండడం న్యాయంకాదు.

ఒక ఎకరము, 50 సెంట్లు భూమి చేసుకొనే రైతాంగం నుంచికూడా శివ వంతు తీసుకుని ఈనాందారుల కివ్వాలంటే అది రైతాంగానికి కష్ట, నష్టాలను కల్గజేయడమే అవుతుందని చెప్పవలసి వుంటుంది. అందువల్ల శివ వంతు భూమి నివ్వాలనడం సరైన పద్ధతి కాదు. ఇన్ని విమర్శలు వచ్చిన తరువాత; ఈనాందారులు తీవ్రమైన ఆందోళన చేసిన తరువాత సోషలిస్టు సమాజ నిర్మాణానికి పూనుకుంటున్న ప్రభుత్వం ఈ విధంగా బిల్లును తీసుకు రావడం న్యాయంకాదు. కౌలుదార్ల రక్షణ కోసం బిల్లును తీసుకొచ్చినపుడు ప్రజలు చేసిన విమర్శలను, ఆందోళనలనైనా ప్రభుత్వంవారు దృష్టిలో వుంచుకొని ఈనాంరైతుల విషయం వచ్చినపుడైనా సవరణ చేయుటకు పూనుకోకపోవడం చాలా విచారకరమైన విషయం. అట్లాగే గ్రామాలలో చేరినటువంటి శివార్లు, కంద్రికలు ఉన్నాయి. వీటి విషయంలో కూడా రైతాంగానికే ఆ భూమి చెందవలసి వుంటుంది. వాటన్నింటినీ కూడ ఈనాందారులకే ఇవ్వాలనడం సరైన పద్ధతి కాదు. ఈ విషయం ప్రభుత్వం వారు శ్రద్ధగా ఆలోచించాలి. ఈనాంరైతులంతా కూడా ఏదో రక్షణ కల్గచేస్తున్నారని ఆశించారు. కాని ప్రభుత్వంవారు రక్షణను కల్గ చేయలేదని చెప్పవలసి వుంటుంది.

రైతులకు రక్షణ కల్గజేశారని చెప్పుటకు వీలు లేదు. అందువల్ల ఈ సూచన లన్నింటినీ ప్రభుత్వం వారు దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి అనుకూలంగా వుండే పద్ధతిలో దీనిని సవరించి Select Committee లో కూడ సరైన సూచనలు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

29th September 1956]

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! ప్రభుత్వంవారు ఈనాములను గురించి చాలాకాలం ఆలోచించి నేటికి బిల్లును తీసుకువచ్చారు.

"ఎవడో కొండ త్రవ్వుతున్నాడట. ఎందుకు త్రవ్వుతున్నావని అడిగితే "ఎలుకను పట్టుకోడానికి" అన్నాడట. కొండత్రవ్వి ఎలుకను పట్టిన సామెతగా చేశారు.

ఈ 3 (2) (d) ని సవరించాలనీ, extend చేయాలని మొదట అనుకున్నాము. కనీసం కొన్ని యీనాములనైనా estates గా పరిగణిద్దామనుకున్నాము. దానిని తీసుకువచ్చి కంద్రిక, hamlet అనేదానిని సవరించాలని శ్రీ వెంకటరావుగారు "any inam village or a hamlet or a khandrika" అని కొత్తసవరణ పెట్టారు. ఇది అప్పట్లో చాలాతక్కువ గ్రామాలను మాత్రమే cover చేస్తోంది. అందువల్ల ఇది సరైనది కాదని మేమంతా చెప్పాము. ఆనాడు ప్రభుత్వంవారు అంగీకరించారు. కాని ఈనాడు 'ఈనాములు' అని కొత్తసవరణ తీసుకువస్తున్నారు. అన్ని ఈనాములకు వర్తించేలా తీసుకువస్తారని సంతోషించాం. కాని Inam land అని definition చెప్పినప్పుడు 1908వ చట్టంక్రింద రానటువంటి ఈనాములని పెట్టారు. (Interruption)

ఇప్పుడు విడిపోయాయి. ఇనాములని చెబుతూ, but does not include a Inam constitute in estate of the Madras Estate Land Act, 1908 అని పెట్టారు. 1908 నాటికి చట్టంలో ఇదివరకే రద్దయిపోయిన ఈనాములని పేర్కొన్నప్పుడు 1936 లో వున్నట్టి, pre 1936 అనేవాటి position ఏమిటి? వాటిని ఏమి చేయబోతున్నారు? వాటిని మళ్లీ ఈనాములుగానే వుంచబోతున్నారా? వుంచుతారా? అనే పెద్ద ప్రశ్న ఎదుర్కొంటున్నది. ఈనాముల సమస్యను పరిష్కరిస్తామన్నప్పుడు ఈనాం గ్రామాలలో వున్న ఈనాములను, గవర్నమెంటు గ్రామాలలో వున్న ఈనాములనుకూడా పరిష్కరించవలసినదే. అంతేకాని ఈనాంగ్రామాలలో వున్న ఈనాములనే పరిష్కరిస్తాము. గవర్నమెంటు గ్రామాలలో వున్న ఈనాముల విషయంలో ఇప్పుడు ఆలోచించము అని ఇప్పుడు తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది? (Interruption) ఇదివరకు శాసనసభ ముందుకు వచ్చినప్పుడు hamlet or khandrika of any village అని తీసుకువచ్చారు. దానిని మళ్లీ any Inam village అని సవరణ తీసుకువచ్చారు. అంతకు క్రితమే khandrika, hamlet of any village అని తీసుకురావడంలో ఉద్దేశ్యం ఏమిటి?

Sri V. Visweswara Rao] [29th September 1956

Any Inam village అంటే either it is a Zamindari village, or it is a Inam village, or it is a Government village అనే సమస్య వున్నదికాని ప్రత్యేకించి Inam village అని చెప్పటకు వీలులేదు. ఈవిధంగా చేస్తే కొన్ని ఈనాములకే నష్టమని ద్యోతకమగుచున్నది. ఇది సరైన పద్ధతి కాదు. దీనిని మార్చవలసిన అవసరం ఉన్నది. అట్లా కాకపోతే మనం ఈనాం సమస్యను పూర్తిగా పరిష్కరించలేక పోతామని చెప్పవలసి వుంటుంది.

మన ప్రభుత్వం రైతాంగానికి సంబంధించినంతవరకు ప్రత్యేకంగా రెండు శాసనాలు చేసింది. (1) కౌలుదారీశాసనము. (2) ఈనాం శాసనము కౌలుదారీ శాసనమువల్ల కౌలుదారుకు ఏమాత్రం ఉపయోగం లేకుండా భూస్వామికే ఉపయోగంగా ఉన్నదని గత సమావేశంలో చర్చించుకున్నాము. ఇప్పుడు తీసుకొచ్చిన బిల్లుకూడా ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఈనాందారులకు కావలసినటువంటి సౌకర్యాలను కలుగజేయడానికే పూనుకొంటున్నది. Clause (4) లో ఈనాందారుకు పట్టా ఇవ్వమని స్పష్టంగా చెప్పారు.

"A person holding such land as inamdar on the date of the commencement of this Act shall be entitled to a ryotwari patta in respect thereof."

అని స్పష్టంగా ఉన్నది. కుడివరంహక్కు, మేలువరం హక్కు రెండూ ఉంటేనే ఇవ్వాలని స్పష్టంగా లేదు. దీనివల్ల కోర్టులకు వెళ్ళినపుడు "మేము ఈనాందారుగా ఈ భూములను hold చేశాము. కాబట్టి మాకు పట్టా ఇవ్వాలి" అని చెప్పుకోవటానికి అవకాశం ఉన్నది. ఇదివరకు ఏ పట్టాలయితే రైతులకు రక్షణ కలుగజేయలేదని అనుకొంటూ వచ్చామో, మళ్ళీ అటువంటి ప్రమాదమే ఈ clause లో కూడా ఇమిడిఉన్నదని నేను భయపడుతున్నాను. కేవలం భయమే కాదు. ఇకముందు జరుగుతుందనికూడా అనుకొంటున్నాను. ఒక clause లో ఈనాందారుకు పట్టా ఇవ్వమని ఉంది. రెండవ clause లో ఈనాందారు petition పెడితే పట్టా ఇవ్వమనిఉంది. కాబట్టి "రెండు clause లు నాకే ఉపయోగపడతాయని" ఈనాందారు కోర్టులో వాదించుకోవడానికి అవకాశం ఉన్నది. రైతు తనకు కావాలని petition పెట్టుకోవాలని ఉన్నది. కాని ఈనాందారు కూడా petition పెట్టుకోవాలనే విషయం ఎక్కడా mention చెయ్యటంలేదు. భూమి ఈనాందారు స్వాధీనంలో ఉన్నప్పటికి 1948 జనవరి 7 వ తారీఖునాటికి వెళ్లగొట్టబడిఉంటే అప్పుడు రైతు petition పెట్టుకొన్నట్లయితే అతనిని విచారించి తహసీల్దారు అతనిని ఆ భూమిలో ప్రవేశపెట్టవచ్చునని బిల్లులో పెట్టారు.

రైతును ఆ భూమిలో settle చేసినపుడు, తనకుకూడా కై కావాలని ఈనాందారు petition పెట్టాలనే విషయం ఎక్కడా mention చెయ్యడంలేదు. ఎటువంటి పరిస్థితులలోనైనాసరే రైతే petition పెట్టాలని ఉన్నది. రైతు గనక petition పెట్టకపోతే ఈనాందారుకే పట్టా ఇవ్వమన్నారు. రైతు petition పెట్టినపుడు దానిని ఆలోచించి పట్టా ఇవ్వాలని చెపుతున్నారు. 4 వ clause లోనే

"If no tenant has filed an application before the Tahsildar under sub-section 2 of that Section within the period specified therein, the inamdar shall be entitled to a ryotwari patta in respect of the land."

అని చెప్పడం జరిగింది. దీని సారాంశము రైతు petition పెట్టునపుడు ఈనాందారుకే పట్టా ఇవ్వాలని. అయితే petition పెట్టవలెనన్న నిబంధన రైతుకు మాత్రమే వర్తింపచేస్తున్నారు ఈనాం దారుకు petition పెట్టవలసిన అవసరం లేదు. ఈనాందారు petition పెట్టనట్లయితే యావత్తు భూమిని పట్టాగా రైతుకే ఇవ్వాలనేటటువంటి ఏర్పాటు ఈ బిల్లులో లేదు.

ఇక కొన్ని అగ్రహారాల విషయం మనవిచేస్తాను. ఈ అగ్రహారాలలో Survey Settlement జరిగినదనే కారణంచేత ప్రభుత్వమే శిస్తు వసూలుచేసినది. ఇందుకు ఉదాహరణగా తూర్పుగోదావరి జిల్లా తుని తాలూకాలో కొప్పాక అగ్రహారం విషయం తెలియజేస్తాను. ఈ అగ్రహారము Settlement చేయబడిందనే కారణంచేత ప్రభుత్వమువారే గత ఏడేండ్లుగా శిస్తు వసూలుచేస్తున్నారు. కాని ఈనాందారు ఈ అగ్రహారములపై ప్రభుత్వం జోక్యము కలుగ జేసుకోకూడదని వ్యాజ్యం వేయడం మూలాన కోర్టువారు రైతులు ఈనాందారుకే శిస్తు కట్టాలని నిర్ణయించడంజరిగింది. కోర్టువారు ఈ అగ్రహారము ఈనాం కాదని నిర్ణయించడం వల్ల రైతులు ఈనాందారుకు కూడా గత ఏడు సంవత్సరాలు శిస్తు చెల్లించుకోవలసినపరిస్థితి ఏర్పడింది. దాదాపు 10 వేల రూపాయల వరకు కోర్టులో రైతులు ఈనాడు deposit చేయవలసివచ్చినది. అయితే ఈ క్రొత్తబిల్లు రీత్యా ఈ 10 వేల రూపాయలు ఎవరికి ఈయవలసి ఉంటుంది ? రైతులకా ? ఈనాందారుకా ? బిల్లులో ఉదహరించిన నిష్పత్తిప్రకారం ఇరువురు పంచుకోవలసిఉంటుందా ? ఇటువంటి ఉదహరణలు ఎన్నో చెప్పవచ్చును. కోరులో deposit చేసినటువంటి డబ్బు ఈనాందారులకు పోనక్కరలేదు. అది తిరిగి రైతులకు దక్కేటట్లు చేయవలసి ఉన్నది. కోర్టులో రైతులు ఈనాందారులకు ఇవ్వవలసినశిస్తు మింజువలె deposit లు చేసిన ఘటనలు ఎన్నోఉన్నాయి. వాటివిషయంలోకూడా న్యాయమైన పరిష్కార మార్గాన్ని సూచించాలి. అందుకుగాను ఈ బిల్లులో ఒక clause ను చేర్చడం

ఎంతైన అవసరము. ఈ విషయాన్ని Select Committee వారు కూడా పరిశీలించ వలెనని కోరుచున్నాను

SRI C. V. SURYANARAYANA RAJU:— ఈనాంబిల్లును గురించి చాల రోజులనుంచి మనకు తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు కోర్టు వారు ఏదైనా ఒక Act కు against గా decision ఇచ్చినపుడు దానిని సర్దుబాటు చేయడానికిగాను 4, 5 మార్లు ఈనాం Act కు amendments తీసుకువస్తూ వచ్చారు. కాని ఇప్పుడు ఈబిల్లులో All Inam lands other than estates into ryotwari tennure అని ఉన్నది. దానికి మరల amendments తీసుకువచ్చారు. కాని ఒకవిషయం మర్చిపోయారేమోనని మా సందేహం. ఇంకా కొన్ని Inam villages లో home farm lands అని కొన్ని ఉండిపోయాయి. వాటికి protection అంటూ ఇచ్చారు. ఆ protection ఇప్పుడు అమలులో ఉన్నది. ఇప్పుడు All Inams అని pass అయిన తరువాత ఈ Inams అన్నీ ఏమవుతాయో మాకేమి బోధపడడం లేదు. ఈనాముల విషయమై ప్రభుత్వము వారు ఒకచట్టాన్ని చేశారు. 1934వ సంవత్సరంలో భారతదేశ అధ్యక్షులు జారిచేసిన Ordinanceను రద్దుపరస్తూ Ordinance లోని clause లను శాసనము చేయడం జరిగింది. ఆ క్రొత్త శాసనమురీత్యా ఈనాముల విషయమై అంతకుముందుఉన్న కొన్ని సందేహాలు తీరాయి. ఇప్పుడు తిరిగి ఈనాముల రద్దుకై ఈబిల్లు మనముందుకు తేబడింది. ఈబిల్లు శాసనము అయినట్లయితే 1955వ చట్టాన్ని రద్దుపరచ వలసి వస్తుందేమోననే విషయం ప్రభుత్వం వారు పరిశీలించాలని కోరుతున్నాను. ఈ బిల్లులో భూమి ఎవరిచేత సాగు చేయబడుతున్నదనే విషయాన్ని తహసీల్దారు నిర్ణయం చేయవలసి ఉన్నది. అయితే ఈ నిర్ణయం చేయడంలో ఏ ఏ ఆధారాలు తీసుకోవలసి ఉన్నదో వివరింపబడలేదు. రైతువద్దనున్న record లను ఆధారంగా తీసుకోలా ? లేదా ? సాగుబడి లెక్కలను ఆధారంగా తీసుకోవాలా అనే విషయం స్పష్టం చేయబడిలేదు. కేవలం సాగుబడి లెక్కల మీద ఆధారపడి Occupancy right నిర్ణయించడం కష్టం. 1948 వ సంవత్సరం జనవరి 7 వ తారీఖున భూమి ఎవరి సాగు క్రింద ఉన్నదనే విషయాన్ని తేల్చేటప్పుడు రైతుకు కదప కౌలు పత్రాలు ఉన్నాయా ? లేవా ? అని చూడవలసి ఉన్నది. కేవలం సాగుబడి లెక్కలను ఆధారంగా తీసుకొని occupancy right ఇవ్వడానికి ప్రయత్నించడంవల్ల ఇటు రైతుకు అటు ఈనాందారుకు కూడా నష్టము సంభవించవచ్చు.

ఇక ఈ బిల్లులోని 4, 8 clause లలో వైరుధ్యం ఉన్నట్లు కన్పిస్తున్నది. 4వ Clause లో "Institutions కు గల ఈనాములకు పట్టాలను" institutions

కే ఇవ్వాలని ఉన్నది. 8వ clause లో మాత్రం "institutions" కు సంబంధించిన ఈనాం భూములపై occupancy right రైతులకే సంక్రమింప జేయాలని ఉన్నది. ఈ రెండు clause లు పరస్పర విరుద్ధ భావాలను సూచిస్తున్నాయి.

THE HON. SRI K. CHANDRAMOULI :— శ్రీ సూర్యనారాయణ గారు వెలిబుచ్చిన అభిప్రాయం సరికాదు. Institutions కు చెందిన ఈనాము భూములపై occupancy right సాగుచేసుకొనే రైతుకే సంక్రమిస్తుంది. అయితే అతడు ఆ భూమిని అన్యాక్రాంత చేయడానికి వీలులేదు. "Institutions" కు ఆ భూమిపై శాశ్వతంగా శిస్తు వసూలుచేసుకొనే హక్కుమాత్రం కలుగ జేయబడింది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా! ఈ బిల్లును ఇంతకుముందే తీసుకొని వచ్చినట్లయితే బాగుండి ఉండేది. వ్యవధి ఏమాత్రం ఇవ్వ కుండా ఈ బిల్లు శాసనసభముందు పెట్టబడింది. 26 వ తేదీగల ఈ బిల్లు 27వ తారీఖు సాయంత్రానికి ప్రజల ముఖము చూచింది. మాకు 28వ తారీఖు ఉద యానికి అందింది. 28వ తారీఖున దీనిని చర్చిస్తున్నాము.

ఈనాముల రద్దు విషయం చాలాకాలంగా దేశంలో అశాంతిని రేకెత్తి స్తున్నది. కనుక ఇంతకుముందే ఈ బిల్లు ప్రకటింపబడి ఉండినట్లయితే ప్రజాభి ప్రాయాన్ని ఎక్కువగా తెలుసుకోడానికి వీలుకలిగి ఉండేది. ఈ బిల్లుయొక్క ఆశయాలు అస్తవ్యస్తంగా ఉన్నట్లు కన్పిస్తున్నవి. ఆ విధంగా లేవని ప్రభుత్వము వారు వాదించవచ్చు. ఈ బిల్లు ఏ ఏ భూములకు వర్తిస్తుందనే విషయమై ఎన్నో అనుమానాలు ఉత్పన్నమౌతున్నాయి. గ్రామాలలో రెండుతరగతుల గ్రామాలు ఉన్న విషయం సభ్యులందరికి తెలుసు. అవి (1) రైత్వారీ గ్రామాలు. (2) జమిం దారీ గ్రామాలు. వీటిలో రెండవ తరగతికి చెందిన జమీందారీ గ్రామాలు కూడా మా గుంటూరు జిల్లా పరిభాషలో Whole Inam Village అంటే అగ్రహారమే. ఇక రైత్వారీగ్రామాలలో ఉండేవి. మైనర్ ఈనాములు. అయితే ఈనాం Villages అని పత్రికలలో చూచినపుడు ప్రజలకు ఎన్నో అను మానాలు ఉత్పన్నమౌతున్నాయి. ఈ బిల్లు కేవలం అగ్రహారాలకు వర్తిస్తుందా? లేదా? రైత్వారీ గ్రామాలలోని మైనర్ ఈనాములకు కూడా వర్తిస్తుందా? అనే విషయమై ప్రజలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు.

అందువల్ల ఆవిధంగా కాకుంటే, శ్రోత్రియాలు, శేరీవారెగ్రామాలలోకూడ ఇది అనువర్తిస్తుంది. ఎంతవరకు అనువర్తిస్తుంది అంటె, 4 వ సెక్షనులో

Sri Vavilala Gopalakrishnayya] [29th September 1956

"In case of an inam land in a ryotwari area or zamindari village, the person or institution holding such a land as inamdar on the date of commencement of this Act shall be entitled to a ryotwari patta in respect thereof" అని ఈ విధంగా ఉన్నది. అందువల్ల ఇది Estates Land Act కు సంబంధించినదిమాత్రమే కాదు. ఇతర గ్రామాలకు సంబంధించికూడ దాంట్లో వస్తుంది. అందువల్ల Ryotwari patta అన్నప్పుడు, ఆ adjectives, adverbs అవన్నీ కూడ కొంత clarify చేస్తే, చిక్కులు లేకుండపోతాయి. ఈ adjectives, conjunctions, commas ఇవన్నీ రావడంతో decisions అన్నీ తల్లక్రిందులవుతాయి. నా స్వానుభవములోనె ఇటువంటిదొకటి జరిగింది. నా కొకమారు orders ఇచ్చినప్పుడు comma లేదు. కాని జైలులో ఉండగా comma చేర్చి, ఆరునెలలు శిక్ష చేయించారు. అది నాకు జ్ఞాపకమున్నది. అట్లాంటి అనుమానాలు, చిక్కులు వస్తాయి. కనుక ఈ conjunctions ఇవన్నీ ఊరికే figurative గా, grammatical గా ఉన్నాయని చెప్పినప్పటికినీ, law కు పోయినపుడుమాత్రము వాటిని interpret చేసేవాడు ఆ Judge అవుతాడు, ఆ Munsif అవుతాడు, ఆ కోర్టు అవుతుంది. మనము ఏ అభిప్రాయముతో వ్రాసియుండినప్పటికినీ, దానిని ఒప్పుకొనేవారు లేరు. ఆ Judge కి ఆ వేళ ఏ అభిప్రాయము తోస్తుందో అదే అవుతుంది. ఉదాహరణకు, అప్పుల గురించి, Debt Conciliation Bill ఒకటి పెట్టారు. దాంట్లో ఎవరి వ్యాఖ్యానాలు వారు చెప్పారు. గుంటూరు జిల్లాలో దాన్ని గురించి నాలుగు కోర్టులు నాలుగు Judgments ఇచ్చాయి. ఇది ఏమవుతుందో అర్థం కానటువంటి స్థితి వారికి వచ్చింది. భగవద్గీతకు అనేక వ్యాఖ్యానాలు వ్రాసినట్లు, దీనికిగూడ ఎవరికి తోచినట్లు వారు చెప్పారు.

THE HON SRI K. CHANDRAMOULI :— వ్యాఖ్య లేకుండే Act వ్రాయండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— వ్యాఖ్య లేకుండే Act వ్రాయవలెనిందని కాదు. మనము అనుకొన్న అభిప్రాయాన్ని తల్లక్రిందులు చేసే విధముగా వ్రాయడానికి అవకాశము లేకుండా వ్రాయ వలెనిందని అంటున్నాను. వ్యాఖ్య ఉంటుంది. అదితప్పదు. Case, Case Law, Act, Case Law ఈ రెండు వచ్చినప్పుడే, ఏ Act అయినా నిలుస్తుంది. వాఖ్య వ్రాసేటప్పుడు, ఇందులో ఈ adjectives గురించి వారు అన్నందువలన, నేను ఇంత చెప్పవలసి వచ్చింది. దానివలన చాలా చిక్కులు వస్తాయి. కనుక వాటి విషయములో చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిందని కోరుతున్నాను.

తరువాత retrospective effect అని అన్నారు. ఆ విధంగా అయితే forcible గా వెళ్ళగొట్టేటటువంటివి కూడ ఉన్నాయి. ఇప్పుడు స్థానికంగా ఎవరు బలంగా ఉన్నారో వాళ్ళను ఉంచడం జరుగుతూందని నా అభిప్రాయము. అది చాలా అన్యాయము అవుతుంది. ఎవరైతే విధిగా వెళ్ళగొట్టబడినారో, వాళ్ళందరిని మరల విధిగా తీసుకురావలసినటువంటి అవసరమున్నది. బిల్లులో మాత్రం ఆ విధంగా చెప్పారు. బిల్లు చదువుకొంటే మనకు కావలసినదంతా అందులో ఉన్నట్లే ఉంటుందిగాని, దానిని అమలులో పెట్టినప్పుడు మాత్రము, దానికి ఏవేవో వ్యాఖ్యానాలు బయలుదేరి మనం అనుకొన్నదంతా తలక్రిందులు అవుతుంది. కనుక, ఇది సక్రమంగా అమలు జరపడమనేది Government Executive మీద ఆధారపడి ఉంటుందని నా అభిప్రాయము. ఈవేళ ఇది రైత్వారీ areas కు ఎట్లా వర్తిస్తుంది అంటే, దీంట్లో Ryotwari and Zamindari areas అని ఉన్నది. Definitions లో "Inam land means any land the grant of which an inam has been made confirmed or regonised by the Government but does not include an inam constituting an estate under the Madras Estates Land Act 1908" అని చెప్పారు.' కాని ఆ తరువాత వచ్చినటువంటివి కొన్ని చిక్కులు ఉన్నాయి. కనుక బహుశా వాటికి కూడ amendments పెట్టడం అవసరమేమో అనుకుంటాను. లేకపోతే ఒక్కొక్కసారి చిక్కులు వస్తాయి. అందుకోసమే "as amended" అని Acts లో వ్రాయడం కూడ నేను చూశాను. అది లేకపోతే, మొట్టమొదట 1908 సంవత్సరంలో ఏ Act అయితే ఉన్నదో, ఆ Act కు సంబంధించి మాత్రమే అన్వయిస్తుంది. తక్కిన వాటిని cognizance లోకి తీసుకో వలసిన అవసరం లేదు అనే విధంగా pleaders వ్యాఖ్య చేయడంజరుగుతుంది. కనుక rules ఉండినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. దాని తరువాత వచ్చినటువంటి Bobbili Raja Act, ఆ తరువాత వచ్చిన Estates Abolition Act ఉన్నది, తరువాత నిన్న తీసుకు వచ్చిన బిల్లు ఒకటి ఉన్నది. ఈ మూడింటికి కూడ వర్తిస్తుంది.

తరువాత ఇందులో కట్టుబడి వగైరాలు ఉన్నాయి. ఈ కట్టుబడి చెల్లించే వాడు tenant అవుతాడా, లేకపోతే owner అవుతాడా అనే సమస్య ఉన్నది. ఈ కట్టుబడి క్రింద ఏ tenant ఉంటాడో అతనికి హక్కు వస్తుందా, లేక sub-tenant కు వస్తుందా; ఇదంతా దీంట్లో define చేయవలసిన అవసరం ఉన్నది. Ambiguous గా ఉంటే చాలా కష్టము. అసలు Land Rules లో ఎప్పుడుకూడ చిక్కులు ఉంటాయి. వాటిని సమన్వయ పరచడం కష్టము. Land Acts ఎప్పుడు perfect గా చేస్తామనేది చెప్పలేము. అది చేయలేము కూడాను. ఉదాహరణకు, agrarian laws గనుక మనము చదివితే,

Sri Vavilala Gopalakrishnayya] [29th September 1956

ఇది మనకు చాలా clear గా కన్పడుతుంది. మొట్టమొదట ఒక సూత్రం ఇస్తూ, ఆ తరువాత మళ్లీ case law మాదిరి ఇటువంటి పొలము, ఇన్ని ఎకరాలు ఉంటె ఇది ఏవిధంగా అన్వయిస్తుందో అదికూడ మేము చెప్పుతామని ఆ అన్వయముకూడ వివరంగా చెప్పడం అనేది ఉన్నది. అట్లాంటి అన్వయము మనము దీంట్లో తీసుకోక పోయినట్లయితె, ఈ rules ఎప్పుడుకూడ అమలు జరుగవు. Land Reforms లో ఒకస్థాన్లో ఉన్న పద్ధతి అన్నిచోట్లకు రాదు. అందువల్ల ఈ rules చాలా వివరంగా ఉండవలసిన అవసరం ఉన్నది. ఇది Select Committee కి పంపిస్తామని అన్నారు గనుక, ఇపుడు ఎక్కువ వివరంగా చెప్పదలచుకోలేదు. ఇది మరల ఆరోజు వచ్చి నప్పుడు, Clause by Clause చర్చలో తగినమార్పులు చేసుకొనేందుకు అవకాశ ముందని అనుకొంటున్నాను. అందువల్ల ఇది వీలైనంతవరకు నష్టపడ్డరైతుకు సౌకర్యంగా ఉండేటట్లు, బీదప్రజలు బాధపడకుండా ఉండేటట్లు, ఈరెండు అంశములను ప్రధానంగా ఉండేటట్లు చేయమనికోరుతూ విరమిస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—అధ్యక్ష మహాశయా, సభ్యులు బిల్లులో ఉన్న విషయాలకు సంబంధించని ఇతర విషయాలుకూడ చాలా మాట్లారు. కొన్ని సందేహాలుకూడ ప్రకటన చేశారు. సందేహాలకు ఆస్కారము లేదని నేను అనను. ఈ బిల్లు చాలా కాలంగా తర్జనభర్జనలు జరుగుతున్నటువంటిది. యల్లమందారెడ్డిగారు చెప్పినట్లుగా వారేకాదు చాలా కాలంగా విషాదపడు తున్నది దీనినిగురించి. చాలామంది దీనికి సంబంధించినవారు, రెండు ప్రక్కలా గూడ విషాదపడుతున్నారు. జమీందారీ abolition దగ్గరనుంచికూడ, దీనికొక విధ మైన పరిష్కారము లేకుండా, ఒకదారీ డొంకాలేకుండా, చాలా తర్జనభర్జనలు జరుగుతూన్నటువంటి విషయమది. దీనికి ఎప్పటికప్పుడు కొన్ని ఆటంకాలు రావటం గౌ॥ సభ్యులందరికీ తెలుసు. ఈ ఆటంకాలు వచ్చినప్పుడల్లా, వాటిని ఏదోవిధముగా కొంతవరకు పరిష్కారము చేస్తూఉన్నప్పటికీ మరల కొన్ని చిక్కులు వస్తూఉంటాయి. చిక్కులు రావని నేను అనను. గోపాలక్రిష్ణయ్య గారు చెప్పినట్లుగా ఎన్నికామాలు పెట్టినా, ఎన్ని full stops పెట్టినా, ఎంత జాగ్రత్తగా wording పెట్టినా, ఈదినము చెప్పినవారే మరల దాన్ని వేరే విధంగా interpret చేయడంకూడ జరుగుతుంది. Human brain develop అవు తున్నంత కాలము, ఇలాంటి వ్యవహారాలు ఉంటాయి. ప్రభుత్వముకూడ ఈ విష యాన్ని బాగా దీర్ఘంగా ఆలోచించి, గౌరవ సభ్యులు ఇచ్చిన అనేక sugges-tions అన్నీ ఒకవిధంగా ఇందులో incorporate చేయాలనే దృష్టితోనే చేస్తున్నది. అందుచేతనే ఈబిల్లు మొదట్లో వచ్చినప్పుడు, దాంట్లో ఏవో కొన్ని లోపాలు ఉన్నవని Select Committee కి వేయబడింది. Select Committee కొన్ని నిర్ణ

యాలు తీసుకొన్న తరువాతకూడ ఇంకా కొన్ని లోపాలు ఉన్నాయని అనుకొన్నప్పుడు, మళ్లీ Cabinet ఆలోచించి, కొన్ని సవరణలు చేశారు. ఇప్పుడు మళ్లీ ఈ బిల్లు తీసుకువచ్చినప్పటికీ, మరల దీనిని Select Committee కి వేస్తున్నారు. వారుకూడ దీన్ని మరల ఆలోచిస్తారు. కనుక, దీనిలో సందేహాలులేవని నేను చెప్పను. కాని యల్లమంద్రా రెడ్డిగారు చెప్పినటువంటి భావాలుమాత్రం ఈ బిల్లులోలేవు. ఈ ప్రభుత్వమంతా తీసుకువెళ్లి ఇనాందార్లకు కట్టిబెడుతున్నారు. ఇదంతా ఏమోచేస్తున్నారని వారన్నారు. అటువంటిదేమీ కాదు. ఒకవిధమైన conciliation తీసుకురావాలనే భావము రెండు ప్రక్కలనుంచి-ఇనాందార్లనుంచి, రైతులనుంచి కూడా వచ్చింది. సిద్ధాంతమేమో ఈ సంఘాలవారందరు ఒప్పుకొన్నటువంటిదే, ఈ రూపములో ఉండాలని. కాబట్టి ఇది వ్యక్తిగతమైనదికాదు. వీనిని గురించి చాలాచోట్ల చాలాఆలోచనలు, సమావేశాలు జరిగాయి. కొన్నిచోట్ల ఇదివరకే conciliations జరుగుతున్నాయని, అవి చక్కగా జరుగబోతున్నాయని, సాధ్యమైనంతవరకు రైతులు కోర్టులకు పోకుండా ఉండాలనేటటువంటి భావము కూడ ఉభయపక్షాలనుంచి వచ్చిన తరువాతనే కోర్టులను తీసివేసి Revenue Board నే court గా form చేసేటటువంటి ఏర్పాటు జరిగింది. Institutions గురించి కూడ ఒకమాట చెప్పదలచుకున్నాను. Institutions అవి educational institutions గాని, Medical institutions గాని, Religious institutions గాని, ఏవైనాసరే, వాటికి ఇచ్చేదాంట్లో ఉద్దేశ్యము, అవి సక్రమంగా నడవాలనే. వాటికి ఆర్థికలోపము లేకుండా, అవి ఇంకా ఎక్కువ అభివృద్ధికి రావాలనేటటువంటి ఉద్దేశంతోనే చేస్తున్నాను. ఇప్పుడు దీంట్లో, పట్టా ఇచ్చేవిషయంలో ఒక సందేహం వెల్లడిచేశారు. అందువల్ల నేను దానిని గురించి చెప్పుచున్నాను. రైతులకు permanent గా వ్యవసాయము చేసుకొనేందుకు పరిపూర్ణమైనటువంటి అధికారము ఉన్నది. ఈ conditions కు లోబడే పట్టా ఉంటుంది. ఆ పట్టా ఇచ్చేటటువంటిదాంట్లోకూడ, ఇందాక కూర్మయ్యగారు ఒక విషయం raise చేశారు. కౌలుదారీచట్టం మనం pass చేశాము. ఆ చట్టానికి లోబడే ఈ వ్యవహారాలన్నీ జరుగుతాయి. గాని ఒక చట్టం ఇంకొక చట్టానికి పరస్పర వైరుధ్యంగా ఉండదు.

అందువల్ల యిక్కడ ఒకరి నోరుకొట్టి, యింకొకరికిపెట్టే వ్యవహారము కాదు. ఒకరిని వెళ్లగొట్టి యింకొకరిని ప్రవేశపెట్టడము అంటే, ఆ సిద్ధాంతాన్ని ప్రభుత్వము ఎన్నడూ ఒప్పుకోలేదు. వారు ఎవరైనా కానివ్వండి. ఇంతేకాకుండా యింకొక విషయముకూడ ఉన్నది. జమీందారీలను Converted States గా చేసినప్పుడు ప్రభుత్వమే compensation యిచ్చుకుంటూ వచ్చింది. ఈ విధముగా

Sri K. Chandramouli] [29th September 1956

యిక్కడకూడ యిచ్చుకుంటూ పోతూంటే, కోట్లకొలది ధనము వెచ్చించవలసి ఉంటుందనే ఉద్దేశ్యముతోనే, యిప్పటికి రైతులకు ఉన్నటువంటి కుడివరము హక్కుగాని, యీనాందారుకు ఉన్న మేలువరము హక్కుగాని అందరము ఒప్పుకుంటున్నాము. కాని ఉభయులమధ్య తగాదాలు, విభేదాలు రాకుండా concilliation వచ్చి పర్మనెంటుగా యిద్దరికీగూడ పట్టాలు రావాలనే ఉద్దేశ్యముతోనే యీ $\frac{1}{3}$ share అనేది ఏర్పాటు చేయడము జరిగింది. అందులో $\frac{1}{3}$ అని, $\frac{1}{4}$ అని, $\frac{1}{3}$ అని యీ విధముగా అభిప్రాయభేదాలు ఉంటే ఉండవచ్చు. కాని సిద్ధాంత రీత్యా యిది concilliation కావాలనేది కోరుతున్నాము. ఇందులో అభిప్రాయ భేదమేమీ లేదని అనుకుంటున్నాము. మరొక విషయము మనవి చేస్తున్నాను. Individual cases ఎప్పుడూ ఉంటూనే ఉన్నవి. మీరు ఎన్నిచెప్పినప్పటికినీ, ఒక చోట ఈనాందారుకు అన్యాయము జరిగినకేసులు ఉండవచ్చు. ఇంకొక చోట రైతుకేఅన్యాయము జరగవచ్చు. అట్లాగే ఒక్కొక్కచోట కొద్దిభూమే ఉంటే అది పంచుకునే వ్యవహారము రావచ్చు. ఒక్కొక్కచోట ఎక్కువచోట ఎక్కువ భూమి ఉంటే, అది విడిచిపెట్టటానికి అవకాశము కలగవచ్చు. ఇటువంటి కేసులులేవని నేనుఅనను. ఇలాంటివి లేకుండా చేయటానికి మరల ఏవైనా Land Reforms చట్టముతెచ్చి, అందులో ఏవైనా మార్పులుతెస్తేనే, అవిపోతాయి. కాని యిది వరకు జమీందారీలు abolish చేయనప్పుడు, జమీందార్లు వందలు, వేలయకరాలు స్వంత పట్టాలమీద ఉన్నవారు ఉన్నారు. వారు యీనాటికీకూడ ఉన్నారు. అందువల్ల ఆ differenciation తీసుకుని వచ్చేదానికంటే, అదివేరే Category కి సంబంధించినవి కాబట్టి, ఆచట్టము వచ్చినప్పుడు నూరుఎకరాలు ఉండాలా, యాభైఎకరాలు ఉండాలా, ఇరవైఅయిదు ఎకరాలు ఉండాలా, అది ఎంతఉండాలి అనే నిర్ణయము చేయటానికి ఆబిల్లు వచ్చి నప్పుడు చేయటానికి అవకాశము ఉంటుంది. అందువల్లనే నేను మనవిచేశాను. ఇప్పుడు యీబిల్లు ఎలాగూ సెలెక్టుకమిటీకి వెళ్లుతున్నది. గౌరవసభ్యులు ఏవైనామంచిసూచనలు యిచ్చేటట్లయితే యివ్వవచ్చును.

ఈనాందార్లకు, రైతులకు ఉన్న సందర్భాలు అన్నీ కూడ వివరముగా చెప్పవచ్చును. సెలెక్టు కమిటీలో అవన్ని పరిశీలింప బడుతాయి. మరల మా ఎదుటకు యీ బిల్లు వస్తుంది. ఉచితమైన సవరణలు ఏవైనా చేయవలసి వస్తే, చేయవచ్చును. ఈ బిల్లులో ఏవైనా లోపాలు ఉంటే అవి ప్రభుత్వము దృష్టికి తెస్తే. అప్పుడు సవరణలు చేయడముగాని, స్వంతముగా తేవటానికిగాని ప్రభుత్వము ఎప్పుడూ కూడ వెనుకంజ వేయదు. కాబట్టి యీ బిల్లును సెలెక్టు కమిటీ ముందుకు వెళ్ళటానికి మీరందరి ఏకగ్రీవ ఆమోదమును యివ్వవలసిందిగా కోరుతున్నాను.

(At this stage Mr. Speaker resumed the chair)

29th September 1956]

Mr. SPEAKER :—The question is:

"That the Bill be referred to a Select Commitee consisting of the following members."

1. The Hon. Sri K. Chandramouli, *(Chairman)* (Minister for Revenue)
2. The Hon. Sri K. Venkata Rao (Minister for Planning and Development)
3. The Hon. Sri G. Latchanna (Minister for Electricity and Social Welfare)
4. Sri A. Kaleswara Rao
5. ,, K. V. Ramanayya Naidu
6. ,, S. K. V. Krishnavataram
7. ,, Vijaya Bhaskara Reddi
8. ,, P. Rajagopal Naidu
9. ,, T. V. Raghavulu
10. ,, Pillalamarri Venkateswarlu
11. ,, B. Sankaraiah
12. ,, B. Ratnasabhapathi
13. ,, Gottumukkala Jagannadharaju
14. ,, P. Narasimhapparao
15. ,, R. B. Ramakrishna Raju

(The motion was adopted)

The Hon. Sri K. Chandramouli will be the Chairman of the Committee. The Select Committee will meet at Tirumalai and submit its report before 12th October.

The House then adjourned to meet the next day at 10 A. M.

APPENDIX I

VIDE ANSWER TO L. AV. No. 578 (STARRED) PRINTED AT PAGE 409 SUPRA.

ఆంధ్ర రాష్ట్ర శాసనసభా కార్యాలయం

ద్వితీయ శాసనసభ.

తృతీయ సమావేశం :
గుర్తు ప్రశ్న 578.

శ్రీ ఎం. నాగిరెడ్డి,
శ్రీ ఎ. వెంకట రామరాజు, } శాసన సభ్యులు.

గౌ॥ రెవిన్యూ శాఖామాత్యులు దయచేసి దిగువ విషయాలు సెలవిస్తారా?

(ఎ) ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం గడచిన జూలైలో ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించిందా ?

(బి) సమర్పిస్తే, అందులో చేయబడిన విజ్ఞప్తులు ఏమిటి ?

(సి) దానిపై ప్రభుత్వం గైకొన్న చర్య ?

జవాబు

(ఎ) సమర్పించినది.

(బి) మెమోరాండంలో దిగువ విజ్ఞప్తులు చేయబడినవి :

1. వారి జీతం స్థాయిని లోయర్ డివిజన్ గుమాస్తాల జీతం స్థాయికి హెచ్చించి, వారిని పూర్తికాలం ప్రభుత్వోద్యోగులుగా పరిగణించాలని;

2. గ్రామోద్యోగుల పని హెచ్చినందున, దాని కనుగుణంగా సిబ్బందిని హెచ్చించాలని ;

3. వారి గ్రామాల బయట ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు ప్రయాణ భత్యాలను ఇవ్వాలని ;

4. అటువంటి పర్యటనలలో వారి కనుమతింపబడే కరువుభత్యాన్ని హెచ్చించమని ;

5. నాన్-గెజెటెడ్ ఉద్యోగుల సందర్భంలోవలె విద్యా సౌకర్యాలను కలిగించమని ;

29th September 1956]

6. నాన్-గెజెటెడ్ ఉద్యోగుల సందర్భంలోవలె వైద్య సౌకర్యాలను కలిగించమని ;

7. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎస్టేట్లలోని గ్రామాల ఉద్యోగులకు, నౌకర్లకు రైత్వారీ స్కేలు జీతాలను మంజూరు చేయమని, ఇది ఆయా ఎస్టేటు గ్రామాలు స్వాధీనం చేసుకొనబడిన తేదీనుండి అమలు జరిపించాలని ;

8. కాగితాలు, కలాలు వగైరా పరికరాలను, ఫారాలను సరిపడ సప్లయి చేయమని ;

9. కార్యనిర్వహణాధికారుల ఉత్తర్వులవల్ల చిక్కులు ఏర్పడిన సందర్భాలలో సివిల్ కోర్టులు జోక్యం కలుగజేసుకోడానికి వీలుగా గ్రామ కార్యాలయాల చట్టాలను సవరించమని ;

10. జమాబందీ పద్ధతిని రద్దుచేసి, దాని స్థానే జమాఖర్చుల లెక్కల తనిఖీకి తగిన (ఆడిట్) పద్ధతిని ప్రవేశపెట్టమనీ ;

11. వ్యవసాయ ఋణాల వసూలుపనిని వ్యవసాయ సిబ్బందికే అప్పగించమని ;

12. క్రొత్తగా వచ్చిన భూమిశిస్తు రశీదు నెం 18 ని రద్దుచేసి, పాతదానిని పునరుద్ధరించమని ;

13. తమకు అదనపుపని అప్పగించినప్పుడల్లా, అందుకు తగిన ప్రతిఫలాన్ని అదనంగా యిమ్మని ;

(సి) 1. స్వాధీనం చేసుకొనబడిన ఎస్టేటు గ్రామాలలో జీతాలులేని గ్రామోద్యోగులకు, అందుకు సంబంధించిన జిల్లాలో, ప్రొప్రైటరీ గ్రామోద్యోగులకు ఇవ్వబడే మిక్కిలి తక్కువ స్కేలుప్రకారం జీతాలు, ఆయా గ్రామాలు స్వాధీనం చేసుకొనబడిన తేదీనుండి, ఇవ్వబడినవి. తరువాత ఆ స్కేళ్ళు, 1956 వ సం॥ జూలై 1 వ తేదీనుండి రైత్వారీ స్కేళ్ళ స్థాయికి హెచ్చింపబడినవి.

2. 1948 వ మద్రాసు జమీందారీల (రద్దు, రైత్వారీలోనికి మార్పు) చట్టంక్రింద ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న యితర ఎస్టేటుగ్రామాల ఉద్యోగులు, నౌకర్ల జీతాలస్థాయి 1956 వ సం॥ జూలై 1 వ తేదీనుండి రైత్వారీ స్కేళ్ళ స్థాయికి హెచ్చింపబడినది.

3. ప్రభుత్వంపనిమీద చేసిన ప్రయాణాలకు గ్రామోద్యోగులకు, నౌకర్లకు 1956 వ సం॥ ఆగస్టు 1 నుండి :

(ఎ) రైలు ప్రయాణాలకు ఒక మూడవ తరగతి టికెట్టు చార్జి.

(బి) రోడ్డు ప్రయాణాలకు మైలుకు 1 అణా చొప్పున.

(సి) మునసబు, కరణాలకు రోజుకి 1 రూపాయి చొ॥న, నౌకర్లకు రోజుకి ముప్పావలా చొప్పున దినభత్యం. అయితే వారు పనిమీద పిలువబడిన ప్రదేశం, వారి గ్రామాలమధ్య దూరం 5 మైళ్లకు లోపున లేనప్పుడే యీ సౌకర్యం కలిగించబడుతుంది.

4. ఇప్పుడు నాన్-గెజెటెడ్ ఉద్యోగులకు అనుమతించబడిన విద్యా సౌకర్యాలు గ్రామోద్యోగులకు, నౌకర్లకుకూడా 1956 వ సం॥ ఆగస్టు 1 వ తేదీనుండి యివ్వబడతాయి.

5. ఇప్పుడు నాన్-గెజెటెడ్ ఉద్యోగులకు అనుమతింపబడిన వైద్య సౌకర్యాలు అందరు గ్రామోద్యోగులకు, నౌకర్లకుకూడా 1956 వ సం॥ ఆగస్టు 1 వ తేదీనుండి యివ్వబడతాయి.

6. సర్‌చార్జి రిజిష్టరుల తయారీ, నిర్వహణ 1956 వ సం॥పు ఆంధ్ర భూమిశిస్తు (సర్‌చార్జి) చట్టం అమలుకు సంబంధించిన యితర పనులను చూసినందుకు కరణాలకు రూ 3 లు అదనంగా చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

7. కాగితాలు, కలాలు వగైరా పరికరాలను అవసరమైనప్పుడు త్వరగా సరిపడపంపే ఏర్పాటు చేయమని రివెన్యూ బోర్డును ఆదేశించటం జరిగింది.

8. లాభసాటియైన యితర పనులను చేసుకోడానికి గ్రామోద్యోగులకు అనుమతి యివ్వవలసినదిగా సబార్డినేటు ఆఫీసర్లను ఆదేశించమని రివెన్యూబోర్డు కోరినది.

ఈ సంఘం చేసిన విజ్ఞప్తులలో ముఖ్యమైన మరికొన్నిటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

29th September 1956]

APPENDIX II

VIDE ANSWER TO L. Ar. NO. 162 (STARRED) PRINTED AT PAGE 409 SUPRA.

ఆంధ్రరాష్ట్ర శాసనసభా కార్యాలయం

ద్వితీయ శాసన సభ

తృతీయ సమావేశం :

గుర్తు ప్రశ్న 162.

వి. విశ్వేశ్వర రావు, ఎం. ఎల్. ఎ.

రివిన్యూ శాఖ.

గౌ. రివిన్యూ శాఖామాత్యులు దయచేసి యీ క్రింది విషయాలు సెల విస్తారా ?

ఎ. క్రిష్ణా జిల్లా, దివి తాలూకా, నాగాయలంక ఫిర్కా గ్రామోద్యోగులు తమ ఉద్యోగాలకు రాజీనామా యిచ్చిన విషయం నిజమేనా ?

బి. నిజమైతే, వారి రాజీనామాలకు కారణ మేమిటి ?

సి. భూమి శిస్తు సర్‌చార్జీలెక్కలు తయారుచేసేటందుకై ప్రతిఫలం మంజూరు చేయవలసిందని, గౌ. మంత్రివర్యులకు, వారు విజ్ఞప్తి చేసుకున్నారా ?

డి. చేసుకున్నట్లయితే, వారి కోర్కెలను తీర్చే సందర్భంగా ప్రభుత్వం ఏమిచర్య తీసుకున్నది ?

సమాధానం

ఎ. నాగాయలంక ఫిర్కా గ్రామోద్యోగులలో చాలామంది వ్యక్తిగతం గానూ, సమిష్టిగానూ, రాజీనామాలు దాఖలుచేశారని 1956 మార్చిలో తెలియ చేయబడింది. కాని రాజీనామాలు యిచ్చినప్పటికి, వారు తమ విధులను యథా ప్రకారం నిర్వహించారు.

బి. వారి ముఖ్యమైన ఇబ్బందులు—

1. గ్రామోద్యోగులు, పూర్తికాలపు ప్రభుత్వోద్యోగులుగా పరిగణించ పడకపోయినా, పనియెక్కువై తమ పూర్తికాలాన్ని ప్రభుత్వోద్యోగ విధుల నిర్వహణకే వినియోగించవలసి వస్తున్నది.

2. భూమి శిస్తు, ఋణాలు బాపతు డిమాండు పెరిగినంతగా తమ సిబ్బంది పెంచబడలేదు.

3. గ్రామాలను సందర్శించే ప్రచారికలు, మద్యనిషేధం వగైరా వివిధ శాఖాధికార్లు తరచు తమను పిలిపిస్తూ వుండటం మూలంగా గ్రామోద్యోగుల విధి నిర్వహణకు కొంత ఆటంకం కలుగుతున్నది.

4. నాన్ గెజెటెడ్ ఉద్యోగుల విషయంలోవలె తమ పిల్లల విషయంలో ఏవిధమైన విద్యా సౌకర్యాలు ఇవ్వబడలేదు.

5. కిస్తీ రోజుల్లో, పశువుల జనాభా లెక్కలు, సర్‌చార్జీ లెక్కలు తయారుచేయటం గ్రామోద్యోగులకు చాలా కష్టం.

సి. విజ్ఞప్తి చేసుకున్నారు.

డి. సర్‌చార్జి రిజిష్టరు వ్రాసి, 1956 వ సం॥పు ఆంధ్ర రాష్ట్ర భూమి శిస్తు సర్‌చార్జి చట్టాన్ని అమలుపరచే సందర్భంలో అవసరమైన ఇతర పనులు నిర్వహించుటకై ప్రతి కరణానికి అదనంగా మూడు రూపాయలు ప్రతి ఫలాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది. గ్రామోద్యోగులకు ప్రభుత్వం కల్పించిన ఇతర సౌకర్యాలు.

ఎ. ప్రభుత్వం స్వాధీనంచేసుకున్న ఎస్టేటు గ్రామాలలో జీతంలేకుండా పని చేస్తున్న గ్రామోద్యోగులకు ఆయా జిల్లాలలో అమలులోవున్న అగ్రహారం ఎస్టేటు గ్రామాల ఉద్యోగుల జీతాలలో కనిష్ట జీతాన్ని మంజూరుచేసి, తరువాత 1956 వ సం॥ జూలై 1 వ తేదీ నుండి గ్రామోద్యోగుల స్థాయికి వారిజీతాలను పెంచటం జరిగింది.

బి. 1948 వ సం॥పు జమీందారీచట్టం క్రింద ప్రభుత్వం స్వాధీనం చేసు కొన్న ఇతర ఎస్టేటు గ్రామాలలోని గ్రామోద్యోగులు, గ్రామ నౌకర్ల జీతాలను 1956 వ సం॥ జూలై 1 వ తేదీనుండి రైత్వారీ గ్రామోద్యోగుల స్థాయికి పెంచడమైనది.

సి. ప్రభుత్వ వ్యవహారాలమీద, గ్రామోద్యోగుల నౌకర్లు చేసే ప్రయాణాలకు 1956 వ సం॥ ఆగస్టు 1 నుండి యీ క్రిందివిధంగా భత్య ఖర్చులు మంజూరు చేయబడినవి.

1. రైలు ప్రయాణాలకు ఒక మూడవ తరగతి చార్జి.

2. రోడ్డు ప్రయాణాలకు, మైలు 1 కి అణా చొప్పున మైలేజి.

3. తమ గ్రామానికి 5 మైళ్లకు మించిన ప్రదేశానికి వారు ప్రభుత్వ పనులమీద, పిలవబడినప్పుడు, కరణం మునసబులకు ఒక రూపాయ చొప్పున, గ్రామ నౌకర్లకు ముప్పావలా చొప్పున రోజు భత్యం.

డి. ప్రస్తుతం నాన్-గెజెటెడ్ ఉద్యోగులకు ఇవ్వబడుతున్న విద్యా సౌకర్యాలు 1956 సం॥ ఆగస్టు 1 వ తేదీ నుండి గ్రామోద్యోగులకు, నౌకర్లకు కూడా వర్తింపజేయబడుతున్నవి.

ఇ. ప్రస్తుతం నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు ఇవ్వబడుతున్న వైద్య సౌకర్యం 1956 వ సం॥ ఆగస్టు 1 వ తేదీ నుండి అందరు గ్రామోద్యోగులకు, నౌకర్లకు కూడా వర్తింపజేయబడును.

పి. వి. వి. శర్మ,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

APPENDIX III

PAPERS TO BE PLACED ON THE TABLE OF THE HOUSE

Vide answer to Legislative Assembly Question No. 496 starred, dated 20th July 1956, regarding financing of Urban Water-supply and Drainage Schemes

PRINTED AT PAGE 416 SUPRA

HEALTH AND LOCAL ADMINISTRATION DEPARTMENT

G. O. No. 1173 Health dated 6th July 1956.

Water-supply and Drainage—Urban Schemes—Financing—Revised policy on the self-financing basis—Orders issued.

READ the following papers:

G. O. Ms. No. 1488 Public Health, dated 25th April 1949.

Memorandum No. 7922-H/-53-6, Health, dated 17th December 1954.

Replies from the Commissioners of Municipalities.

Resolution No. 10 (13), dated 22nd April 1955 of the Executive Committee of the Andhra Chamber of Municipal Chairmen held at Kurnool.

From the Chief Engineer, P.W.D. (General and Buildings), Letter No. 3332 WPH/54-9, dated 29th September 1955.

Order—No. 1173, Health, dated 6th July 1956.

According to the policy of financing urban water-supply and drainage schemes laid down in G. O. (Ms.) No. 1488, Public Health,

dated 25th April 1949, the local authority concerned is asked to levy the water and drainage tax at a rate considered suitable by the Government with reference to the cost of the scheme and the resources of the local authority, the accumulation of funds in the water-supply and drainage account of the local authority also being taken into consideration. The maximum amount of loan which the local authority can finance will then be worked out on a plan of repayment in 40 years and the additional amount required towards the capital cost of the scheme will be borne by the Government. According to the policy referred to above, the Government had to find large sums to be given as grants and loans to local bodies for the execution of water-supply and drainage schemes. This not only caused an increasing strain on the financial resources of the Government, but resulted in an indefinite postponement of the schemes due to financial stringency. In most of the advanced countries water-supply and drainage schemes are treated as service schemes, the cost charged to the user or consumer being an economic charge for the service rendered. The services are meant exclusively for the benefit of individuals and the insistence on grant-in-aid by Government will not always be reasonable because the grant-in-aid has necessarily to come though general revenues of the State and excessive expenditure in urban areas may deprive rural areas of the elementary amenities required by them. The stage has therefore been reached when protected water "manufactured" at considerable cost both by way of capital and recurring charges can no longer be supplied to the consumers without any reference to the overall cost of its production as in the case of electricity which is measured and sold to consumers at rates which bear a calculated relation to the cost of its production and distribution.

2. The Government have, therefore, considered that water-supply schemes should be made self-financing and that in order to make them self-financing, the following measures were considered necessary:

(i) Schemes installed should provide for complete metering of the supply to individual house owners or a graduated tap rate based on the anticipated consumption of each tap owner and revenue should be collected according to the quantity consumed. The tariff for such water charges could, of course, be fixed by taking into account of the incidence of water and drainage tax already levied in the Municipality or Panchayat apart from consideration in regard to the capital and maintenance charges of the scheme;

(ii) Houses assessed to property tax should be compelled to go in for house service connections as far as possible.

(iii) The local body should guarantee not only the levy and collection of an agreed rate of water-supply and drainage tax but also

the levy and collection of water revenues by measurment and sale of water to the local residents for domestic and non-domestic purposes on a tariff to be determined.

The Municipal Councils, in Andhra State, the Andhra Chamber of Municipal Chairmen and the Chief Engineer, Public Works Department (General and Buildings) were consulted whether the above measures may be undertaken to make Urban Water-Supply and Drainage Schemes self-financing schemes. The Executive Committee of the Andhra Chamber of Municipal Chairmen has advised the Municipal Councils to agree to the above suggestions. The Chief Engineer is in general agreement with the above suggestions.

3. Nearly every Municipal Council is anxious to have a protected water-supply scheme, but not all Municipal Councils are prepared to undertake them on the self-financing principle. The Government are at present giving countervailing grants to off-set centage charges to all Municipalities and Urban Panchayats for their drainage schemes and to III Grade Municipalities and Urban Panchayats for their Water-Supply schemes. So long as the prevailing financial stringency lasts, there is no possibility of Government giving greater grants-in-aid in any substantial measure for Municipal and Local Water-Supply and Drainage Schemes, except in the very exceptional cases where the rateable value of property is so low that a wide gap exists between the maximum revenue the local body could reasonably secure and the amortised value of the cost of the scheme. The local bodies have normally to raise sufficient revenues to make the schemes self-financing i.e., to raise the maximum revenue both from rates and sale of water, so as to be able to cover the servicing of loans taken and the maintenance charges as well as possible expenditure on future improvements and if possible leave balance to finance at least in part the execution of a drainage scheme.

4. In the circumstances the Government hereby direct that the standing policy of this State for financing Urban Water-supply and Drainage Schemes will be on the self-financing principles as indicated above.

(By order of the Governor)

K. N. ANANTARAMAN,
Secretary to Government.

[29th September 1956

To the Commissioners of all Municipalities (through the Chairmen of Municipal Councils concerned).

,, the Executive Officers of all class I Panchayats (through Presidents, Panchat Boards concerned).

,, the Inspector-General of Local Administration (Andhra) Madras-14.

,, the Chief Engineer, Public Works Department (General and Buildings), Kurnool (with a copy to Sanitary Engineer and copies to Executive Engineers).

,, the Secretary Andhra Chamber of Municipal Chairmen (with covering letter).

,, the Examiner of Local Fund Accounts (Andhra), Guntur.

,, Sri A. K. Mukherjee, Accountant-General (Andhra), Madras-2.

,, the Accountant-General (Andhra), Madras-2 (through Finance).

,, the Director (Information and Publicity) for release to press.

,, Copy to Finance Department.